వీక్షణం

Veekshanam

ఆర్థిక, సామాజిక పక్షపత్రిక

సంపుటి 1 సంచిక :13 | సమతా పబ్లికేషన్స్ ప్రచురణ | మే15 - జూన్15 2004

ఎన్నికల ప్రత్యేక సంచిక



జనాదేశమ్ 2004

• ప్రొ. ఘంటాచక్రపాణి • కె.ఎస్. చలం • మాడభూషి శ్రీధర్ • బి.వి. రాఘవులు • ప్రొ. వి. శేషగిరి రావు • వి. కొమరయ్య • వి హనుమంతరావు • గుడిపూడి విజయరావు • పొత్తూరి వెంకటేశ్వరరావు

ANDHRA PRADESH POLLUTION CONTROL BOARD

2nd Floor, Maitrivanam HUDA Complex, S.R. Nagar, Hyderabad - 500 038
Phones : 23731120, 23731126, 23734043, 23732132, Fax : 040-23733261
Grams : "Kalushya Nivarana", e-mail : info@apspcb.org
Website : www.apspcb.org

BEWARE! YOU MAY BE CARRYING HOME CANCER IN PLASTIC BAGS

stic Carry bag has become an Intedgral part of our lives, It is one of the most ignored health and environmental problems.

Are You Aware That

rcinogens, the agents that cause cancer, are generated during chemical reactions in plastic materials due to temperature variations?

uid or soild food preparations, particularly the hot ones, which are packed in plastic / bags and containers, may cause cancer and host of other diseases through toxins?

IRONMENTAL AND HEALTH HAZARDS

eople, unmindful of the environmental azards associated with plastic bags, are using hem in large numbers. The problems posed y them are :

f burnt, they release Carbon- monoxide, arbondioxide and other toxic emissions into he almosphere.

eing non-blodegradable, they choke the earth or hundreds of years, making the soil unfertile nd polluting ground water through leaching f chemicals.

hey are breeding ground for mosquitoes are vater collects inside them.

hey block and choko sanitary pipelines, rains,tanks, canals etc.

lock the intestines of cattle, causing falallties.

arcinognes are reported to enter the human ody through food items from plastics.

COMMUNITY INITIATIVES

- As responsible citizens, we have to be serious about getting rid of plastic carry bag from our lives.
- No food items to be packed in coloured plastic bags.
- Places of worship, tourist spots and similar public places should be declared as no plastic zones.
- Use cloth/ paper/ jute bags instead of plastic bags
- Ask shopkeepers for paper bags and keep them in your shopping bag.
- Throw away plastic bags in bins so that they do not fly around and choke drains and sweres.
- Encourage recycling of waste paper and discourage the use of plastic carry bags.
- Persuade friends, neighbours and acquaintances to minimise the use of plastic bags.
- The thickness of plastic carry bags shall not be less than 20 microns both for virgin or recylcled.
- Government and corporate hospitals and nursing homes should not permit the usage of plastic bags, especially for carrying food items.
- Carry a bag, do no bring home a plastic carry bag and "Say no to plastic bag"

వీక్షణం
Veekshanam
ఆర్థిక, సామాజిక పక్షపత్రిక

లోపలి పేజీల్లో...

విడి ప్రతి : రూ॥ 10/-
వార్షిక చందా : రూ॥ 140/-లు

సంపాదకీయం:

వసూళ్లపై 'మారిటోరియం' సరిపోదు. మాఫీ మాత్రమే పరిష్కారం

ఓటమి పాలైన తెలుగుదేశం నూతన ప్రభుత్వానికి రైతు ఆత్మహత్యల కానుకలతో అభినందనలను సమర్పిస్తుంది.

రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తొలి రోజు నుండి ఇప్పటి వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతుల సంఖ్య శతకానికి దాటిపోయింది ఉచిత విద్యుత్ సరఫరాతోపాటు, పేరుకుపోయిన విద్యుత్ బిల్లుల మాఫీ, ప్రభుత్వ, ప్రైవేటు రుణాలపై ఒక పంటకాలం పాటు మారిటోరియం, తక్కువ వడ్డీపై రుణ వితరణ, విత్తనాలపై సబ్సిడీ తదితర ఎన్ని ప్యాకేజీలను ప్రభుత్వం ప్రకటిస్తున్నా వాటిని ఆత్మహత్యలకు కారణం అవుతున్న అప్పుల సమస్యకు పరిష్కార మార్గాలుగా రైతులు భావించడం లేదు. రైతు నెత్తిన పెరిగిపోయిన అప్పుల గుదిబండ భారం ఒకటుండగా ఒక పంట కాలానికి గాను రుణవసూళ్లను వాయిదా వేసినంత మాత్రాన రైతు శాశ్వత రుణవిముక్తి అయినట్లు కానే కాదు. రైతు ఆత్మహత్యలు ప్రస్తుత సీజన్‌కు సంబంధించిన పంటరుణాల చెల్లింపు సమస్య మాత్రమే కాదు. అననుకూల పరిస్థితుల్లో ఎన్నో ఏండ్లుగా చేస్తున్న సేద్యంలో సంభవించిన లక్షల నష్టాలతో పెరిగిపోయిన అప్పుల చెల్లింపు సమస్య. ముమ్మందు కూడా వ్యవసాయంలో ఇదేరకమైన అననుకూల పరిస్థితులు కొనసాగితే మరిన్ని నష్టాలు పాతరుణాలకు తోడవ్వడమే తప్ప, అప్పుల భారాన్ని శాశ్వతంగా దించుకునే మార్గమే లేదేమోనన్న భయాందోళనలకు సంబంధించిన సమస్య గిట్టుబాటుకు ఎంత మాత్రం అనుకూలంగా లేని పరిస్థితుల్లో సాగు నిర్వహిస్తున్న రైతులకు ఎప్పటికప్పుడు కొత్తగా సంభవించే నష్టాలతో కలిసి రుణభారం మరింతగా పెరిగిపోతుంది అందులో ఒక చిన్న భాగమైనా రానున్న కాలాల్లో వ్యవసాయంలో వచ్చే ఫలసాయం ద్వారా రొక్కంగా చెల్లించి వేస్తామనే భరోసా లేని కర్షక సోదరులకు, కేవలం పంటకాలానికి గాను రుణవసూళ్లపై తీసుకున్న మారిటోరియం నిర్ణయం ఊరటనివ్వడం లేదు. రైతును రుణభారం నుండి శాశ్వతంగా విముక్తి చేసే విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావలసి ఉంది ఉచిత విద్యుత్ హామీ అమలుకు సంబంధించిన ఫైలుపై తొలి సంతకం చేస్తూ 'తన ప్రభుత్వంలో ఇకనుంచి రైతులు ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉండద'ని, ముఖ్యమంత్రిగా ప్రజల సమక్షంలో ప్రమాణం చేస్తూ డాక్టర్ రాజశేఖరరెడ్డి చేసిన తొలి ప్రకటన సాకారం అవ్వాలంటే, అందుకు వాణిజ్య, సహకార బ్యాంకుల్లో రుణాలు రద్దు చేయటం ఒకింత పరిష్కారంగా ఉంటుంది.

సహకార, వివిధ వాణిజ్య బ్యాంకుల్లో రుణగ్రహీతలుగా నమోదవుతున్న రైతులు వ్యవసాయ పెట్టుబడులుగా తీసుకున్న మొదటి రుణమొత్తానికి, ఈ రోజు బ్యాంకుల్లో పెరిగిపోయి వు[illegible] మొత్తానికి భూమ్యాకాశాలకున్నంత తేడా కనిపిస్తుందంటే, అసలుకు ఎన్నోరెట్లుగానే వ[illegible] పేరుకుపోయిందని నిర్ధారించుకోవడానికి ఆర్థికశాస్త్రం చదవాల్సిన అవసరమే లేదు

☛ పేజీ

మొదటి రుణాన్ని మాత్రమే వ్యవసాయ పెట్టుబడిగా మార్చుకున్న రైతులు, తదుపరి గిట్టుబాటు కాని వ్యవసాయ తుల కారణంగా బుక్ అడ్జెస్ట్‌మెంట్ల ద్వారా చేస్తున్న చెల్లింపుల మొత్తాన్నే అటు ప్రభుత్వం, ఇటు వాణిజ్య బ్యాంకులు గా ఇన్నేసి, అన్నేసి వేలకోట్ల రుణాలను అందజేస్తున్నట్లుగా పత్రికల్లో భారీ ప్రకటనలు చేస్తూ తమ ఔదార్యంగా కించుకుంటున్నాయి.

ప్రకృతిపరంగా సంభవించే విపత్తులు మినహా, పాలకుల విధానపర నష్టాలకు ఆస్కారమే లేనట్లయితే ఏటేటా సాయంలో రైతు అధైర్యానికి ఆందోళనకు అవకాశమే లేదు. ప్రభుత్వ సహకార-వాణిజ్య బ్యాంకుల నుండి ఇన్నిన్ని వేల రుణాల అవసరమే రాకపోయేది. రైతులు తీసుకునే రుణాలు వ్యవసాయంలో ఆధునీకరణ, అభివృద్ధి, విస్తరణల గా పెట్టుబడులుగా మారాల్సి ఉండగా, అవేవీ లేకుండానే ఆర్థిక సంస్థల ఖాతా జాబితాల్లో రైతు పేర వేలకోట్ల యలుగా అప్పులు పెరిగిపోవడం ఎంతో ఆందోళనకరం. వడ్డీలు, సర్వీసు చార్జీలతో కలిసి పెరిగిపోయిన ఈ లన్నీ ప్రభుత్వానికి, ఆయా వాణిజ్య సంస్థలకు నిరర్థక ఆస్తులు (నాన్‌పెర్ఫార్మింగ్ అసెట్స్) మాత్రమే. ఎన్నటికీ వసూలు వీటితో ఎలాంటి ప్రయోజనం లేకపోగా, తరచుగా చేస్తున్న రుణవసూళ్ల వత్తిడి కార్యక్రమం (బిందెలు, తలె, తపేల, లు ఊడదీయడం) రైతును అవమానాల పాల్జేస్తూ ఆత్మహత్యలకు పురికొల్పుతోంది. పైకి వేలకోట్ల రుణంగా కనపిస్తున్నా ంగా రైతు చేతికందిన మొత్తం కొన్ని వందల కోట్లు మాత్రమేనన్న వాస్తవాన్ని గ్రహించి, ఈ పాత రుణాలను రద్దు డం పూర్తిగా సమంజసమైన చర్యే అవుతుంది. పైగా రైతుకు వ్యవసాయంలో రుణాలు చెల్లించలేని పరిస్థితుల ద్వారా వారిపై 'మొండి బకాయిదారులు', 'బకాయి ఎగవేతదారులు' లాంటి ముద్రపడేందుకు దోహదపడుతూ, రుణం వడ్డీతో కలిసి భారీమొత్తంగా పెరిగిపోవడానికి కారణం అవుతున్న ప్రభుత్వం, రుణ మాఫీ విషయంలో కోవలసిన అవసరమే లేదు.

వ్యవసాయంలో కల్తీ విత్తనాలు, కరెంటు కోతలు, గిట్టుబాటు లేని ధరలు లాంటి మౌలిక సమస్యల పరిష్కారానికి వంతమైన విధానాన్ని రూపొందించి అమలు చేయకుండా, తక్కువ వడ్డీకి రుణాల గురించో, విత్తనాలపై సబ్సిడీల చో పదే పదే మాట్లాడితే ప్రయోజనముండదు. ఎంత తక్కువ వడ్డీకి రుణం లభిస్తే ఏం? ఆ రుణాలు వ్యవసాయంలో కు కల్తీవిత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగుమందుల కొనుగోళ్లకు, విద్యుత్ పంపుసెట్ల రిపేర్లకే తరలిపోతున్నాయి. వ వడ్డీనుండి తక్కువ వడ్డీకి రుణవితరణను మార్చడమో, లేదా ఒక్కోసారి రుణచెల్లింపులపై వడ్డీ తగ్గింపు రాయితీలనో, మొత్తం వడ్డీ మాఫీనో ప్రకటించడం వల్ల మొత్తం రాష్ట్ర రైతాంగానికి తగ్గే వడ్డీ భారం ఏటా కొన్ని వందల కోట్లైతే ప్పుగాని, ఒక్కో సంవత్సరం కనీసం గిట్టుబాటు ధరలు దొరక్క, కల్తీ విత్తనాలు, కరెంటు కోతలు, కరువులు, వరద, ల్ల కారణంగా కొన్ని వేల కోట్ల నష్టాలను రైతాంగం చవిచూస్తున్నారు. రైతులు వాటిని భర్తీ చేసుకునే అవకాశమే లేక లా పెరిగిపోతున్నాయి. వ్యవసాయాన్ని గిట్టుబాటుగా మార్చడంలో శ్రద్ధచూపని ప్రభుత్వాలు రైతురుణాలపై అడపా 'వడ్డీ మాఫీ' తాయిలాన్ని ప్రకటిస్తూ తమ వైఫల్యాన్ని కప్పిపెడుతున్నాయి. రైతుకు రుణం అసలు చెల్లింపులే ప్రధాన య అవుతున్నప్పుడు వడ్డీ మాఫీ రాయితీ వల్లనో, లేదా ఒక పంటకాలానికి మాత్రమే రుణ వసూళ్లపై మారిటోరియం ంచడం వల్లనో రైతుకు కలిగే ప్రయోజనమేమీ లేదు.

వ్యవసాయాన్ని గుదిబండగా మార్చిన పరిస్థితుల తొలగింపుకు నూతన ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, చేస్తున్న భినందనీయమే. కల్తీ విత్తనాలు, కల్తీ పురుగుమందుల నిరోధం, సమృద్ధిగా సాగునీటి లభ్యత, నిరంతరాయ నాణ్యమైన పంపిణీ, మోసాలు లేని మార్కెట్ వ్యవస్థలో గిట్టుబాటు ధరల లభ్యతతోపాటు, తక్కువ వడ్డీకి సంపూర్ణ సహకార తని కల్పించడం లాంటి విధానపర నిర్ణయాలతో వ్యవసాయాన్ని ఇప్పటికిప్పుడు గిట్టుబాటుగా మార్చినా పుష్కరకాలంగా యంలో సంభవించిన నష్టాలను పూడ్చుకోవడానికి (మరోరకంగా చెప్పాలంటే పేరుకుపోయిన బకాయిల చెల్లింపు) మరోపుష్కర కాలమైనా పడుతుంది. సహకార, వాణిజ్యబ్యాంకు రుణాల్ని మాఫీ చేయడం ప్రభుత్వానికి ఆర్థికపరమైన యలను తెచ్చిపెడుతుందనుకున్నప్పుడు అప్పటిదాకా ఆ రుణాలపై వడ్డీభారం పడకుండా చట్టపరమైన నిర్ణయాన్ని ంచాలి. వాటి వసూలు విషయంలో బ్యాంకు నిర్ణయం నిర్బంధాల కంటే, చెల్లింపు విషయంలో రైతు నిర్ణయం, బాటుకే ప్రాధాన్యతనివ్వాలి! ప్రకృతి విపత్తులతో సంభవిస్తున్న ప్రాంతాలలో రైతుల సాగునష్టాలు, పంటనష్టాలకు మైన అంచనాలు కట్టి, ఎప్పటికప్పుడు ఆ నష్టాలను పూడ్చుకునే విధంగా సమగ్ర విధానాన్ని రూపొందించాలి. ఆ రైతు సమస్యల పరిష్కారానికి, తద్వారా ఆత్మహత్యల నివారణకు నూతన ప్రభుత్వం కృషిచేస్తుందని ఆశిద్దాం. ○

2004 ఎన్నికలు : అభివృద్ధి, దళితులు

- ప్రొ. ఘంటా చక్రపాణి
(అసోసియేట్ ప్రొఫెసర్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ)

దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా అభివృద్ధి ఎజెండాతో ఎన్నికలు జరిగాయి. అటుకేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో వున్న పార్టీలు తమ హయాంలో సాధించిన అభివృద్ధిని ఎన్నికల్లో చర్చకు పెట్టాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నడూ లేని విధంగా అన్ని రంగాల్లోనూ పురోగతి సాధించినట్టు ప్రచారం సాగించాయి. రోజుకు ఎన్ని కిలోమీటర్ల రోడ్లు వేసింది, గంటకు ఎన్ని గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది, ఒక్క నిమిషంలో ఎన్నిఫోన్లు మోగుతున్నది లెక్కలు వేసి మరీ వివరించాయి. కానీ ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడా కనీస ప్రస్తావనకు నోచుకోని సామాజిక వర్గం దళితులు. ఎంతో సాధించామని చెప్పుకొచ్చిన రాజకీయ పార్టీలు తమ ప్రభుత్వాలు దళితుల కోసం ఏం చేశాయో ఒక్క మాటైనా చెప్పలేకపోయాయి. దేశంలో 'అంతాబాగుందని' బాకాలూదుకున్న భారతీయ జనతా పార్టీ దళితుల బతుకుల్ని ఏ మాత్రం బాగుచేసిందీ, స్వర్ణాంధ్రకు ఎంతో చేరువయ్యామన్న తెలుగుదేశం దళితుల్ని అభివృద్ధికి ఎంత దగ్గరగా వుంచిందీ తెలియజేస్తే బాగుండేది. ఒక్కోరోజు దేశంలో ఎంతమంది దళితులు పస్తులుంటున్నదీ, ఒక్కో గంటలో దళితుల మీద ఎన్ని దాడులు, ఎందరి హత్యలు జరుగుతున్నవి ఒక్క నిమిషంలో ఎంతమంది దళిత మహిళల్ని మానభంగం చేస్తున్నదీ కూడా వివరిస్తే బాగుండేది. దళితుల దుస్థితి విషయంలో గత ప్రభుత్వాలు ఎంతో ప్రగతి సాధించినట్లు ఆ ప్రభుత్వాలిచ్చిన లెక్కలే చెబుతున్నాయి.

నిజానికి గత ఐదారేళ్లుగా ఇంకా చెప్పాలంటే దేశంలో నూతన ఆర్థిక విధానాలు అమలై, ప్రపంచీకరణ వేగంగా విస్తరిస్తూ వచ్చిన గత పదేళ్ళలో దళితుల అభివృద్ధి పూర్తిగా మూలన పడింది. మార్కెట్ వ్యవస్థ విస్తరించిన తరువాత ఎన్.డి.ఏ., తెలుగుదేశం ప్రభుత్వాలు దేశాన్నీ, ఇటు రాష్ట్రాన్నీ గుత్త సంస్థలకు ధారాదత్తం చేసి గ్రామీణ వ్యవసాయ రంగాన్ని, వ్యవసాయ కూలీలను, ఈ రంగంపై ఎక్కువగా ఆధారపడి జీవిస్తోన్న దళితులనూ నిర్లక్ష్యం చేశాయి. ప్రభుత్వాలు సాధించినట్టు చెబుతున్న ఆర్థికాభివృద్ధి, మార్కెట్ ఎదుగుదల, షేర్ల పెరుగుదల, కొత్త రోడ్లు, కార్లు, టెలిఫోన్లు, కంప్యూటర్లు, ఇవేవీ దళితుల జీవితాలకు సంబంధం లేని విషయాలే తప్ప వారికి ఉపయోగపడేవి కాదు. బహుశ అందుకేనేమో ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడిబి) తాజా నివేదిక ఈ అభివృద్ధిని 'ఉపాధి రహిత అభివృద్ధి' (Jobless Growth)గా పేర్కొంది. సామాన్యునికి ఉపాధి మార్గాలు చూపని అభివృద్ధి ఎందుకని ప్రశ్నించింది. ఈ అభివృద్ధిలో తీవ్రంగా దెబ్బతిన్న నాలుగు సామాజిక రంగాల్లో దళితుల సంక్షేమాన్ని ఒకటిగా పేర్కొంది. పేదరికం పెరగడంతో పాటు, ఆరోగ్యం, మరణాల శాతం, విద్య, ఉద్యోగ రంగాలు, దళితులు, మహిళల అభివృద్ధి దేశంలో ప్రధాన సవాళ్ళుగా మారబోతున్నాయని పేర్కొంది.

నిజమే ఎన్.డి.ఏ. ప్రభుత్వం తెలుగుదేశం పాలన వచ్చాక దేశంలో, హైదరాబాద్‌లో రోడ్లు బాగు పడ్డాయి. ఫ్లైఓవర్లు వచ్చాయి. ఎవరి కోసం వేశారు? ఏ పల్లెకు విస్తరించారు? ఏ దళితవాడకు కొనసాగించారు? ఈ రోడ్లను వేసింది, బహుళ జాతి సంస్థల సరుకు రవాణాకు తప్ప సామాన్యునికోసం కాదు. ఈ రోడ్లు, ఫ్లైఓవర్లు వచ్చాక (ఏప్రిల్ 2002-నవంబర్ 2003 మధ్య కాలంలో) ఎనిమిది విదేశీ కంపెనీలకు చెందిన 40 రకాల కొత్తకార్లు దేశంలోకి వచ్చాయి. కార్ల పరిశ్రమ 29 శాతం వృద్ధి సాధించింది. సెల్‌ఫోన్ల మీద, కంప్యూటర్, ఎలక్ట్రానిక్ వస్తువుల మీద, విదేశీ మద్యం మీద సుంకాలు తగ్గించడం ద్వారా ఆయా కంపెనీలు ప్రపంచంలోనే అతి విస్తారమైన మార్కెట్ అయిన ఇండియాను ముంచెత్తుతున్నాయి. 2002, 2003 మధ్య సెల్‌ఫోన్ కనెక్షన్లు రెట్టింపయ్యాయి. నవంబర్ 2003 నుంచి ప్రతినెలా పది లక్షల కనెక్షన్లు కొత్తగా తీసుకుంటున్నారు. ఇదంతా అభివృద్ధిగా చూపించిన ప్రభుత్వాలు ఇదే కాలంలో పెరిగిపోయిన పేదరికం గురించిన సమాచారాన్ని తొక్కిపెట్టాయి.

ప్రపంచ అభివృద్ధి సూచి (2000) ప్రకారం ఈ దేశ జనాభాలో రోజుకు కనీసం ఒక్క డాలర్ కూడా సంపాదించలేకపోతున్న వాళ్ళు 34.7 శాతం ఉన్నారు. దారిద్ర్యరేఖ అడుగున 30 శాతం మంది వున్నట్టు ప్రభుత్వం చెబుతున్నా ఇది దాదాపు 40 శాతమని ఆర్థిక నిపుణులు అంటున్నారు. పేదరికం నానాటికీ పెరిగిపోవడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుంటుబడడం, నగరాల్లో దినసరి వేతన కార్మికుల ఆదాయమార్గాలు మూసుకుపోవడం వంటి కారణాల నేపథ్యంలో దళితుల జీవన

ఈ రోడ్లు, ఫ్లైఓవర్లు వచ్చాక (ఏప్రిల్ 2002-నవంబర్ 2003 మధ్య కాలంలో) ఎనిమిది విదేశీ కంపెనీలకు చెందిన 40 రకాల కొత్తకార్లు దేశంలోకి వచ్చాయి. కార్ల పరిశ్రమ 29 శాతం వృద్ధి సాధించింది. సెల్‌ఫోన్ల మీద, కంప్యూటర్, ఎలక్ట్రానిక్ వస్తువుల మీద, విదేశీ మద్యం మీద సుంకాలు తగ్గించడం ద్వారా ఆయా కంపెనీలు ప్రపంచంలోనే అతి విస్తారమైన మార్కెట్ అయిన ఇండియాను ముంచెత్తుతున్నాయి. 2002, 2003 మధ్య సెల్‌ఫోన్ కనెక్షన్లు రెట్టింపయ్యాయి. నవంబర్ 2003 నుంచి ప్రతినెలా పది లక్షల కనెక్షన్లు కొత్తగా తీసుకుంటున్నారు. ఇదంతా అభివృద్ధిగా చూపించిన ప్రభుత్వాలు ఇదే కాలంలో పెరిగిపోయిన పేదరికం గురించిన సమాచారాన్ని తొక్కిపెట్టాయి.

...మాణాలు లెక్కగట్టిన తోరట్ వంటి ఆర్థిక వేత్తలు (ఇండియన్ ...స్టిట్యూట్ ఆఫ్ దళిత్ స్టడీస్) దళితుల్లో ఇంకా 42 శాతం దారిద్ర్యరేఖ ...వనే వున్నట్టు పేర్కొన్నారు. ప్రపంచీకరణ ఫలితంగా దళితుల్లో ...నాటికీ పేదరికం పెరిగిపోతున్నదని, మార్కెట్‌లో దళితులకు ...టాలేకపోవడం వల్ల 'అభివృద్ధి' వాళ్ళకు ఏ మాత్రం అందడం లేదని ...టున్నారు. ఇది వాస్తవం. ఇవాళ ప్రపంచీకరణ వల్ల అభివృద్ధి ...ధించినట్టు చెబుతున్న రంగాలేవీ దళితులకు సంబంధించిన రంగాలు ...దు. అలాగే తమ ప్రగతిగా ఎన్.డి.ఏ., తెలుగుదేశం ప్రచారం ...కుంటున్న రంగాలు కూడా దళితులకు ఎంతమాత్రం అందుబాటులో ...వి. అవసరం లేనివి కూడా. మరోవైపు సామాజిక సేవా రంగాల ...క్ష్యం మూలంగా దళితులు భారీ మూల్యం చెల్లించవలసిన వస్తోంది. ... పదేళ్ళ పరిణామాల, ప్రభుత్వ నిర్లక్ష్యం, నిధుల కొరత వల్ల దళితుల ...స్థితి ఇరవయ్యేళ్ళు వెనక్కి వెళ్ళింది. ముఖ్యంగా ఆర్థిక అసమానతలు ...రిగిపోయి, అత్యాచారాలు దాదులు ఉధృతం కావడం వైద్యం, విద్య, ...పాధి, ఇతర సామాజిక రంగాల్లో పెట్టుబడులు ఉపసంహరించడంతో ...ళితులకు మిగతా సామాజిక వర్గాలకు మధ్య అంతరాలు ఎక్కువ ...వడం ఈ పదేళ్ళలో కనిపిస్తున్న వాస్తవం.

...రోగ్యం – అధ్వాన్నం

జాతీయ స్థాయిలో ప్రజల ఆరోగ్య, ...్య స్థితిగతులకు అద్దం పట్టిన నేషనల్ ...్యమిలీ హెల్త్ సర్వే (1999) నివేదికలో ...ందుపరిచిన వివరాలు పరిశీలిస్తే ...ళితులకు, దేశంలోని ఇతరులకూ మధ్య ...మాజిక అంతరాలు ఎంత ఉన్నాయో ...రోగ్య, వైద్య సేవల్లో అంతకు మించిన తేడాలున్నట్టు తెలుస్తుంది. ...ంలో రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు (దళితులు, ఆదివాసులు, ...నారిటీలు, తిండిలేని ఇతరులు కలిపితే) 47 శాతం వున్నారు. ఇది ...న పేదరికానికి స్పష్టమైన సంకేతం. అయితే దళితుల్లో (ఎస్.సి. ...గిరీలో) నూటికి 56 మంది రక్తహీనత (ఎనిమియా)తో ...తమతమవుతున్నారు. ఇంకా 72% దళిత గర్భిణీ స్త్రీలు ఇళ్ళల్లోనే ...సవిస్తున్నారు. వారికి ఆస్పత్రులు 'అందుబాటు'లో లేవు. ఇక ...శుమరణాల పరిస్థితీ అలాగే వుంది. దేశంలో సగటున (అన్ని వర్గాలు ...పి) గ్రామాల్లో పుట్టిన ప్రతి వెయ్యి మందిలో 69 మంది, పట్టణాల్లో ... మంది మరణిస్తుండగా దళిత కుటుంబాల్లో గ్రామాల్లో 88 మంది, ...ట్టణాల్లో 83 మందీ పురిటిలోనే కన్ను మూస్తున్నారు. ఆ క్షణానికి ...కి బట్టకట్టినా ఆ తరువాత రోగాల బారిన పడి, వైద్య సదుపాయాలు ... ఐదేళ్ళలోపు వెయ్యికి 119 మంది గ్రామాల్లో, 88 మంది పట్టణాల్లో ...రణిస్తున్నారు. ఈ సంఖ్య జాతీయ స్థాయిలో అందరినీ కలిపితే సగటున ... గ్రామాల్లో 22 నగరాల్లో వుంది. అలాగే దళిత పిల్లల్లో (ఐదేళ్లు ...తకగలిగిన అదృష్టవంతుల్లో) 3/4 వంతు రక్తహీనత, 1/5, 1/3 వంతు జ్వరాలు, జబ్బులతో, 1/4 కలరా, డయేరియాలతో నిత్యం రోగాలతో అలమటిస్తున్నారు. ఈ లెక్కలన్నీ పరిశీలిస్తే ఇంకా దేశంలో దాదాపు 60 శాతం మంది దళితులు పేదరికం, ఆకలి, రక్తహీనతతో సతమతమవుతున్నట్టు అర్థమవుతుంది. అయినా దారిద్ర్యరేఖను గీసే గణాంక శాస్త్రవేత్తలకు, కంప్యూటర్ నిపుణులకు ఈ వాస్తవాలు కనిపించకపోవడం విడ్డూరం.

మరి వెలిగిపోతున్న భారతదేశంలో గానీ, మెరిసిపోతున్న స్వర్ణాంధ్రలోగానీ దళితుల పరిస్థితి ఎందుకింత దయనీయంగా, రోగభూయిష్టంగా వుంది? అక్కడా అంటరానితనం, వెలివేత, నీళ్ళు, భూమి ఇతర వనరులు అందకపోవడం చివరకు ఆస్పత్రులు, నర్సులు, డాక్టర్లు కూడా దళితులకు అంటరానివాళ్ళుగా చూడడమే కారణాలుగా కనిపిస్తున్నాయి. దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న వైద్య సేవకులపై జరిపిన ఒక సర్వేలో 61 శాతం మంది తాము కుల స్పృహ కలిగి ఉన్నట్టు, అంటరానితనాన్ని పాటిస్తున్నట్టూ చెప్పారు. మరి అలాంటి వాళ్ళు ఏ దళిత రోగిని ఆదరిస్తారు ? దళితుణ్ణి తాకడానికే ఇష్టపడని వాళ్ళతో వాళ్ళ రోగాలకు ఎవరు మాత్రం వైద్యం చేయిస్తారు? ఒకవేళ నగరాల్లో వైద్య సదుపాయాలు వినియోగించాలనుకున్నా ప్రభుత్వం వైద్యరంగాన్ని ఏనాడో గుత్త సంస్థలకు అమ్మేసింది. ఆంధ్రప్రదేశ్ (గత) ప్రభుత్వం చిన్నచిన్న వ్యాధుల కోసం ఆస్పత్రికి వచ్చేవారు ఎవరైనా సరే 'యూజర్ ఛార్జీలు' వసూలు చేసేది. తిండిదొరకక రోగాల బారిన పడుతున్న వాళ్ళకు వైద్యం కొనుక్కునే స్థోమత మాత్రం ఎక్కడుంటుంది??

> గత పదేళ్ళ కాలంలో దళితుల్లో నిరుద్యోగం తీవ్రంగా పెరిగిపోయింది. అలాగే దళితుల సంక్షేమం కోసం గత ప్రభుత్వాలు చేపట్టిన పథకాలన్నీ ఎన్.డి.ఏ., తెలుగుదేశం పాలనలో మూలనపడ్డాయి. భూమి పంపిణీ, నీటి పారుదల, ప్రత్యేక గృహనిర్మాణం వంటి పథకాలను పక్కనపెట్టిన తెలుగుదేశం పార్టీ 'ఆదరణ' వంటి పథకాలతో ప్రచారానికి పూనుకుంది.

విద్య, ఉద్యోగాలు :

గత పదేళ్ళ కాలంలో దళితుల్లో నిరుద్యోగం తీవ్రంగా పెరిగిపోయింది. అలాగే దళితుల సంక్షేమం కోసం గత ప్రభుత్వాలు చేపట్టిన పథకాలన్నీ ఎన్.డి.ఏ., తెలుగుదేశం పాలనలో మూలనపడ్డాయి. భూమి పంపిణీ, నీటి పారుదల, ప్రత్యేక గృహనిర్మాణం వంటి పథకాలను పక్కనపెట్టిన తెలుగుదేశం పార్టీ 'ఆదరణ' వంటి పథకాలతో ప్రచారానికి పూనుకుంది. దళిత కుటుంబాల పరిస్థితి నానాటికి దరిద్రంలో కూరుకుపోతుండడంతో పాఠశాలకు వెళ్ళే విద్యార్థుల సంఖ్య కూడా పడిపోవడం గమనార్హం. నిజానికి గత పదేళ్ళలో సాధించిన విజయాల్లో విద్యాస్థాయి గణనీయంగా పెరగడం ఒకటని అభివృద్ధి పండితులు లెక్కలేస్తుంటారు. దేశ అక్షరాస్యత 70 శాతం దాటిపోయినట్టు చెబుతున్నారు. కానీ దళితుల్లో ఇది ఇంకా 40 శాతం కంటే తక్కువే కావడం గమనార్హం. దళిత మహిళల్లో మరీ అధ్వాన్నంగా 25 శాతం, గ్రామీణ దళిత మహిళల్లో 19.46 శాతం మాత్రమే అక్షరాస్యులున్నట్టు ప్రభుత్వమే లెక్కలు వేస్తోంది. దేశంలో అందరూ

అక్షరాస్యులైపోతుంటే దళితులు మాత్రం ఎందుకు చదువుకోలేకపోతున్నారో ప్రభుత్వం చెప్పలేకపోతోంది. అంతేకాదు మిగతా పిల్లల్తో పోస్తే దళితుల్లో పాఠశాల స్థాయిలో బడి మానేస్తున్న వాళ్ళ సంఖ్య రోజురోజుకి పెరిగిపోతోంది. దేశ వ్యాప్తంగా ప్రాథమిక స్థాయిలో 49.35 శాతం, సెకండరీ స్థాయిలో 77.65 శాతం దళిత పిల్లలు బడి మానేస్తున్నారు. అన్నిట్లో పురోగమిస్తోన్న మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా పాఠశాల స్థాయిలో 51 శాతం మంది బడిమానేయడం ఆశ్చర్యకరం. 'మళ్ళీబడికి' వంటి పథకాలతో ముఖ్యమంత్రి ఎంత కౌన్సిలింగ్ నిర్వహించినా ఫలితం లేక దళితుల అక్షరాస్యతలో మన స్వర్ణాంధ్ర అన్ని రాష్ట్రాల కంటే వెనుకబడి పోయింది. దేశ వ్యాప్తంగా దళిత పిల్లల్లో 12 శాతం విశ్వవిద్యాలయాల స్థాయి దాకా చేరగలిగితే రాష్ట్రంలో మాత్రం ఇది 8 కంటే తక్కువగానే వుండడం మన అభివృద్ధికి అడ్డం పడుతోంది. దేశంలో ఇప్పటికే 62.97 దళిత వాడలకు ప్రాథమిక విద్యావకాశాలు అందుబాటులో లేవు. అలాగే 93.49శాతం దళిత వాడలకు సెకండరీ పాఠశాలలు అందుబాటులో లేవని ఎన్.సి.ఆర్.టి. ప్రచురించిన నివేదిక తెలుపుతోంది. ప్రభుత్వం దళితుల కోసం ఇచ్చే ప్రోత్సాహకాలు, ఉపకార వేతనాలు కూడా క్షీణించిపోయాయి. 1999-2000 సంవత్సరంలో ఎన్.సి.ఆర్.టి. ప్రచురించిన నివేదిక ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం 54 శాతం స్కూళ్ళలోనే ప్రోత్సాహకాలు అందుబాటులో వున్నాయి. ఇందులో 10 శాతం పిల్లలకు పుస్తకాలు, 29 శాతం పిల్లలకు యూనిఫారంలు, 13.9 శాతం పిల్లలకు మధ్యాహ్న భోజనం దొరుకుతోంది.

> 1970-80 మధ్యకాలంలో అనేక గనులు, కార్ఖానాలు దళితులకు కొత్త అవకాశాలు కల్పించాయి. సింగరేణి, కోల్‌ఇండియా కోలార్‌బంగారు గనుల్లో దళిత కార్మికుల వాటా 80 శాతం పైనే కానీ క్రమక్రమంగా గనులు మూతపబడి పోవడం నాల్కో వంటి వెనుకబడిన ప్రాంతాల పరిశ్రమలు అమ్మకానికి రావడం మొత్తంగా ప్రభుత్వ రంగాన్ని కుప్పకూల్చే కుట్రసాగడంతో ఉద్యోగులు సంపాదించుకున్న తొలితరం దళితులెందరో వీధినపడ్డారు. ప్రభుత్వరంగాన్ని మూసివేసి, కార్మికులను రోడ్డు పాలు చేసేందుకు ఎన్.డి.ఏ. ప్రత్యేకంగా పెట్టుబడుల ఉపసంహరణ ప్రభుత్వ శాఖను ఏర్పాటు చేయడం, ఉద్యోగాల్లో ఏటా రెండు శాతం కోత విధిస్తూపోవడంతో చదువుకున్న దళితులకు కొలువులు రాని పరిస్థితి ఏర్పడింది.

ఇన్ని ప్రతికూల పరిస్థితుల్లో ఎలాగో కష్టపడి చదివినా ప్రయోజనం లేని పరిస్థితుల్ని ప్రభుత్వాలు కల్పించాయి. వేలాది ప్రభుత్వరంగ సంస్థల మూత వల్ల లక్షలాది మంది దళిత కూలీలు రోడ్డు పాలయ్యారు. నిజానికి ప్రభుత్వరంగ సంస్థల లక్ష్యాల్లో దళిత, గ్రామీణ వర్గాలకు కొత్త జీవనోపాధి కల్పించడం కూడా ఒకటి. ముఖ్యంగా 1970-80 మధ్యకాలంలో అనేక గనులు, కార్ఖానాలు దళితులకు కొత్త అవకాశాలు కల్పించాయి. సింగరేణి, కోల్‌ఇండియా కోలార్‌బంగారు గనుల్లో దళిత కార్మికుల వాటా 80 శాతం పైనే కానీ క్రమక్రమంగా గనులు మూతపబడి పోవడం నాల్కో వంటి వెనుకబడిన ప్రాంతాల పరిశ్రమలు అమ్మకానికి రావడం మొత్తంగా ప్రభుత్వ రంగాన్ని కుప్పకూల్చే కుట్రసాగడంతో ఉద్యోగులు సంపాదించుకున్న తొలితరం దళితులెందరో వీధినపడ్డారు. ప్రభుత్వరంగాన్ని మూసివేసి, కార్మికులను రోడ్డు పాలు చేసేందుకు ఎన్.డి.ఏ. ప్రత్యేకంగా పెట్టుబడుల ఉపసంహరణ ప్రభుత్వ శాఖను ఏర్పాటు చేయడం, ఉద్యోగాల్లో ఏటా రెండు శాతం కోత విధిస్తూపోవడంతో చదువుకున్న దళితులకు కొలువులు రాని పరిస్థితి ఏర్పడింది. ఒక్క మన రాష్ట్రంలోనే దాదాపు 60 వేల ఎస్.సి. పోస్టులు ఖాళీగా ఉండి.పోయాయంటే పరిస్థితిని అంచనా వేయవచ్చు. మరోవైపు 1993-94, 1999-2000 సంవత్సరాల మధ్య గ్రామీణ ఉద్యోగావకాశాలు తగ్గిపోయి నిరుద్యోగం పెరిగింది. వెరసి దళితులు చదువుకున్నా, చదువుకోకపోయినా సరే పొట్టనిండే పరిస్థితులు లేకుండాపోయాయి.

వెంటాడుతున్న అంటరానితనం :

మరోవైపు అంటరానితనం తీవ్రంగా పెరిగింది. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక హిందూత్వం పెరిగినట్టే కులతత్వం పెరిగింది. జాతీయ ఎస్.సి., ఎస్.టి. కమీషన్ లెక్కల ప్రకారం ఇవ్వాళ దేశంలో ప్రతి గంటకు ఇద్దరు దళితులపై దాడులు జరుగుతున్నాయి. ప్రతిరోజు ముగ్గరు దళిత మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. అలాగే ప్రతిరోజు రెండు గృహదహనాల కేసులు నమోదవుతున్నాయని కమిషన్ వ్యక్తం చేసిన ఆందోళన కాషాయ మూకకు ఏ కోశానా చెవికెక్కినట్టు లేదు. 1995లో873 మంది దళిత మహిళల అత్యాచారాలు నమోదు కాక 2000 సంవత్సరంలో ఆ సంఖ్య 1034కు చేరిందంటే అదంతా ఎన్.డి.ఏ. ఘనతే అనకుండా వుండగలమా? ఉత్తర ప్రదేశ్‌లో, మహారాష్ట్రలో బి.జె.పి-శివసేన ప్రభుత్వాలు తమ హయాంలో అత్యాచారాల నిరోధక చట్టాన్ని అసలు ఉపయోగించలేదు. ఒక్క కేసు కూడా పెట్టలేదు. పైగా శివసేన అంతకు ముందున్న 12 వేల అత్యాచారాల కేసులను ఎత్తివేసింది.

ఇకపోతే దేశ వ్యాప్తంగా దళితులు రెండో క్లాసు పౌరులుగా మారిపోయారు. రెండు గ్లాసుల పద్ధతి అన్ని వూళ్ళల్లోకి వచ్చింది. మొన్నటి ప్యాపిలి, నిన్నటి అల్లాపూర్ సంఘటనలు దళితులకు దేవాలయాల ప్రవేశం లేదని స్పష్టం చేస్తున్నా రాజకీయ నాయకులే దొంగల్ని కాపాడుతూ వస్తున్నారు.

ఈ దాడులు, దౌర్జన్యాలు దుర్భర పరిస్థితులు సమాజంలో వచ్చినవి కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను బలహీనపరుస్తూ, మార్కెట్ శక్తుల్ని మధ్యతరగతిని బలోపేతం చేస్తూ పోవడం వల్ల ఈ పరిణామాలు తలెత్తాయి. కేంద్రంలో ఎన్.డి.ఏ. దళిత సంక్షేమాన్ని నవ్వుల పాలు

(మిగతా 17వ పేజీలో)

నసభ ఎన్నికల ఫలితాలు - నూతన ప్రభుత్వం ముందున్న సవాళ్ళు

– డి.వి. కృష్ణ
సెక్రటేరియట్ సభ్యులు, సి.పి.ఐ.(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ

బాబు నాయుడు బాగా ఆలోచించుకొని, తర్జన భర్జనలు , తనకు అనుకూల సమయమని భావించిన సమయంలో ందస్తు శాసనసభ ఎన్నికలకు పూనుకున్నాడు. 'అన్నీ మంచి అని చంద్రబాబు ఎంత సంబరపడిపోయినా, రాష్ట్ర ప్రజలు ాలన్నిటిని తలక్రిందులు చేశారు. కాంగ్రెస్ పార్టీని దాదాపు ండు వంతుల మెజారిటీతో గెలిపించారు. 36 మంది మంత్రులలో 28 మంది ఓటమి పాలయ్యారు. తెలంగాణా, , కోస్తా ఆంధ్ర- మూడు ప్రాంతాలలోనూ ప్రజలు ఒకేలా . స్త్రీలు, పురుషులూ - ఒకేలా స్పందించారు.

రి ఘటన సానుభూతి ప్రజల మీద ఎలాంటి ప్రభావం . నక్సలిజం కావాలా? అభివృద్ధి కావాలా? రాష్ట్ర విచ్ఛిన్నం రాష్ట్ర సమైక్యత కావాలా? రాచకత్వం, అవకాశవాదం చంద్రబాబు సమర్థ, సుస్థిర కావాలా? తేల్చుకోమని విసిరిన సవాళ్ళను ప్రజలు కోలేదు. చివరి క్షణంలో ా చంద్రబాబు ప్రకటించిన , ఇతర వాగ్దానాలు కూడా ప్రభావితులను పోయాయి. చంద్రబాబు లన. ప్రజావ్యతిరేక పాలనను కోవడమే తక్షణ కర్తవ్యమని వించారు.

> ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ, సరళీకరణ విధానాలను అనుసరించిన దేశాలన్నీ తీవ్రమైన సంక్షోభాలకు గురయ్యాయి. వీటిని అమలు జరిపిన ప్రభుత్వాలన్నీ ప్రజల తిరస్కారానికి గురయ్యాయి. అయినా 'కొత్త బిచ్చగాడికి పొద్దు తెలియదన్నట్లు'గా చంద్రబాబు నాయుడు ఇతర దేశాల గుణపాఠాలు వేటినీ తలకెక్కించుకోకుండా, 'ప్రపంచ బ్యాంకు' ఆదేశాలను ఔదల దాల్చి ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ, సరళీకరణ విధానాలను మొరటుగా, మొండిగా రాష్ట్రంలో అమలుచేయ పూనుకున్నాడు.

్యాంకు విధానాలే తెలుగుదేశం ఓటమికి కారణం

ుపంచీకరణ, ప్రయివేటీకరణ, సరళీకరణ విధానాలను ించిన దేశాలన్నీ తీవ్రమైన సంక్షోభాలకు గురయ్యాయి. వీటిని జరిపిన ప్రభుత్వాలన్నీ ప్రజల తిరస్కారానికి గురయ్యాయి. 'కొత్త బిచ్చగాడికి పొద్దు తెలియదన్నట్లు'గా చంద్రబాబు ఇతర దేశాల గుణపాఠాలు వేటినీ తలకెక్కించుకోకుండా, బ్యాంకు' ఆదేశాలను ఔదల దాల్చి ప్రపంచీకరణ, కరణ, సరళీకరణ విధానాలను మొరటుగా, మొండిగా అమలుచేయ పూనుకున్నాడు. 'ఈ విధానాల అమల్లో' తానే ున్ అనిపించుకోవాలనుకున్నాడు. ప్రజల అభిమానం కన్నా బ్యాంకు, అమెరికా సామ్రాజ్యవాదుల కితాబులు నుకున్నాడు.

ఈ విధానానికి వ్యతిరేకంగా, గత 9 సంవత్సరాలుగా ముఖ్యంగా చంద్రబాబు రెండవసారి అధికారంలోకి వచ్చిన 1999 నుండి అనేక ప్రజాపోరాటాలు జరిగాయి. కాల్దారి నుండి విద్యుత్ ఉద్యమం దాకా అనేక రైతు పోరాటాలు జరిగాయి. భూమి పోరాటాలు. సాగునీటి కోసం, తాగునీటి కోసం, పంటలకు గిట్టుబాటు ధరల కోసం రైతులు ఎన్నో పోరాటాలు చేశారు. ప్రభుత్వరంగ సంస్థల మూసివేతలకు వ్యతిరేకంగా, ప్రయివేటీకరణ, కాంట్రాక్టీకరణలకు వ్యతిరేకంగా, పరిశ్రమల అక్రమ లాకవుట్లు, లే-ఆఫ్‌లకు వ్యతిరేకంగా రాష్ట్ర కార్మికవర్గం ఎన్నో పోరాటాలు చేసింది. వివిధ రంగాల అసంఘటిత కార్మికులు. ఉద్యోగులు ఉద్యమాల్లో పాల్గొన్నారు. విద్యార్థులు. యువజనులు, మహిళలు, పోరాటాలు సాగించారు. ఈ పోరాటాలన్నీ ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకతను ప్రోది చేశాయి.

ప్రపంచీకరణ విధానాల వ్యతిరేక ఓటు తప్ప కాంగ్రెస్ అనుకూల ఓటు కాదు :

తెలుగుదేశం అనుసరించిన ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ, సరళీకరణ విధానాల ఫలితాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజానీకం తీర్పు నిచ్చింది. కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాల ప్రభావం కొంత వుండవచ్చు. కాని అది ప్రధానం కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీ జనరంజక పాలన చేసిందేమీ లేదు. దానినీ ప్రజలు తిరస్కరించి వున్నారు. తెలుగుదేశం పాలన కాంగ్రెస్ దుష్పరిపాలనను మరిపించింది. అదే ప్రస్తుత తీర్పుకు కారణం. పైగా ప్రజలకు మరో ప్రత్యామ్నాయం కూడా లేదు. మనం మరో విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. 2003 చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వాలను ఓడించి బి.జె.పి.ని అధికారంలోకి తెచ్చారు. ప్రస్తుత ఎన్నికల్లో కూడా కేరళ, పంజాబ్, కర్నాటక రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. తమిళనాడులోని ఏఐడిఎంకె ప్రభుత్వానికి, గుజరాత్‌లోని బిజెపి ప్రభుత్వానికి, జార్ఖండ్‌లోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. ఏ పార్టీ ప్రభుత్వాలైనా, వీరందరూ ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ విధానాలను

అనుసరిస్తున్నందువల్ల, వీటి దుష్ఫలితాలు ఒకటే అయినందువల్ల ప్రజలు సారాంశంలో ఈ విధానాలకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారని మనం భావించాలి. మరికొన్ని రాష్ట్రాలలో ఈ విధానాలు అమలు జరిగిన వ్యవధి, తీవ్రత తక్కువగా వున్న కారణంగా ఎన్నికల ఫలితాలు కూడా భిన్నంగా వున్నాయి.

ప్రజలలో కొందరు ప్రపంచీకరణ విధానాలను అర్థం చేసుకున్నప్పటికీ, మెజారిటీ ప్రజలు ఇంకా ప్రపంచీకరణ విధానాల నిజ స్వరూపాన్ని అర్థం చేసుకోలేదనేది వాస్తవం. అయితే ఈ విధానాలు తమ నిత్యజీవితం మీద ప్రసరించిన దుష్పరిణామాలను చూసి, అనుభవించి, వీటిని అమలు జరిపిన తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పందించారు. మొత్తం విధానాలను అర్థం చేసుకొని, వ్యతిరేకంగా ఉద్యమించే చైతన్యాన్ని ప్రజల్లో తీసుకురావలసిన గురుతరమైన బాధ్యత ప్రగతిశీల, ప్రజాస్వామిక శక్తుల మీద, విప్లవ శక్తుల మీద వుంది.

> 2003 చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వాలను ఓడించి బి.జె.పి.ని అధికారంలోకి తెచ్చారు. ప్రస్తుత ఎన్నికల్లో కూడా కేరళ, పంజాబ్, కర్నాటక రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. తమిళనాడులోని ఏఐడిఎంకె ప్రభుత్వానికి, గుజరాత్‌లోని బిజెపి ప్రభుత్వానికి, జార్ఖండ్‌లోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. ఏ పార్టీ ప్రభుత్వాలైనా, వీరందరూ ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ విధానాలను అనుసరిస్తున్నందువల్ల, వీటి దుష్ఫలితాలు ఒకటే అయినందువల్ల ప్రజలు సారాంశంలో ఈ విధానాలకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారని మనం భావించాలి.

మన ఎన్నికల విధానం యొక్క ధనిక వర్గ స్వభావం ఈ ఎన్నికల్లో గతంలో ఎప్పటికన్నా ఎక్కువగా వెల్లడైంది. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల డిపాజిట్ శాసనసభకు 5 వేలుగా, పార్లమెంటుకు 10 వేలుగా పెంచబడింది. చట్టరీత్యా ఆమోదించబడిన ఖర్చు అసెంబ్లీ నియోజకవర్గానికి 10 లక్షలకు పార్లమెంటు నియోజకవర్గానికి 25 లక్షలకు పెంచబడింది. వివిధ బూర్జువా పార్టీలు సీట్లు కేటాయించటానికి ఆపేక్షితుల నుండి లక్షలు వసూలు చేశారని పత్రికలు రాశాయి. కోట్ల ఆస్తి లేనివాడు అభ్యర్థిత్వాన్ని కోరుకునే సాహసం చేయలేని పరిస్థితి. అలాంటి వారిని పార్టీలు అసలే పట్టించుకోని పరిస్థితి. శాసనసభకు బూర్జువా పార్టీల అభ్యర్థులు కోటి నుండి 5 కోట్లు, పార్లమెంటుకు 5 కోట్ల నుండి 10 కోట్లు ఖర్చు పెట్టారని పత్రికలు రాశాయి. గోడల మీద నినాదాలు రాయటాన్ని పోస్టర్లను అతికించడాన్ని నిషేధించారు. తలసరి ఆదాయం 13 వేలుగా వున్న దేశంలో, నిజాదాయం శాసనసభ, పార్లమెంటు డిపాజిట్ల కన్నా తక్కువగా వున్న దేశంలో పై విధివిధానాలు. వాస్తవాలు పేదలను, వారి పార్టీలను ఆచరణలో ఎన్నికల రంగం నుండి నిషేధిస్తున్నాయన్న మాట! బూర్జువా ప్రజాస్వామ్యంలో ప్రజలకెంత ప్రజాస్వామ్యముందో పై వాస్తవాలు వెల్లడిస్తున్నాయి. ప్రజలు ఏదో ఒక బూర్జువా ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకోవడం తప్ప విప్లవకర, ప్రజా ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకోవడం సాధ్యం కాలేదు.

కాంగ్రెస్‌కు దగ్గర, దగ్గరగా మూడింట రెండు వంతులు మెజారిటీ వచ్చినందువల్ల స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచగలుగుతుంది. (కాంగ్రెస్ వాళ్లే అస్థిరత్వం చేస్తే తప్ప) కనుక అది ప్రజలకు చేసిన వాగ్దానాలను అమలు చేయలేకపోవటానికి సాకులు చూపటానికి ఆస్కారం లేదు. ప్రజల ఆశలను, ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ తారాస్థాయికి తీసుకుపోయినందువల్ల, ఎన్నికైన మరుక్షణం నుండి దీనిపై ఒత్తిడి పెరుగుతున్నది.

తెలుగుదేశానికి స్థానాలు బాగా తగ్గిపోయినా, దానికి, దాని మిత్రపక్షమైన బిజెపికి కలిపి తగ్గిన ఓట్లు 7 శాతం మాత్రమే. (47% నుండి 40 శాతానికి తగ్గాయి) కనుక కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను దాని పట్ల ప్రజలకు ఏర్పడే అసంతృప్తిని తెలుగుదేశం విజయవంతంగా ఉపయోగించుకొని తన ప్రజా మద్దతును పెంచుకోగలుగుతుంది. రాష్ట్రంలో బి.జె.పి. దాదాపు తుడిచివేత. కేంద్రంలో బిజెపి బాగా బలహీన పడటం, తాను మత మారణకాండ జరిపిన గుజరాత్‌లో మెజారిటీ అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్‌కు మెజారిటీ ఓట్లు రావడం, యు.పి.లో గొర్రెతోక బెత్తెడు లాగా మిగిలిపోవటం దేశానికి, ప్రజలకు అనుకూల పరిణామం. ప్రాముఖ్యత కలిగిన పరిణామం. నిజమైన సెక్యులర్ శక్తులకు, ప్రజాస్వామ్య శక్తులకు ఉత్తేజం కలిగించే పరిణామం. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రగతిశీల, ప్రజాస్వామిక శక్తులు చొరవ పుంజుకొని బలపడలేకపోవటం మళ్లీ సంఘ్‌పరివార్ శక్తుల పునర్ విజృంభనకు దారి తీస్తుందనడంలో సందేహం లేదు.

కాంగ్రెస్ పొత్తు పెట్టుకున్న సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీలు శాసనసభలో 15 స్థానాలు సంపాదించుకొని బలమైన శక్తిగా రూపొందాయి. కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను అసెంబ్లీలోను, బయట ఎండగట్టి ప్రజా ఉద్యమాలకు పూనుకునే టట్లయితే అవి తమ స్వతంత్రను కాపాడుకొని బలాన్ని పెంచుకునే అవకాశం ఉంది. కాని మతోన్మాద శక్తులను బలపడనివ్వకూడదనే సాకుతో కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను బలపరచటమో, లేక దాని పట్ల మెతక వైఖరినవలంభించటమో చేస్తే మళ్ళీ వారు కూడా కాంగ్రెస్‌తో పాటు

ఆగ్రహానికి గురవుతారు. గతంలో తెలుగుదేశంతో ఫ్రంటు సమయంలో దాని పాపాలన్నిటిని మోసి ప్రజాగ్రహానికి ్యారు. ఐక్యసంఘటనా ప్రభుత్వ కాలంలో, ఆ ప్రభుత్వ ణల విధానంతో రాజీపడి ప్రజాపోరాటాలకు స్వస్తి చెప్పారు. ంఘాల జాతీయ వేదికను నీరుగార్చి వేశారు. ఇప్పుడు కూడా ప్రగతిశీల సంఘటన ప్రభుత్వంలో భాగస్వామిగా పేరు యినా, ఫ్రంటు కమిటలో కొనసాగటం ద్వారా, లోక్‌సభ స్పీకర్ ని స్వీకరించటం ద్వారా యు.పి.ఏ ప్రభుత్వ బాధ్యతలన్నిటిని భుజాన వేసుకున్నట్లు స్పష్టమవుతుంది. కేంద్ర లో ప్రభుత్వ బాధ్యతలో వున్నప్పుడు, దేశ స్థాయిలో కాని, రాష్ట్ర లో కాని దానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేయగలగడం ం.

ప్రత్యేక తెలంగాణా' సమస్యపై కాంగ్రెస్ పొత్తుతో ఎన్నికల్లో ేసిన తెరాస 26 అసెంబ్లీ స్థానాలు, 5 పార్లమెంటు స్థానాలు వటం చెప్పుకోదగిన విషయమే.

'ప్రత్యేక తెలంగాణా' నినాదం ణా అంతటా ప్రభావం చూపలేదు. ోట్ల మాత్రమే ప్రభావం చూపిందని ు ఫలితాలు రుజువు చేశాయి. ప్రజల లాగానే, తెలంగాణా ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వ వ్యతిరేకతతోనే, ంగా ప్రభావితులయ్యారనేది వాస్తవం. రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారంలో తెరాస నాయకత్వం ప్రత్యేక ాణా కోసం ఏ మేరకు ంచగలుగుతుందనేది వేచి చూడవలసిందే.

> కాంగ్రెసుకు దగ్గర, దగ్గరగా మూడింట రెండు వంతులు మెజారిటీ వచ్చినందువల్ల స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచగలుగుతుంది. కాంగ్రెస్ వాళ్లే అస్థిరత్వం చేస్తే తప్ప కనుక అది ప్రజలకు చేసిన వాగ్దానాలను అమలు చేయలేకపోవటానికి సాకులు చూపటానికి ఆస్కారం లేదు. ప్రజల ఆశలను, ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ తారాస్థాయికి తీసుకుపోయినందువల్ల, ఎన్నికైన మరుక్షణం నుండి దీనిపై ఒత్తిడి పెరుగుతున్నది.

్ పార్టీ తన వాగ్దానాలను అమలు చేస్తుందా ?

స్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వాగ్దానాలు చేసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ్దానాలన్నింటిని అమలు చేస్తామని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, మంత్రులు పదే పదే ప్రకటిస్తున్నారు. మరో పక్క తాము సంస్కరణలకు కట్టుబడి వుంటామని కూడా వైఎస్ఆర్ చాడు. ఉచిత విద్యుత్, విద్యుత్ బకాయిల రద్దు, వైద్యశాలల్లో ్ ఛార్జీల రద్దు, ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్యాకేజీ , మొదలైన వాగ్దానాలను వైఎస్ఆర్ అమల్లో పెట్టిన మాట ే.

యితే రాష్ట్ర ఖజానా ఖాళీగా వుంది. అప్పులు తడిసిమోపెడుగా ు. వివిధ వాగ్దానాల అమలుకు పదుల వేల కోట్ల రూపాయలు కావలసి వుంటుంది. ప్రజల మీద పన్నులు ఇప్పటికే గరిష్ట స్థాయిలో వున్నాయి. ఇక తక్షణమే పెంచటానికి ఆస్కారం లేదు. ప్రభుత్వ ఖర్చులలో పథకాల అమలులో కొద్దో, గొప్పో ఆదా చేసినా, అది నామమాత్రంగానే వుంటుంది. 'ఎక్కడో అక్కడి నుంచి ఇంకా అప్పులు తెస్తాం' అంటూ ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు మాట్లాడుతున్నారు. ప్రస్తుతమున్న ప్రభుత్వరంగ సంస్థలను సహకార సంస్థలను ప్రయివేటీకరించబోమని, కొన్ని మూసివేసిన సంస్థలను కూడా తెరిపిస్తామని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు వాగ్దానాలు చేశారు. ఇవన్నీ ఎలా సాధిస్తారో అంతా అగమ్య గోచరం. కాలం గడిచే కొద్ది గానీ వారు అమలు జరిపే విధానాలు స్పష్టం కావు.

పైకి ఎవరేమి చెప్పినా, ప్రభుత్వరంగ సంస్థలను ముఖ్యంగా లాభాలలో వున్న వాటిని ప్రయివేటీకరించడమే సంస్కరణల విధానం. లాభాలలో వున్న పరిశ్రమలను ప్రయివేటీకరించమని, నష్టాలలో వున్న వాటినే ప్రయివేటీకరిస్తామని మన్మోహన్‌సింగ్ ప్రకటించాడు. నష్టాలలో వున్న వాటిని ఎవరు తీసుకుంటారు. లాభాలలో వున్న వాటినే ప్రయివేటీకరించాలని దేశంలోని అన్ని పెట్టుబడిదారుల సంస్థలు ఏకకంఠంతో డిమాండ్ చేశాయి. ప్రయివేటీకరణకు సంబంధించి మన్మోహన్, తదితర కాంగ్రెస్ నాయకుల ప్రకటనలను ఎత్తుగడగా చేసినవేనని కొద్దికాలం తర్వాత అన్ని ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణకు పూనుకుంటారని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. పైగా అన్ని ప్రభుత్వరంగ సంస్థలలో 49 శాతం వాటాలను ప్రయివేటు పెట్టుబడిదారులకు అమ్మివేస్తామని కూడా మన్మోహన్‌సింగ్ ప్రకటించారు. ఇది పరోక్ష ప్రయివేటీకరణ తప్ప మరొకటి కాదు. మరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుకు భిన్నమైన విధానాన్ని అనుసరించగలుగుతుందా?

'సబ్సిడీలన్నిటిని రద్దు చేయటం, సంస్కరణల విధానంలో భాగం. 'ఉచిత విద్యుత్ సరికాదని' మన్మోహన్ ఇప్పటికే ప్రకటించాడు. ఉచిత విద్యుత్ అందజేయటానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేసే సమస్య లేదని కేంద్ర మంత్రి సయీద్ ప్రకటించాడు. నెమ్మదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతులు మెలివేసి ఉచిత విద్యుత్తును ఉపసంహరింప చేయటానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందనడంలో సందేహం లేదు. ఇతర సబ్సిడీ, సంక్షేమ పథకాల విషయంలో కొన్ని కొంతకాలం కొనసాగించినా, అంతిమంగా వీటిని కత్తిరించి, రద్దు చేసే మార్గాన్నే

మన్మోహన్ అనుసరించక తప్పదు. వైఎస్ఆర్ ఈ దారిలో పడకా తప్పదు.

కార్మిక చట్టాల సవరణ బిల్లు ఎన్డీఏ ప్రభుత్వ ఆమోదానికి పార్లమెంటు టేబుల్‌పై వుండింది. దేశ, విదేశీ పెట్టుబడిదారీ సంస్థలు, ప్రపంచ బ్యాంకు గట్టిగా డిమాండు చేస్తున్న సంస్కరణ ఇది. యజమానులు కార్మికులను ఎప్పుడంటే అప్పుడు తొలగించటానికి, నియమించుకోవటానికి, వారి వేతనాలను తమ ఇష్టానుసారం నిర్ణయించటానికి మార్పులు చేయటానికి పర్మనెంటు కార్మిక విధానాన్ని రద్దు చేసి దేశంలోని కార్మికులు, ఉద్యోగులందరిని క్యాజువల్, టెంపరరీ, కాంట్రాక్టు కార్మికులుగా మార్చటానికి, కార్మికుల సంఘ నిర్మాణ, సమ్మె హక్కులను రద్దు చేయటానికి, కార్మికుల హక్కులన్నిటిని రద్దు చేసి కట్టుబానిసలుగా మార్చడానికి ఉద్దేశించిన సంస్కరణలు. కాంగ్రెస్ అనుబంధ ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడో పచ్చజెండా వూపిన సంస్కరణలివి. అయితే వీటి అమలు వాయిదా పడుతుందనడంలో సందేహం లేదు. కాని, సంస్కరణలకు అంకితమైన ప్రభుత్వం కాస్త వెనుకా ముందూ వీటిని అమలు జరపక తప్పదు. లేకపోతే సంస్కరణలకు అర్థమే వుండదు. రాష్ట్రంలో వైఎస్ఆర్. కేంద్ర ప్రభుత్వానికి భిన్నమైన విధానాన్ని అనుసరించలేరు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. ఈ సంస్కరణలకు, ఉపాధి కల్పనకు ఎలా లంకె కుదుర్చుతారో చూడాల్సి వుంది. కాంగ్రెసు పార్టీ గత చరిత్రను, విధానాలను, అది ప్రాతినిధ్యం వహిస్తున్న బడా బూర్జువా, బడా భూస్వాముల ప్రయోజనాలను, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను గమనంలో వుంచుకున్నప్పుడు మానవ ముఖంతో కూడిన సంస్కరణలని చెప్పబడేవి 'మానవత్వంలేని గోముఖ వ్యాఘ్రాన్ని పోలిన సంస్కరణలుగా మారే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకోవాలి ప్రజలు తగిన జాగరూకత వహించాలి.

వై.యస్.ఆర్‌కు తక్షణ సమస్యలు :

తొమ్మిది సంవత్సరాల తర్వాత అపురూపంగా అధికారం వచ్చినా, రాష్ట్రం యావత్తూ రైతుల ఆత్మహత్యలతో అట్టుడికిపోతుంటే, కాంగ్రెసు నాయకులు మాత్రం సిగ్గువదలి పదవుల కోసం కొట్లాటకు పూనుకుంటున్నారు. ముఖ్యమంత్రిని 5 సం॥లు స్థిరంగా ఉండనిస్తామని నాయకులు చేసిన ప్రకటనలు ఎంత నీటిమూటలో స్పష్టమవుతుంది. దీనిని తట్టుకుని వై.యస్.ఆర్. ఏ మేరకు పరిపాలన మీద, వాగ్దానాల అమలు మీద కేంద్రీకరిస్తాడో వేచి చూడాల్సి ఉంది.

వై.యస్.ఆర్.కు తక్షణ పరీక్షగా మారిన సమస్య పరంపరగా సాగుతున్న రైతుల ఆత్మహత్యలు. తాత్కాలిక ఉపశమనాన్ని కల్పించడం, ఆపదలో ఉన్నవారు ఆత్మహత్యలు చేసుకోకుండా ఆపటం ఒక పెద్ద సమస్య. అయితే అసలు రైతుల పరిస్థితికి కారణమైన మౌలిక సమస్యను పరిష్కరించకుండా శాశ్వత పరిష్కారం లేదు. రైతులకు సులభవడ్డీకి అవసరమైన రుణసదుపాయం, వ్యవసాయ ఉత్పాదకాలను నాణ్యమైన వాటిని చౌకగా సరఫరా చేయటం, పండిన పంటను ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయడం అసలు సమస్య. బ్యాంకులను, ద్రవ్యసంస్థలను ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించి, ప్రభుత్వం రైతులకు రుణసౌకర్యాన్ని ఎలా కల్గిస్తుంది? వ్యవసాయోత్పదకాల ఉత్పత్తి నుండి తప్పుకుని ప్రైవేటు లాభాపేక్షాపరులకు అప్పగించి మేలైన, చౌకైన.ఉత్పాదకాలను రైతులకు ఎలా సప్లై చేయగల్గుతుంది? వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారాన్ని తాను చేతుల్లోకి తీసుకోకుండా, రైతులకు గిట్టుబాటు ధరలను ఎలా లభ్యపరుస్తుంది? ఇవన్నీ చేయకుండా రైతుల ఆత్మహత్యలను అదుపుచేయడం ఎలా సాధ్యం? పంటల భీమా పథకం, రుణ విమోచన చట్టం కొంత ప్రయోజనం కల్గించొచ్చునేమోకాని, మౌలిక సమస్యను పరిష్కరించవు. రాష్ట్రంలో స్థిరమైన ఉపాధిని పెంచాలంటే కూడా ప్రభుత్వం వివిధ రంగాల్లో భారీ ఉత్పత్తి కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంటుంది. గ్రామీణ జనాభాలో 30-40 శాతంగా ఉన్న భూమిలేని వ్యవసాయ కార్మికులకు, నామమాత్రంగా భూమి కలిగిన పేదరైతులకు భూమిని లభింపచేయడం ద్వారా వారికి స్థిరమైన ఉపాధిని కల్పించగల్గుతాం. భూపరిమితిని తగ్గించి, భూసంస్కరణల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయటం ద్వారా, సాగుకు యోగ్యమైన ప్రభుత్వ, అటవీ, దేవాదాయ భూములను పేదలకు పంపిణీ చేయడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించాలి.

పరిశ్రమలు, వ్యాపారరంగంలో పెట్టుబడులు పెట్టాలన్నా, వ్యవసాయంలో నీటిపారుదలలాంటి భారీ పథకాలకు పెట్టుబడులు పెట్టాలన్నా బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల మీద పట్టుబిగించి, వనరులను పెద్దయెత్తున సమీకరించుకోవాలి. బహుళజాతి కంపెనీలు, దేశీయ బడా పెట్టుబడిదారీ సంస్థల లాభాలను అదుపు చేయాలి. వారిమీద ఎక్కువ పన్నులు వేయాలి. విదేశీ దిగుమతులను అదుపు చేసి దేశీయ పరిశ్రమలు, వ్యవసాయాన్ని కాపాడాలి. ఒక్క మాటలో ప్రస్తుత ప్రజావ్యతిరేక సంస్కరణలకు స్వస్తి చెబితేనే కాంగ్రెస్ వాగ్దానాల అమలు పూర్తిగా సాధ్యమవుతుంది.

రాష్ట్రంలోని ప్రగతిశీల, ప్రజాస్వామిక శక్తులు, విప్లవశక్తులు వై.యస్.ఆర్ చేసిన వాగ్దానాల అమలుకు ప్రజలను పెద్దఎత్తున వీధుల్లోకి తీసుకు రావాలి. విశాల ఐక్యఉద్యమ నిర్మాణానికి పూనుకోవాలి. తక్షణ హామీల అమలు కోసం పోరాడుతూనే ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలకు పూర్తిగా సమాధి కట్టడానికి పట్టుదలతో కృషి చేయాలి. ○

తన ఓటమికి తానే పునాదులు తవ్వుకొన్న చంద్రబాబు

- వి. హనుమంతరావు

...కల కోలాహలం ముగిసింది. ప్రజల తీర్పు మేరకు కేంద్రంలో,
...ంధ్రప్రదేశ్‌తో సహా అనేక రాష్ట్రాల్లో పాలకపార్టీలు అధికారం
...దొలగాయి. రాష్ట్రంలో 1977లో ఉప్పెన వచ్చి గ్రామాలకు
...,-వేలాది ప్రజలనే తుడిచిపెట్టినట్లు, ఈ ఎన్నికల్లో కూడా అనేక
...లు నేలకూలాయి. ఈ తీర్పు అనూహ్యమైంది. అత్యంత పదునైనది,
... ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. కాని ఈ ఎన్నికల
తీరే వేరుగా ఉంది. ఎందుచేత అనేది ప్రశ్న. గత ప్రభుత్వ
..., కొత్త ప్రభుత్వం ముందున్న సవాళ్లుగా వుంటాయి. కాగా ఈ
...ఉద్దేశం ఎన్నికల విశ్లేషణ, నూతన ప్రభుత్వ కర్తవ్యాలుగా
...చ్చు.

...హాకవి గురజాడ "దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే
...ోయ్" అన్న మాట గుర్తుకు వస్తోంది. ఎన్నికల గురించిన అన్ని
...ా ఒకే ఒక అభిప్రాయాన్ని వ్యక్తం
...వ్యవసాయాన్ని, గ్రామీణ ప్రజలను
మరచిపోయారనేదే ఆ అభిప్రాయం.
...రహదారులు నిర్మించారు. పాఠశాల
... ఆసుపత్రి భవనాలు నిర్మించారు.
...మప్రజల బాగోగుల సంగతి
...యారు. అలాగే కేంద్రంలో
...ారిగా వ్యవసాయ విధానాన్ని
...ా, ఆ విధానం తమను ఉద్ధరించేది
...ంచేదిగా ఉందని వ్యవసాయదారులు
...ు. వారు తమ అసంతృప్తిని ఓటు
...కరించారు. దేశమంటే రహదారులు, సెల్‌ఫోన్లు కాదు, దేశమంటే
...లు పండించే మేము, మా భూములు అని స్పష్టం చేశారు
...ందుకు ఓడిపోయారన్న ప్రశ్నకు ఇది మొదటి జవాబు.

...కల్లో పార్టీలు తమ తమ విధానాల గురించి ప్రచారం
...ం సహజం. కాని రాష్ట్రంలో, దేశంలో పాలక పార్టీలు
...లను అతిగా సంధించటం ఒకటైతే, దూషణలకు దిగజారటం
...త్తు. ప్రజలెదుర్కొంటున్న సమస్యలకు, నాయకులు చేసే
...లకు పొంతన లేకుండా పోయింది. దేశమంతటా గ్రామీణులు
...తో తలెత్తే అనేక సమస్యలతో సతమతమవుతుంటే, రుణభారంతో
...లు చేసుకొంటుంటే, గ్రామాల్లో ఉపాధి లభించక పట్టణాలకు
...పోతుంటే, వర్షాలు పడక పంటలు దెబ్బతిని రైతు
...వుతుంటే, ఆ సమస్యలకు నాయకుల ఉపన్యాసాల్లో పరిష్కారం
...పోగా భారతదేశం వెలిగిపోతుంది అని ప్రచారం మొదలుపెడితే,
...ుండుమీద కారం చల్లినట్లయింది. గ్రామాల్లో జనం కూలిదొరక్క
...కాపురం చేస్తుంటే, రాష్ట్రం దేశంలోనే ఫస్ట్ అని ప్రచారంలో
...ుతుంటే, కడుపులో కాళ్లు పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్న వారి
... హద్దుల్లేకుండా పోయాయి. చెప్పొచ్చేదేమంటే, మితిమీరిన
... వాస్తవాలను ప్రతిబింబించని ప్రచారం అసలుకే మోసం
తెచ్చిపెట్టింది. ఇది రెండో జవాబు.

మనది ప్రజాస్వామ్యం అనుకుంటాం కాని ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో విధాన నిర్ణయాలు, పరిపాలన, అమలుపరచాల్సిన బాధ్యత అన్నీ ఒకే వ్యక్తి చేతుల్లో కేంద్రీకృతమవటం మనం చూచాం. సోవియట్ యూనియన్‌లో, తదితర దేశాల్లో ప్రజాస్వామ్యం లేదని, నియంతృత్వ పాలన అని విమర్శించారు. కాని ప్రజాస్వామ్య యుగంలో నియంతృత్వం కొనసాగుతుంటే ఈ ప్రజాస్వామ్యవాదులు నోరు విప్పలేదు సరికదా, తందాన తాన అంటూ భజన చేశారు. విద్యాధికులైన వారు నోరు మూసుకొని కూర్చోగా, సామాన్య ప్రజలు ఒక్కసారి గళం విప్పారు. కోట్ల గొంతుల ధాటికి ప్రభుత్వాలు కుప్పకూలిపోయాయి. డెమోక్రసీ గెలిచింది. నియంతృత్వం ఓడిపోయింది. హింస పెచ్చరిల్లుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్యం గెలుపు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది మూడో జవాబు.

> నూటికి 69శాతం మంది గ్రామాల్లో, ప్రధానంగా వ్యవసాయం మీద జీవిస్తున్నారు. అటువంటి వ్యవసాయానికి ప్రభుత్వ పెట్టుబడులు తగ్గుతున్నాయని దశాబ్ద కాలానికి పైగా వ్యవసాయ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూ వచ్చారు. విత్తనాలు, నీరు, ఎరువులు, పురుగుమందులు, రుణసౌకర్యం, మార్కెటింగ్, ధర వ్యవసాయ రంగంలో ప్రధానమైన విషయాలు. వీటిలో ఏ ఒక్క విషయంలోనూ తమకు మేలు కలిగిందని చెప్పే రైతు ఒక్కడూ లేడు,

ధరల పెరుగుదల :

ఏ ఆర్థిక నేపథ్యంలో రాష్ట్రంలో ఈ ఎన్నికలు జరిగాయో ఒకసారి నెమరువేసుకోవటం సందర్భోచితంగా ఉంటుంది. ప్రజలు ఎందుకు పాలక పార్టీకి వ్యతిరేకంగా ఓటు చేశారో అర్థం అవుతుంది. ప్రతీ కుటుంబాన్ని, ముఖ్యంగా సామాన్యులను కరిచేది ధరలు, ఛార్జీల పెరుగుదల. గత ఎనిమిది సంవత్సరాల్లో రైల్వే, బస్‌చార్జీలు, గ్యాస్, కిరోసిన్, తిండిగింజలు, విద్యుచ్ఛక్తి, ఇంటి అద్దెలు, కూరగాయలు, పప్పుదినుసులు, నీటితీరువా- ధరలు పెరగనిదేమైనా ఉందా? ఇవికాక తాజాగా యూజర్ ఛార్జీల విధింపు ప్రారంభమైంది. ముసలివారి పెన్షన్ల కోత, బాంకు డిపాజిట్ల మీద వడ్డీ తగ్గింపు, పంట పండించడానికి సాగునీటి కొరత, తాగడానికి మంచినీటి కొరత, చచ్చిపోవడానికి కావాల్సినంత కల్తీమద్యం, ఆత్మహత్యలు, నక్సలైట్ల పేరుతో అమాయకుల ఎన్‌కౌంటర్లు ఈ కారణాల లిస్టు చాలదూ ఏ ప్రభుత్వాన్నయినా దించడానికి?

నిరుద్యోగం :

హైటెక్ పాలన చూచి యువకులు ఎంతో ఆశపడ్డారు. కంప్యూటర్ నేర్చుకుంటే ఉద్యోగం ఖాయం అనుకున్నారు. లక్షలు ఖర్చుచేసి అమెరికా వెళ్ళబోతే అక్కడ ఆంక్షలు. దేశంలోనే చూసుకొందాం అనుకొంటే అవకాశాల పరిమితులు. నిరుద్యోగ సమస్య, ఎయిడ్స్‌వ్యాధి కన్నా త్వరగా యువతను చుట్టుముట్టింది. వారిలో భయాందోళనలు, నిరాశ, నిస్పృహలను పెంచింది. రాష్ట్రం కోరిన రుణం ఇవ్వడానికి ప్రతి సంవత్సరం ఉద్యోగుల సంఖ్యను 1.9 శాతం తగ్గించాలని షరతు. దీనితో ఉద్యోగం చేస్తున్న వారిక్కూడా భయాందోళనలు ఏర్పడ్డాయి. గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లకు ప్రొక్లెయినర్లను విరివిగా

వాడటం వల్ల కూలిపనులు చేసి బతికేవారికి ఉపాధి కరువైంది. పెరిగిన కాలేజీల నుంచి ప్రతి సంవత్సరం పట్టభద్రులుగా బయటికొస్తున్న వేలాది విద్యార్థులకు ఉద్యోగాలు దొరికే అవకాశం కనుచూపు మేరలో కనిపించటం లేదు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజీల్లో నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకుని వాటిచుట్టూ తిరగడమే తప్ప ఉద్యోగాలు అందరికీ దొరికిన జాడే లేదు. ప్రస్తుతం 30 లక్షల మంది పేర్లు నమోదై ఉన్నాయి. గ్రామాల్లో నిరుద్యోగులు, ఉపాధి లభించనివారు పట్టణాలకు వచ్చి రిజిస్టర్ చేయించుకొనే వుంటే ఇంకా అంతమంది నిరుద్యోగులుంటారు. రిటైరైన వారి స్థానంలో కొత్తవారిని నియమించటం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను మూసేస్తున్నారు. లేదా ప్రైవేటురంగానికి అమ్మేస్తూ, వాళ్లు మొట్టమొదట చేసేపని కార్మికులను తగ్గించడమే. ఆ మధ్య రైల్వేలో గ్యాంగ్‌మెన్ల పనులకు ప్రకటన ఇస్తే లక్షలమంది దరఖాస్తులు పెట్టుకున్నారు. అలా పెట్టుకున్న వారిలో గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు ఉండడం నిరుద్యోగ తీవ్రతకు అద్దంపడుతోంది. 80వ దశకంతో పోలిస్తే 90వ దశకంలో, ముఖ్యంగా సంస్కరణలు ప్రవేశపెట్టిన నాటి నుంచి ఉద్యోగావకాశాలు సన్నగిల్లాయి. ఈ నిరుధ్యోగులంతా చాలరన్నట్లు వందల ఇంజనీరింగ్, మెడికల్, డెంటల్ కాలేజీలకు అనుమతి ఇవ్వటంతో వేలమంది ప్రతి సంవత్సరం వీధుల్లోకి వస్తున్నారు. వారికి ఉద్యోగాలేవి? మహబూబ్‌నగర్ జిల్లానుంచి బస్సుల నిండా జనం పనికోసం. భుక్తికోసం ముంబై నగరానికి తరలిపోతుంటారు. 1996లో ప్రతీ 26మందికి ఒకరికి, ఉద్యోగం లభిస్తే 2000 సంవత్సరంలో 18 మందిలో ఒకరికి, 2001లో ప్రతి నూరుమందికి ఒక్కరికే ఉద్యోగం లభించిందని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేసిన ఒక అధ్యయనంలో వెల్లడైంది. ఇవన్నీ కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఉద్యోగం లేకపోతే యువత పెడదారిపట్టి, శాంతిభద్రతల సమస్యకు కారణం అవుతున్నారు. కాగా యువత, నిరుద్యోగులు ఈ కష్టాలను కల్పించిన ప్రభుత్వాన్ని దించేయక తప్పలేదు.

భారతదేశం ధనవంతమైందే కాని భారతీయులు కడు పేదవారు అని బ్రిటిష్ పాలకులు అంటుండేవారు. దేశంలో సహజ వనరులను, మానవశక్తిని ఉపయోగించుకొనే దిశగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగాయి కాని, అభివృద్ధి ఫలితాలు పూర్తిగా ప్రజలకు చేరటం లేదు. రూపాయికి 15 పైసలే లబ్ధిదారులకు దక్కుతోందని స్వర్గీయ రాజీవ్‌గాంధీ అంగీకరించారు. ప్రపంచ బ్యాంకు రుణసహాయంతో మన గ్రామాల్లో పాఠశాల భవనాలు నిర్మించారు కాని తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు పాఠశాలకు రావటంలేదు. అలాగే ఆసుపత్రి భవనాలు కూడా నిర్మించారు. కాని డాక్టరుండడు, ఉంటే మందులుండవు, మందులున్నా యూజర్ ఛార్జీలు రోగులను రాకుండా చేస్తున్నాయి. రహదారులు నిర్మించారు. కాని అమ్ముకోవడానికి మిగులు ధాన్యాలు ఎవరి వద్ద ఉంటాయో, వారికి ఆ రహదారులు లాభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జరిగిన అభివృద్ధి బొట్టుబొట్టుగా పేదలకు చేరుతుంటే తమ బతుకులు ఎపుడు బాగుపడేను? అని వారు ప్రశ్నించుకుంటున్నారు. అందుకనే మరో ప్రభుత్వాన్ని ఎన్నుకొంటే బాగుపడతామేమోనని వారు ఆశతో ఓటు వేశారు.

> 57వేల కోట్ల రుణభారంతో రాష్ట్ర ఆర్థికపరిస్థితి నడ్డివిరిగి పడిఉన్న పరిస్థితిలో, అంతమేరకు నిధులు ఎలా సమకూర్చుకోవాలి అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. ఇంతవరకూ ప్రపంచ బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని రావటం, ఆ రుణానికి షరతులు విధించడం, ఆ రుణం మీద వడ్డీలు చెల్లించటం, తీసుకొని వచ్చిన రుణంలో సింహభాగం తిరిగి అసలు, వడ్డీలు చెల్లించడానికే సరిపోతుండటం చాలా వివాదాస్పద విషయంగా మారింది. ఈ నేపథ్యంలో నూతనంగా ఎన్నికైన ప్రభుత్వ నేత రుణం చేయటం అవసరమే అయినా ఆ రుణ సేకరణకు షరతులతో కూడిన రుణాన్ని తీసుకోబోనని నూతన ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయం.

హద్దూపద్దూ లేకుండా బెల్ట్‌షాపులు తెరిచి, మహిళల ఆగ్రహాన్ని చవిచూసింది ప్రభుత్వం. డ్వాక్రా పథకం కింద పదోపరకో సంపాదిస్తే భర్తవచ్చి ఆ కాసిని డబ్బుల్ని తాగటానికి లాక్కుపోతున్నాడు. అయినా ఎంతో ప్రచారం డ్వాక్రా పథకానికి లభించినా, రాష్ట్రంలో ఉన్న మహిళల్లో ప్రతి ఆరుగురిలో ఒక్కరే ఆ పథకంలో సభ్యులుగా ఉన్నారు. మిగతా వారికి ప్రభుత్వం ఇచ్చింది ప్రచారం మాత్రమే. మహిళలంటే డ్వాక్రా మహిళలేనన్న అభిప్రాయంతో ప్రభుత్వం ప్రవర్తించింది.

పెట్టుబడులతు లేని వ్యవసాయం :

నూటికి 69శాతం మంది గ్రామాల్లో, ప్రధానంగా వ్యవసాయం మీద జీవిస్తున్నారు. అటువంటి వ్యవసాయానికి ప్రభుత్వ పెట్టుబడులు తగ్గుతున్నాయని దశాబ్ద కాలానికి పైగా వ్యవసాయ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూ వచ్చారు. విత్తనాలు, నీరు, ఎరువులు, పురుగుమందులు, రుణసౌకర్యం, మార్కెటింగ్, ధర వ్యవసాయ రంగంలో ప్రధానమైన విషయాలు. వీటిలో ఏ ఒక్క విషయంలోనూ తమకు మేలు కలిగిందని చెప్పే రైతు ఒక్కడూ లేడు. ముఖ్యంగా రుణసౌకర్యం విషయంలో వ్యవస్థాగత రుణసౌకర్యం పూర్తిగా లభించకపోవటం వల్ల 80 శాతం వ్యవసాయదారులు వడ్డీ వ్యాపారస్తుల మీద, వ్యవసాయావసరాలను అమ్మే దుకాణదారుల మీద ఆధారపడటం ఎక్కువ వడ్డీకి రుణాలు తెచ్చుకోవటం అనివార్యమైంది. పంటసరిగ్గా పండకో, గిట్టుబాటు ధర లభించకో, తదితర కారణాల వల్ల రుణాలు సకాలంలో చెల్లించలేక, కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతోంది. ఈ విషయంలో మన రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉండటం దురదృష్టకరం. ఇది నేపథ్యమైతే గత మూడు నాలుగు సంవత్సరాలుగా వర్షాభావ పరిస్థితులు మూలిగే నక్కమీద తాటిపండు పడినట్లయింది. వ్యవసాయం వైఫల్యం చెందితే దాని ప్రభావం మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థ మీద పడుతుంది. పారిశ్రామికోత్పత్తిని 40 శాతం ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. వ్యవసాయోత్పత్తి పదిశాతం తగ్గితే పారిశ్రామికాభివృద్ధి కనీసం 2.3 శాతం తగ్గుతుంది. ఇది రైతు బతుకును తుంచివేయటమే. ఈ కష్టాలు భరించలేక రైతాంగం తమ తీవ్ర నిరసనను ఓటు ద్వారా ప్రకటించింది. విద్యారంగంలో 72 శాతం మంది అక్షరాస్యులను చేసినట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. వచ్చే సంవత్సరం ఆఖరుకు నూటికి 95 మందికి అక్షరాస్యత సాధిస్తామని ప్రభుత్వం బల్లగుద్ది చెబుతోంది. విద్య, వైద్యం, భూసంస్కరణలు ఈ మూడు, ఏ దేశం అభివృద్ధి సాధించాలన్నా అత్యవసరమైనవని, తూర్పు ఆసియా దేశాలు అభివృద్ధిని సాధించాయంటే వీటిని సాధించటం వల్లనేనని నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన పది సంవత్సరాల్లో దేశమంతటా ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య సాధించాలని ఆదేశించినా, అర్ధ శతాబ్దం దాటింది కాని, ఇంకా మనం లెఫ్ట్, రైట్ కొడుతూనే ఉన్నాం. నూరుమంది పిల్లలు ఒకటవ క్లాసులో చేరితే 11వ క్లాసు పాసయ్యే నాటికి 28 మంది మాత్రమే పై చదువులకు పోతున్నారు.

ాలందరికీ ఇవ్వలేం, ఉపాధి కల్పిస్తాం అని ప్రభుత్వం అంటోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే, ఉపాధి పథకాల లక్ష్యాలు ుకోలేకపోతున్నాయి. అదీకాక విద్య చాలా ఖరీదైపోయింది. కరణతో ఫీజులు పెరిగిపోయాయి. ఉన్నతవిద్య ఇంకా ఖరీదైపోయి ్రులకు భారమైపోతుంది. ఒకటో క్లాసులో చేరడానికి కూడా పిల్లలకు ర్వ్యాలు. ప్రాథమిక పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉంది. ాక్టు టీచర్లు. నెలలు గడిచినా జీతాలు రావు. చదువుకొంటే ఉద్యోగం దా అని ప్రశ్న వేసుకొంటే జవాబు లభ్యం కావటం లేదు.

్యానికి అనారోగ్యం :

అనారోగ్యానికి ప్రధాన కారణాల్లో పరిశుభ్రమైన తాగునీరు రకపోవడమేననేది అందరికీ తెలిసిన విషయమే. దేశంలో ఐదుకోట్ల ాకే కుళాయి నీరు అందుబాటులో ఉంది. అంటే 37 శాతం గృహాలకే ుంచినీటి సరఫరా ఉందని 2001 జనాభా లెక్కలు చెబుతున్నాయి. నీటి సరఫరా ఛార్జీలు పెరుగుతున్నాయి. ఈ నీటిసరఫరాను కరిస్తే, ప్రైవేటు రంగానికి లాభాలు సంపాదించడమే ప్రధానం ఛార్జీలు ఇంకా పెరుగుతాయి. తిండిగింజలు కొనుక్కోవడానికే లేనపుడు మంచినీటి కోసం ఎక్కడ నుంచి తెస్తారు? వైద్యం ంలో రెండు ప్రధాన ప్రమాణాలుంటాయి. ఒకటి మరణాలు తగ్గటం, జీవితకాలం పెరగటం. ఈ రెండు విషయాల్లో గత 50 సంవత్సరాల్లో యమైన ప్రగతినే సాధించాం కాని మనిషి పేదరికం అతని ఆయుః ణాన్ని నిర్దేశిస్తుంది. ఒకవేళ తిండిగింజలు లభించినా, దాని ాహార విలువలు కూడా పరిగణనలోకి తీసుకోవాలి. వెలుగు పథకం ్యాన చేసిన సర్వేలో నూటికి 55మంది పేదరికపు రేఖకింద ున్నారు. వీరికి రోగం వస్తే, మందులకోసం డబ్బెక్కడి నుంచి తెస్తారు? ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సంఖ్య 1300-1400 మధ్య ిపోయింది. ఇతర దక్షిణాది రాష్ట్రాల్లోకన్నా మన రాష్ట్రంలో తక్కువ లున్నాయి. ఆరోగ్య రంగానికి ఒక శాతంగా కేటాయిస్తున్న నిధులను శాతానికి పెంచాలని రాష్ట్రాల వైద్యశాఖామాత్యులు నిర్ణయించగా నాలుకకు మందేస్తే ఉన్న నాలుక కూడా ఊడిపోయినట్లు. అలా ించిన తరువాత కేటాయింపు 0.9 శాతానికి పడిపోయింది. ్రుల్లో రోగుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. ాలకు వైద్యసేవలందించటం మీద దృష్టి కేంద్రీకరించాల్సి ఉండగా ్వం దృష్టి అంతా పట్టణాల్లో, నగరాల్లో అయిదు నక్షత్రాల ఆసుపత్రుల అందులోనూ వాటిని ప్రైవేటు రంగంలో స్థాపించడం మీదనే కరిస్తుంది. రోగం, రొస్టు లేకుండా ఎంతమంది ఉన్నారో ాభివృద్ధి నివేదిక కోసం సర్వే జరుపగా 45శాతం పురుషులు, 41 స్త్రీలు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని, 22 శాతం పురుషులు ాతం స్త్రీలు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నారని తేలింది. ప్రసవ ుంలో ప్రభుత్వ డాక్టర్ సేవలు కేవలం 9.3 శాతం మందికే ువుతున్నాయి. ఇది కూడా ప్రభుత్వ వ్యతిరేక ఓటుకు మరొక కారణం.

ార కేంద్రీకరణ :

గుడ్ గవర్నెన్స్‌కు అధికార వికేంద్రీకరణ పునాదిరాయిలాంటిది. ిదాకా అధికారంలో ఉన్న ప్రభుత్వానికి కాగితం మీదేకాని ఆచరణలో ్రీకరణ మీద విశ్వాసం లేదు. ఇందుకు రాజ్యాంగాన్ని కూడా ఖాతరు ేదు. 29 అధికారాలు ఈ పంచాయతీలకు దఖలుపరచాల్సి ఉండగా, 16 రకాల అధికారాలు బదలాయించడానికి రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన పది సంవత్సరాలు పట్టింది. అధికారాలను బదలాయించారు కాని, ఆ అధికారాలను అమలులోకి తీసుకొని రావడానికి అవసరమైన ఉద్యోగులను గాని, నిధులను గాని బదలాయించకపోతే, ఆ సేవలు ప్రజలకు అందే అవకాశం లేదు. గుడ్ గవర్నెన్స్ కాగితం మీదే వుండిపోయింది. రాష్ట్రవ్యాపితంగా 22వేల పంచాయతీల్లో ఉన్న లక్షలమంది ఎన్నికైన సభ్యులు ప్రజల నిరసనకు గురయ్యారు. మార్పు కోరారు. కర్షుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్లు రాష్ట్రంలో ప్రజలు ఇచ్చిన తీర్పు వెనుక ఇలా అనేక కారణాలున్నాయి. సరే, నూతన ప్రభుత్వం అధికారంలో వచ్చింది. ఇన్ని అపరిష్కృత సమస్యలను ఏ ప్రభుత్వమైనా అయిదు సంవత్సరాల్లో పరిష్కరించలేదనటం నిర్వివాదం. కాని ప్రాధాన్యతలు నిర్ణయించి, ఒక పథకం ప్రకారం పరిష్కరించాల్సి ఉంటుంది. ఎన్నికైన పార్టీకి కొన్ని విధానాలుంటాయి. ఆ విధానాల పరిమితుల్లోనే పరిష్కారానికి ప్రయత్నిస్తుంది.

మొట్టమొదటిగా ప్రభుత్వం దృష్టి గ్రామాలవైపు మరలాలి. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లోని గ్రామాలపై కేంద్రీకరించాలి. గ్రామాల్లో నివసించే ప్రతి కుటుంబం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వ్యవసాయం మీదే ఆధారపడి ఉంటుంది. వ్యవసాయం మళ్ళీ సాగునీటి సదుపాయ కల్పన మీద ఆధారపడి ఉంటుంది. ఆ నీటి సదుపాయం ఏర్పాటు చేయాలంటే వేలకోట్ల నిధులు అవసరమవుతాయి. 57వేల కోట్ల రుణభారంతో రాష్ట్ర ఆర్థికపరిస్థితి నడ్డి విరిగి పడిఉన్న పరిస్థితిలో, అంతమేరకు నిధులు ఎలా సమకూర్చుకోవాలి అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. ఇంతవరకూ ప్రపంచ బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని రావటం, ఆ రుణానికి షరతులు విధించడం, ఆ రుణం మీద వడ్డీలు చెల్లించటం, తీసుకొని వచ్చిన రుణంలో సింహభాగం తిరిగి అసలు, వడ్డీలు చెల్లించడానికే సరిపోతుండటం చాలా వివాదాస్పద విషయంగా మారింది. ఈ నేపథ్యంలో నూతనంగా ఎన్నికైన ప్రభుత్వ నేత రుణం చేయటం అవసరమే అయినా ఆ రుణ సేకరకణకు షరతులతో కూడిన రుణాన్ని తీసుకోబోనని నూతన ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయం. దేశంలో వడ్డీ రేట్లు తగ్గిన పరిస్థితుల్లో దేశీయ ఆర్థిక సహాయ సంస్థలు, బ్యాంకులు, నాబార్డ్‌లాంటి సంస్థల నుంచి రుణసేకరణ చేస్తానని కేంద్రం నుంచి అదనపు నిధులు సేకరించడానికి కృషిచేస్తామని నూతన ప్రభుత్వ నేత ప్రకటించటం కూడా హర్షనీయం. గత కొద్దిదినాల్లోనే ఎన్నికల తరుణంలో చేసిన హామీలను అమలుపరచడానికి సత్వరచర్యలు చేపట్టింది. ఉచిత విద్యుత్, 1100 కోట్ల బకాయిల రద్దు వాగ్దానాల అమలు పత్రాలపై సంతకాలు చేశారు. డ్వాక్రా గ్రూపులకు మూడుశాతం వడ్డీ రేటుకు రుణాలిస్తానని, వృద్ధాప్యపు పెన్షన్ మొత్తాన్ని రు. 75 నుంచి రు. 225కు పెంచుతానని, పెండింగ్ ప్రాజెక్టులను మూడు నుంచి అయిదు సంవత్సరాల్లో పూర్తిచేస్తామని, ప్రభుత్వ యంత్రాంగంలో ఖాళీలను భర్తీ చేస్తానని చేసిన వాగ్దానాలను తెల్లవారేసరికి అమలు చేస్తామని వారు చెప్పలేదు, ఆవిధంగా ప్రజలు ఆశించరు కాని, చేసిన వాగ్దానాలను అమలుపరిచే చర్యలకు శ్రీకారం చుట్టడం ప్రజల్లో ప్రభుత్వ విశ్వసనీయత పట్ల నమ్మకం ఏర్పడుతుంది. తిరుగులేని మెజారిటీ వుంది కాబట్టి సుస్థిరత్వానికి ఢోకాలేదు. అయితే విశ్వసనీయ పెరగటం అనేది ప్రభుత్వ ప్రకటనల మీద కాదు, వాగ్దానాల మీద కాదు, చెప్పింది చేయటం పైన ఆధారపడి ఉంటుంది. ○

ప్రపంచ బ్యాంకుబంధం ప్రజాఉద్యమంతో విడగొట్టాలి

- బి.వి.రాఘవులు
కార్యదర్శి, రాష్ట్ర కమిటి, సి.పి.ఐ.(ఎం)

తెలుగుదేశం, బిజెపి కూటమి అటు పార్లమెంటు, ఇటు శాసనసభకు జరిగిన ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయింది. ప్రతిపక్షాలు ఘన విజయం సాధించాయి. రాష్ట్రంలో తెలుగుదేశం దుష్టపాలనకు, తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పు ఇది. ఈ తీర్పు ప్రాధాన్యతను తగ్గించేందుకు చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం నాయకులు కుంటిసాకులను ఆశ్రయిస్తున్నారు. తెలుగుదేశం హయాంలో సంస్కరణలు అమలు జరపడాన్ని ఇప్పటికీ సమర్థించుకుంటున్నారు. తాము చేసిందంతా రైటే అని పార్టీలో సమన్వయలోపం, ప్రతిపక్షాల దుష్ప్రచారం, చేసింది చెప్పుకోలేకపోవడం వంటివి కారణాలుగా చూపించి తమ దుష్పరిపాలనను ప్రపంచ బ్యాంకుకు దాసోహాన్ని కప్పిపెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఆత్మపరిశీలన లేకుండా తెలుగుదేశం నాయకత్వం ఇలాగే కొనసాగితే ఎవరూ రక్షించలేరు. దేశ వ్యాపితంగా వివిధ రాష్ట్రాల్లో వచ్చిన ఫలితాలు చూసినా సరళీకృత సంస్కరణల అమలు పట్ల ప్రజలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని స్పష్టమవుతుంది. 2004 ఎన్నికల నుంచి నిజాయితీగా పాఠం నేర్చుకుంటే ప్రపంచ బ్యాంకు సంస్కరణలను గుండుగుతాగా దిగమింగకుండా పార్టీలు తమ ఆలోచనలను మార్చుకోడానికి సిద్ధం కావాలి.

టిఆర్ఎస్ బాధ్యతతో వ్యవహరించి వుంటే తెలుగుదేశం-బిజెపిల పరాజయం ఇంకా ఘోరంగా వుండేది. కొన్ని చోట్ల టిడిపి అభ్యర్థులు గెలుపొందడానికి టిఆర్ఎస్ చేసిన గందరగోళమే కారణమైంది. గత శాసనసభలో టిఆర్ఎస్ ప్రాతినిధ్యం వహించిన 2 స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగుదేశం గెలిచిన స్థానాల్లో ఎక్కువ భాగం టిఆర్ఎస్ మీద గెలిచినవే.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అనే వ్యత్యాసం లేకుండా అన్ని నియోజక వర్గాల్లో టిడిపి-బిజెపిలు ఓడిపోయాయి. ఉచిత విద్యుత్ నినాదం ప్రభావం తక్కువగా వుండే డెల్టా ప్రాంతాల్లో కూడా టిడిపి-బిజెపిలు మట్టికరిచాయి. టిఆర్ఎస్ బూచిని చూపి ఆంధ్ర ప్రాంతంలో రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు పెద్దగా పట్టించుకోలేదు. డ్వాక్రా గ్రూపులను ప్రోత్సహించడం ద్వారా మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇచ్చినందున మహిళల్లో ఎక్కువ భాగం తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తారని ప్రచారం చేశారు. మహిళ అభ్యర్థులను టిడిపియే ఎక్కువ నిలబెట్టింది. ప్రచారంలో ఈ అంశాలను చూపి మహిళలు తమకు ఓటు వేయాలని తెలుగుదేశం నాయకత్వం ప్రచారం చేసింది. అయినా మహిళల్లో కూడా ఎక్కువ మంది టిడిపికి వ్యతిరేకంగానే ఓటు వేశారు. తెలుగుదేశం కన్నా కాంగ్రెస్‌కు 12 శాతం అదనంగా మహిళల్లో ఓట్లు వచ్చాయి. పురుషుల్లో 7 శాతం వచ్చాయి. దీన్నిబట్టి ప్రజల్లో వ్యతిరేకత ఎంత తీవ్రంగా ఉందో విదితం అవుతుంది. ఇదే పరిస్థితి యువకుల్లో, వెనుకబడిన కులాల్లో ఉంది. దళితుల్లో ప్రధాన ఉపకులమైన మాదిగలు రిజర్వేషన్‌లలో వర్గీకరణ విధానాన్ని అమలు చేసినందుకు గాను టిడిపికి ఓటు వేస్తారని భావించారు. కానీ ఈ తరగతిలో కూడా 70 శాతానికి పైగా ప్రతిపక్షాల వైపుకే మొగ్గారు. మైనార్టీల్లో గత కన్నా 10 శాతం ఓట్లు టిడిపి కోల్పోయింది. అన్ని సామాజిక తరగతులను టి.డి.పి. ఏదో మేరకు బలాన్ని పోగొట్టుకున్నది.

తెలుగుదేశం ప్రభుత్వం వ్యవసాయాన్ని, నీటిపారుదల రంగాన్ని బాగా నిర్లక్ష్యం చేసిందనే భావం గ్రామ ప్రాంతాలలో వచ్చిన ఫలితాల్లో వెల్లడైంది. పేదలకు అనేక ప్రలోభాలు పెట్టినప్పటికీ వారు టిడిపి-బిజెపిని వ్యతిరేకించారు. తెలుగుదేశం ప్రభుత్వం ధనవంతుల ప్రభుత్వమని పేదలు భావించారు. అందువల్లనే ఎన్నికల ముందు కోటి యాభై లక్షల మందికి ప్రయోజనం చేకూర్చే పథకాలను ప్రకటించినప్పటికీ పేద ప్రజలపై పెద్ద ప్రభావం చూపలేకపోయాయి. తెలుగుదేశం ప్రభుత్వంపై ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు తమ ఆగ్రహాన్ని అసంతృప్తిని ఎన్నికల్లో కసితీరా వ్యక్తం చేశారు.

చంద్రబాబు అద్భుతాలు చేసైనా గెలుపు సాధించి పెడతాడని తెలుగుదేశం కార్యకర్తలు ఫలితాలు వెలువడే దాకా నమ్మకంతో ఉన్నారు. పోలింగ్ ముందు అద్భుతాలు జరుగుతాయని సాక్షాత్తు చంద్రబాబు ప్రకటించాడు. అద్భుతాలు అంటే మరేమో కాదు డబ్బు, మద్యం, కొనుగోలు, కానుకలు, రిగ్గింగ్ వగైరా.... వీటిని పుష్కలంగా తెలుగుదేశం ప్రయోగించింది. అయినా ఫలితం లేకపోయింది. తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో పెల్లుబుకిన ఆగ్రహం ముందు ఇవన్నీ కొట్టుకుపోయాయి. తెలుగుదేశం పార్టీకి వున్న సంప్రదాయ ఓటింగ్‌ను నిలబెట్టుకోవడానికే ఈ అద్భుతాలన్నీ ఉపయోగపడ్డాయి. లేకపోతే ఓటమి ఇంకా తీవ్రంగా వుండేది.

ప్రతిపక్షాల మధ్య సీట్ల సర్దుబాటు జరగడం ప్రభుత్వం మీద వున్న అసంతృప్తిని ఒక వెల్లువలా మారి తెలుగుదేశం, బిజెపి కూటమిని తుడిచి పెట్టింది. 1999 ఎన్నికల్లో ప్రతిపక్షాల మధ్య ఓట్లు చీలడానికి తెలుగుదేశం గెలుపునకు కారణమైనందున ఈసారి ఓట్ల చీలికను నివారించేందుకు మార్క్సిస్టు పార్టీ మొదటి నుండి గట్టి కృషి చేసింది. కాంగ్రెస్, టి.ఆర్.ఎస్., వామపక్షాల మధ్య అనేక మౌలిక విషయాల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. కాంగ్రెస్ ఆర్థిక విధానాలను మార్క్సిస్టు పార్టీ పూర్తిగా విభేదిస్తున్నది. రాష్ట్రాన్ని విభజించాలన్న టిఆర్ఎస్ అభిప్రాయాన్ని సిపిఎం ఏకీభవించడం లేదు. అయినప్పటికీ ఈ పార్టీలతో రాజకీయ పొత్తును తిరస్కరిస్తూనే పోటీలు నివారించడం ఓట్లు చీలకుండా చూసే

ప్రయత్నం చేసింది. ఇతర పక్షాల్లో అనేక ఊగిసలాటలు, సమస్యలు వచ్చినప్పటికీ అంతిమంగా పాక్షికంగానైనా సీట్ల సర్దుబాట్లు జరిగాయి. ఈ సర్దుబాటు టిడిపిని ఓడించగలమనే విశ్వాసాన్ని ప్రజలకు కలిగించింది. పాలకపార్టీ ఎన్ని ఎత్తులు వేసినా, ఎన్ని జిత్తులు ప్రయోగించినా ప్రయోజనం లేకపోయింది.

వందిమాగధులు కొందరు తెలుగుదేశం ఓటమితో ఆ ప్రభుత్వ దుష్పరిపాలన, తప్పుడు విధానాలను తగ్గించి చూపడం కోసం నానా తంటాలు పడుతున్నారు. ఉచిత విద్యుత్ వాగ్దానం, పీపుల్స్ వార్ భయం, తెలంగాణా రాష్ట్ర సెంటిమెంట్ వల్ల ప్రజలు ప్రభావితమయ్యారు తప్ప తెలుగుదేశంపై వ్యతిరేకతతో కాదని వ్యాఖ్యానాలు చేస్తున్నారు. ఉచిత విద్యుత్ వాగ్దానం ప్రభావం తక్కువగా వుండే డెల్టా ప్రాంతంలో కూడా టి.డి.పి.-బి.జె.పి.లు మట్టికరిచాయి. నక్సల్స్ ప్రభావం లేని ప్రాంతాల్లోను ప్రతిపక్షాలు అఖండ విజయం సాధించాయి. ప్రత్యేక రాష్ట్ర సెంటిమెంటున్న తెలంగాణాలోనే కాక మొత్తం రాష్ట్ర వ్యాపితంగా అన్ని ప్రాంతాల్లోను తెలుగుదేశం-బిజెపి కూటమి తుడిచిపెట్టుకుపోయింది. అంశాలను పరిశీలిస్తే తెలుగుదేశం ఓటమి ప్రభుత్వ విధానాలపై ప్రజలిచ్చిన తీర్పు అని స్పష్టమవుతుంది. మిగిలిన అంశాలన్నీ ఓటమి తీవ్రతను పెంచడానికి మాత్రమే తోడ్పడ్డాయి.

1999లో తెలుగుదేశంకు 43.7 శాతం ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో 37.6 శాతానికి పడిపోయింది. అంటే 6.81 శాతం తగ్గింది. బి.జె.పి. 1999లో 3.6 శాతం ఓట్లతో 12 సీట్లు పొందింది. ఇప్పుడు 2.63 శాతం ఓట్లతో కేవలం 2 స్థానాలు మాత్రమే గెలుచుకున్నది.

> **టిడిపి-బిజెపి సీట్ల సంఖ్య రీత్యా తుడిచిపెట్టుకుపోయిందని అనిపించినప్పటికీ ఇప్పటికి 40% ఓట్లతో బలమైన శక్తిగానే ఉన్నదనే విషయం మరచిపోరాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజానుకూలంగా పరిపాలన చేయకపోతే ఈ శక్తులు మళ్ళీ పుంజుకునే ప్రమాదం ఉంది. ఇది దేశానికి, రాష్ట్రానికి కూడా చేటు.**

కాంగ్రెస్ 1999లో 40.61 శాతం ఓట్లతో 91 స్థానాలు పొందింది. ఇప్పుడు 38.24 శాతం ఓట్లతో 180 స్థానాలు గెలుచుకుంది. సీట్ల సర్దుబాటు మూలంగానే ఇంత భారీ విజయం దానికి దక్కింది. టిఆర్ఎస్ 6.63 శాతం ఓట్లతో 42 స్థానాల్లో పోటీచేసి 26 స్థానాల్లో గెలిచింది. 1999 సిపిఎం 1.7 శాతం ఓట్లు తెచ్చుకుని 2 స్థానాలు గెలుచుకుంది. ఇప్పుడు 1.97 శాతం ఓట్లతో 9 స్థానాల్లో విజయం సాధించింది. సి.పి.ఐ. 1999లో 1.62 శాతం ఓట్లు వచ్చినా ఒక్క స్థానం కూడా దక్కించుకోలేకపోయింది. ఇప్పుడు 1.53 శాతం ఓట్లతో 6 స్థానాల్లో గెలుపొందింది.

గత ఎన్నికల్లో టిడిపి-బిజెపిల కూటమి 47.54 శాతం ఓట్లు సాధించింది. ఇప్పుడు 39.69 శాతానికి ఓట్లు పడిపోయాయి. 1999లో పొత్తులు తెలుగుదేశంకు లాభించాయి. ఇప్పుడదే పొత్తు వికటించి టిడిపి-బిజెపిలను మట్టికరిపించాయి. 'దేశం వెలిగిపోతోంది' అంతా బాగుంది అన్న నినాదాలతో ఎంత ప్రచారార్భాటం చేసినా ప్రజలు నమ్మలేదు. వాజ్‌పేయి ఇమేజ్ రక్షిస్తుందేమోననుకున్న ఆశలు అడియాలయ్యాయి. గతంలో అద్వానీ రథయాత్రలు ఓట్లు కురిపిస్తే ఈ ఎన్నికల్లో నిర్వహించిన 'భారత్ ఉదయ్ యాత్ర' బిజెపి ఉద్వాసన యాత్రగా పరిణామం చెందింది. కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదిన చందంగా చంద్రబాబు బిజెపిని పట్టుకుని బయటపడాలని చేసిన ప్రయత్నం వికటించింది.

1999 ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్షాలు, వేర్వేరుగా పోటీ చేశాయి. టిఆర్ఎస్ అప్పటికింకా పుట్టలేదు. 1999 ఎన్నికల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్, వామపక్షాల ఓట్లు చీలకుండా సర్దుబాట్లు చేసుకుని కాంగ్రెస్ టిఆర్ఎస్ పొత్తు పెట్టుకుని ఒప్పందం కుదుర్చుకుంది. సీట్ల సర్దుబాటు వల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమైనా మొత్తం మీద ఓట్లు చీలకుండా నివారించడంలో ప్రతిపక్షాలు ఈసారి జయప్రదమయ్యాయి. 1999లో కాంగ్రెస్, వామపక్షాలకు విడివిడిగా వచ్చిన ఓట్లు కలిపితే 43.93 శాతం. ఇప్పుడు టిఆర్ఎస్‌ను కలుపుకుని అన్నిటికీ వచ్చిన ఓట్లు 48.27 శాతం. ఈ రకంగా సీట్ల సర్దుబాటు వల్ల గతంలో వచ్చిన ఓట్లకు అదనంగా ఓట్లు రావడానికి తోడ్పడింది. టి.ఆర్.ఎస్ మొదటి నుండి అసమంజసంగానే వ్యవహరిస్తూ వచ్చింది. సీట్ల సర్దుబాబు ప్రక్రియకు రకరకాల ఆటంకాలు కల్పిస్తూ వచ్చింది. విమర్శలను ప్రధానంగా ప్రతిపక్షాలపై ఎక్కుపెట్టి శల్యసారథ్యం నిర్వహించింది. సీట్ల సర్దుబాటులో కూడా తప్పుడు పద్ధతుల్లో వ్యవహరించి గందరగోళానికి, అనైక్యతకు కారణమైంది. కమ్యూనిస్టులపై విద్వేషం రెచ్చగొడుతూ తెలుగుదేశంను ఓడించడం కన్నా కమ్యూనిస్టుల్ని మట్టికరిపించడమే తన లక్ష్యమని ప్రకటించింది. సిపిఎం-సిపిఐ. పోటీ చేసిన అన్ని స్థానాలపై అభ్యర్థులను నిలబెట్టి కమ్యూనిస్టుల్ని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకుంది. టిఆర్ఎస్ తప్పుడు వైఖరిని ప్రజలు తిరస్కరించి విజ్ఞతతో వ్యవహరించారు. వామపక్ష అభ్యర్థుల్ని గెలిపించారు.

టిఆర్ఎస్ బాధ్యతతో వ్యవహరించి వుంటే తెలుగుదేశం-బిజెపిల పరాజయం ఇంకా ఘోరంగా వుండేది. కొన్ని చోట్ల టిడిపి అభ్యర్థులు గెలుపొందడానికి టిఆర్ఎస్ చేసిన గందరగోళమే కారణమైంది. గత శాసనసభలో టిఆర్ఎస్ ప్రాతినిధ్యం వహించిన 2 స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగుదేశం గెలిచిన స్థానాల్లో ఎక్కువ భాగం టిఆర్ఎస్ మీద గెలిచినవే. టిఆర్ఎస్ కమ్యూనిస్టు వ్యతిరేక ధోరణికి ప్రతిగా వామపక్షాలు కక్షతో వ్యవహరించి వుంటే అది గెలిచిన 26 స్థానాల్లో పదింటిలో ఓటమి పాలయ్యేది.

ఈ ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ సీటులో జరిగిన బహుముఖ పోటీ కూడా అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ స్థానంపై సిపిఐ-సిపిఎం మధ్య చాలాకాలం నుండి వివాదం కొనసాగుతున్నది. ఖమ్మంలో సిపిఎం విజయం వామపక్ష శ్రేయోభిలాషులకున్న ఆవేదనను తొలగించడానికి, సమస్య శాశ్వతంగా పరిష్కారం కావడానికి తోడ్పడుతుందని ఆశిద్దాం. వామపక్ష ఐక్యతను పటిష్టం చేయడం, రాజకీయంగా బలపడడం తక్షణ

అవసరం. పార్లమెంట్‌లో ఒక స్థితిగా వామపక్షాలు ఆవిర్భవించడం రాష్ట్రంలో టిడిపి-బిజెపి కూటమి ఓడిపోవడానికి అనువైన పరిస్థితులను సృష్టించడంలో వామపక్షాలు నిర్వహించిన పాత్ర మూలంగా వాటి ప్రతిష్ట ఇనుమడించింది. వామపక్షాల స్వాతంత్ర్య వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకొని ప్రత్యామ్నాయ శక్తిని రూపొందించేందుకు కృషి చేయాలి.

ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీని కాంగ్రెస్ సొంతంగానే పొందింది. నిరాఘాటంగా చేసిన వాగ్దానాలను అమలు జరపడానికి కొత్త కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎటువంటి ఆటంకాలు లేవు. కావల్సిందంతా చేసిన వాగ్దానాలను అమలు జరిపే చిత్తశుద్ధి, నిజాయితీ పట్టుదలే. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన రోజునే శ్రీ రాజశేఖరరెడ్డిగారు ఉచిత విద్యుత్ ఉత్తర్వుపై సంతకం చేశారు. ఇది శుభారంభం. వాగ్దానాలను అమలు జరిపే ఈ ఒరవడి ముందుకు కొనసాగితే ప్రజలు సంతోషిస్తారు. ప్రభుత్వ విధాన ప్రకటనగా భావించే గవర్నర్ ప్రసంగాన్ని చూస్తే నిరాశ కలుగుతుంది. గత తెలుగుదేశం ప్రభుత్వ ఆలోచనతో పూర్తిగా తెగతెంపులు చేసుకున్నట్లు కనిపించడం లేదు. ప్రపంచ బ్యాంకు ప్రస్తావన లేకుండా, సంస్కరణల సమీక్ష చేస్తామని కూడా చెప్పకుండా దాటవేయబడింది. అందువలన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సంస్కరణల వరబడిని విడిచిపెట్టి కొత్త వరవడిని తనంతట తాను చేపడుతుందని అనుకోవడం అత్యాశే. ప్రజలు, ప్రజా ఉద్యమాల ఒత్తిడి ఏ మేరకు ఉంటే ఆ మేరకు కొన్ని రాయితీలన్నా సంపాదించుకునే అవకాశం ఉంటుంది. ప్రజలను సమీకరించే పనిని విస్మరించకుండా వామపక్షాలు కృషి చేయాలి.

టిడిపి-బిజెపి సీట్ల సంఖ్య రీత్యా తుడిచిపెట్టుకుపోయిందని అనిపించినప్పటికీ ఇప్పటికి 40% ఓట్లతో బలమైన శక్తిగానే ఉన్నదనే విషయం మరచిపోరాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజానుకూలంగా పరిపాలన చేయకపోతే ఈ శక్తులు మళ్ళీ పుంజుకునే ప్రమాదం ఉంది. ఇది దేశానికి, రాష్ట్రానికి కూడా చేటు. ఈ విషయంలో కూడా వామపక్షాలు అప్రమత్తంగా ఉండాలి.

(7వ పేజీ తరువాయి)

2004 ఎన్నికలు : అభివృద్ధి, దళితులు

చేసే విధంగా అనేక తిరోగమన చర్యలు చేపట్టింది. ఆ ప్రభుత్వ హయాంలో సంక్షేమ రంగానికి సరైన బడ్జెట్ ఏనాడూ కేటాయించలేదు. అలాగే కేటాయించిన బడ్జెట్ పూర్తిగా ఎప్పుడూ ఖర్చు చేయలేదు. పైగా సంక్షేమ మంత్రిగా వున్న మేనకాగాంధీ దళితుల కంటే జంతువుల పట్లే ఎక్కువ శ్రద్ధ, కరుణ కనబరిచేవారు.

ఇక రాష్ట్రంలో 1995 నుండి తెలుగుదేశం ప్రభుత్వం దళితుల సంక్షేమాన్ని పూర్తిగా తొక్కి పెట్టింది. 1995-96 సంవత్సరంలో మొత్తం ప్రణాళికా వ్యయంలో 8.4 శాతం వున్న సాంఘిక సంక్షేమ బడ్జెట్ 99-2000 నాటికి 0.7 శాతానికి పడిపోయింది. మళ్ళీ ఎన్నికల పుణ్యమా అని 2000-01లో 1.5 శాతం, 2001-02లో 2.7 శాతం, 2002-03లో 2.4 శాతం పెరిగింది. గమ్మత్తేమిటంటే సంక్షేమ శాఖకు బడ్జెట్ పెరిగిపోతున్నప్పటికీ అందులో దళితుల సంక్షేమం కోసం చేసే ఖర్చు మాత్రం తగ్గుతోంది. సంక్షేమ బడ్జెట్‌లో దళితుల ఆర్థికాభివృద్ధి పథకాలకు 1997-98లో 45 శాతం వెచ్చించినా ప్రభుత్వం ఈ మొత్తాన్ని 2001-02లో 39.9కి కుదించింది. అలాగే ఆరోగ్య వైద్యసేవలకు 1995-96లో 12.66 శాతం ఉండగా అది 1996-97లో 0.004 శాతానికి పడిపోయి, ఆ తరువాతి సంవత్సరాల్లో ఈ సేవలకు అసలు కేటాయింపులే జరగలేదు.

> భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక హిందూత్వం పెరిగినట్టే కులతత్వం పెరిగింది. జాతీయ ఎస్.సి., ఎస్.టి. కమీషన్ లెక్కల ప్రకారం ఇవ్వాళ దేశంలో ప్రతి గంటకు ఇద్దరు దళితులపై దాడులు జరుగుతున్నాయి. ప్రతిరోజు ముగ్గురు దళిత మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం (1980-81) దళితుల ఆర్థికాభివృద్ధి కోసం ఆరో ప్రణాళికా కాలంలో ప్రవేశ పెట్టిన స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్‌ను తెలుగుదేశం ప్రభుత్వం ఏనాడో మట్టికరిపించింది. ఈ ప్రణాళిక ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో ప్రతిరంగంలోనూ దళితుల జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించాలి. అంటే రాష్ట్రంలో 16 శాతం దళితులు ఉంటే రోడ్లు భవనాల నుంచి విద్య దాకా ప్రతిరంగంలో కూడా 16 శాతం నిధులు దళితుల కోసం ప్రత్యేకించాలి. అయితే గడిచిన తొమ్మిదేళ్ళలో ఏ ఒక్క సంవత్సరం కూడా ఆ విధమైన కేటాయింపులు చేయలేదు. అలా చేసి వుంటే మొత్తం ప్రణాళికా వ్యయంలో 1410.55 కోట్ల రూపాయలు దళితులకు చేరేవి. అలా చేయకపోగా కేటాయించిన అరకొరా నిధులను కూడా ప్రచారానికి మళ్ళించిన సంఘటనలు. కుంభకోణాలు పాలు చేసిన సంఘటనలు, పనికిమాలిన పథకాలు పెట్టి దళారుల పాలు చేసిన సంఘటనలు కోకొల్లలు. నిజంగానే ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండిఉంటే సరైన నిధులు కేటాయించి వుంటే రాష్ట్రంలో కనీసం 12 లక్షల దళిత కుటుంబాలు దారిద్ర్యరేఖను దాటగలిగే వారని అంచనా.

ఈ పరిస్థితుల పర్యవసానాలను ముఖ్యంగా భరించిన దళితులు ఎన్నికల్లో తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్టు అర్థమవుతోంది. అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పుంజుకోవడం వెనుక దళిత ఓటు బ్యాంకు ప్రభావం ఉన్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. యు.పి., బీహార్, గుజరాత్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ కోలుకోవడాన్ని దళితుల అండగానే అర్థం చేసుకోవాలి. అలాగే రాష్ట్ర శాసనసభలో ఒక్క ఎస్.సి. రిజర్వ్‌డ్ స్థానం కూడా తెలుగుదేశం, మిత్రపక్షాలు గెలుచుకోలేకపోవడం ఆ పార్టీపై దళితుల ఆగ్రహానికి పరాకాష్టగా పేర్కొనవచ్చు. అట్టడుగు వర్గాలను పట్టించుకోని పరిపాలన దేశంలో ఎన్ని మెరుపులు మెరిపించినా, ఎన్ని వెలుగులు వెలిగించినా ఫలితం వుండదని - అభివృద్ధి కింది స్థాయి నుంచి జరిగినపుడే సుస్థిరత సాధ్యమని ఈ ఎన్నికలతో మరోసారి రుజువయ్యింది.

ప్రజాతీర్పులో స్పష్టమైన ఓటమికి 'మహానాడు'లో అస్పష్ట విశ్లేషణ

- ఇప్ప వీరారెడ్డి

ఎ న్నికలు జరిగి ఫలితాలు వెలువడిన వెంటనే గెలుపు-ఓటమిల సమీక్షలు, కారణాలు, ఆత్మవిమర్శలు, విమర్శలు చేసుకోవడం జకీయ పార్టీలకు మామూలే. అయితే స్వవిషయంలోనూ, ఎదుటి రి మీదనూ చేస్తున్న ఈ విశ్లేషణల్లో ఉభయులు కూడా శాస్త్రీయమైన ద్ధతుల్లో సమగ్రమైన కారణాలను తేల్చకుండా 'ఆత్మసంతృప్తి' రణాలను వెతుక్కుంటున్నారు. ఉదాహరణకు ఈ ఎన్నికల్లో ుచినటువంటి కాంగ్రెస్ పార్టీ తన గెలుపును వై.ఎస్. పాదయాత్ర లితమనో, బస్సు యాత్రలో డి.ఎస్. నాయకుల మధ్య కుదిర్చిన మన్వయానికి నిదర్శనమనో, ఇందిరమ్మ తరహా పాలనా వాగ్దానానికి శ్వాసంతో ప్రజలిచ్చిన ఆమోదమనో, ఇలా ఎన్నికల్లో పార్టీని నడిపించిన ు నాయకుల చతురత, వ్యూహం, సమర్థతలే అధికారాన్ని సాధించి ట్టినట్లుగా చెప్పుకుంటున్నారు. కానీ, అంతకుముందు అధికారంలో నసాగిన తెలుగుదేశం పార్టీ ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చకుండా, ప్రజాకంటక పాలనను కొనసాగించిన ఫలితంగానే తమకు ధికారం సంప్రాప్తించిందన్న అసలు విషయాన్ని చెప్పుకోవడానికి కోచిస్తున్నారు.

ఓటమి చెందిన తెలుగుదేశం పార్టీ కూడా అత్యంత పారదర్శకంగా మిని విశ్లేషించుకుందామని చెప్పి రెండు రోజుల పాటు నిర్వహించిన హానాడు'లో చేసిన విశ్లేషణ ఆ పార్టీ విషయంలో "కుక్కతోకకు ంద్రాయి కట్టిన..." సామెతకు సరిగ్గా అతుకుతుంది. పార్టీ రాజయానికి గత ఎనిమిదిన్నరేళ్ళుగా అనుసరిస్తున్న విధానంలో పాల్ని వెతక్కుండా టికెట్ల పంపిణీల్లో జాప్యం, నేతల మధ్య గ్రూపులు, ్నుపోట్లు, సమీక్షలు టెలికాన్ఫరెన్సులతో అధినేత కాలయాపన, కోటరీ స్తుడు మాటలు వినే ధోరణి, ఇలా పార్టీ అంతర్గత వ్యవహారాలు - మన్వయం - క్రమశిక్షణల్లో లోపాల్ని కారణాలుగా తేల్చారు. అంతటితో గకుండా, అలిపిరి సంఘటన ఆశించిన స్థాయిలో ప్రభావం చూపినా, ందస్తు ఎన్నికలకు వెళ్లకున్నా, వెళ్ళినప్పటికీ ఎన్నికల్లో జాప్యం రగకున్నా, విద్యుత్ ఉద్యమం, గస్ ఓట్ల ఉద్యమం లాంటి ద్యమాల్ని ప్రతిపక్షాలు ర్వహించకున్నా, ప్రతిపక్షాల మధ్య న్నికల పొత్తు విఫలమై ఓట్లు లిపోయినా పార్టీ గెలిచేదే అంటూ, ము పార్టీ విజయం కోసం విపక్ష ర్టీలు నిర్వహించకుండా ఉండాల్సిన కార్యక్రమాల లిస్టును ఒకదానిని ప్రకటించడం(!) వారి రాజకీయ దౌర్భల్యస్థితిని తెలియజేస్తుంది.

> అలిపిరి సంఘటన ఆశించిన స్థాయిలో ప్రభావం చూపినా, ముందస్తు ఎన్నికలకు వెళ్లకున్నా, వెళ్ళినప్పటికీ ఎన్నికల్లో జాప్యం జరగకున్నా, విద్యుత్ ఉద్యమం, బోగస్ ఓట్ల ఉద్యమం లాంటి ఉద్యమాల్ని ప్రతిపక్షాలు నిర్వహించకున్నా, ప్రతిపక్షాల మధ్య ఎన్నికల పొత్తు విఫలమై ఓట్లు చీలిపోయినా పార్టీ గెలిచేదే అంటూ, తమ పార్టీ విజయం కోసం విపక్ష పార్టీలు నిర్వహించకుండా ఉండాల్సిన కార్యక్రమాల లిస్టును ఒకదానిని ప్రకటించడం(!) వారి రాజకీయ దౌర్భల్యస్థితిని తెలియజేస్తుంది.

నాలుగేళ్లుగా క్రమం తప్పకుండా ఉరుముతున్న కరువు'దేశం' పార్టీ పరాజయానికి ప్రధానమైన కారణాల్లో ఒకటిగా మహానాడులో విశ్లేషించారు. కరువు కారణంగా ప్రజల సమస్యలు కుప్పలుతెప్పలుగా పేరుకుపోయాయని, ఊరట చర్యలు ప్రజల్ని మెప్పించలేక పోయాయనేది దీనర్థం. నాలుగేళ్ల కరువు కాదనలేని నిజమే కావచ్చు. కానీ వేలకోట్ల ఖర్చుతో పూర్తిచేసిన ఆటస్థలాల నిర్మాణాలు, జాతీయ అంతర్జాతీయ క్రీడా నిర్వహణలు, వందల కోట్ల రూపాయల ఖర్చుతో అధ్యయనం పేరన శాసనసభ్యుల, అమాత్యుల విదేశీ విహారయాత్రలకు ఆటంకం కాని కరువు, ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికెందుకు ఆటంకంగా మారిందోన్న విశ్లేషణకు మాత్రం మహానాడులో ప్రతిపాదన ఏదీ లేకపోయింది. "ఉచిత విద్యుత్ బకాయిల రద్దువంటి హామీలతో ప్రజల్ని నమ్మించి ప్రతిపక్షాలు లబ్ధిపొందాయ"ని తెదేపా విపక్షాల గెలుపుపై ఆడిపోసుకుంటోంది. మొదటి నుండి ఉచిత విద్యుత్ ద్వారా విద్యుత్ తీగలు బట్టలు ఆరవేతకే తప్ప అందులో కరెంటు సరఫరాయే ఉండదనే రకంగా తన చౌకబారు ఖండనలతో తిప్పికొట్టేందుకే ప్రాధాన్యత ఇచ్చింది. ఉచిత విద్యుత్ నినాద ప్రభావం ఎన్నికల్లో అడ్డుకోలేకపోయిన అసాధ్యమైన అంశం కాదుగానీ, దాని ప్రభావం ఆవిధంగా మారడానికి మాత్రం పూర్తిగా దేశం పార్టీ స్వయం కృతాపరాధమే కారణం. నిజానికి 'విద్యుత్ చార్జీల పెంపు, బ్యాంకు రుణాల చెల్లింపులన్నవి, ప్రకటించిన మేరకు నాణ్యమైన నిరంతర విద్యుత్ పంపిణీ, కొరతలేని నాణ్యమైన విత్తనాల అందుబాటు, సాగునీటి సమృద్ధత, కల్తీలేని పురుగుమందుల లభ్యత, ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలాంటి విషయాల్లో ప్రభుత్వం కృషి చేసినట్లయితే అవి సమస్యలుగా మారేవే కావు. అందుకు భిన్నంగా తెదేపా తన ఎనిమిదిన్నరేళ్ల పాలనలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతికి అప్పగించేందుకు 'పొమ్మనలేక పొగబెట్టినట్లు' ఒక పథకం ప్రకారంగా అమలు జరిపిన విధానాల ఫలితంగా ఈరోజు వ్యవసాయసంబంధ సమస్త విషయాలను సమస్యలుగా మార్చివేసింది. అలా సమస్యలుగా

మారిన వాటికి పరిష్కారాలు చూపిస్తూ వాటిని విపక్షాలు ఎన్నికల్లో ప్రచారాయుధాలుగా మార్చుకున్నాయి. అందుకు 'తెదేపా'దే బాధ్యత.

ప్రజల మధ్య ఆర్థిక సామాజిక అంతరాలు అనంతంగా పెరిగిపోవడానికి దోహదపడే విధానాలను తొమ్మిదేళ్లుగా అమలు పరిచినవారు, ఈ ఎన్నికల్లో బలహీన వర్గాలకు ఎక్కువ సీట్లు కేటాయించడాన్ని తమ అధికారాన్ని నిలబెట్టుకోవడానికొక అదనపు అర్హతగా ప్రకటిస్తూ, అందుకు అనుకూలంగా అధికారాన్ని ఇవ్వకపోవడంతో ప్రజల్ని తప్పుబడుతున్నారు. తమ పొత్తు స్వచ్ఛతకు పవిత్రతకు నిదర్శనమని, అయినా ఫలితం రాలేదని, ప్రతిపక్షాల అపవిత్ర పొత్తుకు మాత్రం ప్రజలు పట్టంకట్టారని ప్రజలను అవమానపరుస్తూ వారి చైతన్యాన్ని అవివేకంగా చిత్రిస్తున్నారు.

'ఈ రాష్ట్రాభివృద్ధికి ఎంతో కష్టపడ్డామ'ని, 'అభివృద్ధి చెప్పినంతగా రాజకీయాలు చెప్పలేద'ని, అభివృద్ధే తమను గెలిపిస్తుందని, కాని ప్రజలు అభివృద్ధిని పట్టించుకోలేదని అంటూ చేసిన విశ్లేషణ ఆ పార్టీ అవాస్తవిక దృక్పథాన్ని అహంకార ధోరణిని తెలియజేస్తుంది. తాము అభివృద్ధి పనులెన్నో చేసినా ప్రజల్లో ఆశలు పెరిగిపోయాయని అంటూ తేల్చిన అసహ్యకర విశ్లేషణలతో ప్రజల్ని అత్యాశాపరులుగా చిత్రింపచూపడం ప్రజానమన్యల్ని పట్టించుకోని నిర్లక్ష్యవైఖరికి, పరిష్కరించకూడదన్న వారి మూర్ఖపు ఆలోచనకు అద్దంపడుతుంది.

నిజానికి తెలుగుదేశం రాష్ట్రంలో సాధించామని చెప్పుకుంటున్న అభివృద్ధి ఎంత ప్రకాశవంతమైందో, అది ప్రజలకెంతగా ఉపయోగపడిందో అన్నది జగద్విదితం. ఆంధ్రరాష్ట్రంలో తెలుగుదేశం సాధించిన ప్రగతిని చూస్తుంటే "మింగమెతుకు లేకున్నా మీసాలకు సంపెంగ నూనె"ను రాసుకున్నట్లనిపించింది. "ఇంటిపేరు కస్తూరి వారు ఇంట్లో గబ్బిలాల కంపు" కొడుతున్నట్లనిపిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్యసంస్థల నుండి అప్పుగా తెచ్చిన వేలాది కోట్ల రూపాయలతో ఫ్లైఓవర్లను నిర్మించడం వారి దృష్టిలో అభివృద్ధి! సామాన్యుడు ప్రవేశింప వీలులేని ఖరీదైన పూదోటలతో ఏర్పాటైన లుంబిని పార్కులను, ఐమాక్స్ థియేటర్లను, జుగుప్సాకరమైన లైంగిక వ్యవహారాలు కొనసాగేందుకు చక్కగా ఉపయోగపడుతున్న నెక్లెస్ రోడ్ల నిర్మాణాల అభివృద్ధి తెలుగుదేశం పాలనలో సజావుగా సాగింది! అర్థరాత్రిదాకా అర్ధనగ్నంగా ఆటవిక శృంగారం కొనసాగడానికి డిస్కోథెక్ బార్ల అభివృద్ధికి అడ్డేలేదు. అధికారం కొత్తలో వాగ్దానం చేసినట్లు 'పారిశ్రామిక కారిడార్ల' మాటేమోకాని, పాఠశాలలు లేకున్నా ఆసుపత్రి, ఆరోగ్యంలాంటి అవసరాలు తీరకున్నా పట్టణాల్లో గల్లీకొకటి, పల్లెల్లో పల్లెకొకటి చొప్పున మద్యం కారిడార్ల ఏర్పాటును మాత్రం రాష్ట్రం నలుమూలలా అభివృద్ధిపరిచింది! దేశ, అంతర్జాతీయ స్థాయిలో హైటెక్ ముఖ్యమంత్రిగా కీర్తిశిఖరాలను అధిరోహించడానికి కితాబులందుకోవడానికి పోటీపడి వేలకోట్ల రూపాయలను మంచినీళ్లలా ఖర్చుచేసి నిర్వహించిన జాతీయ అంతర్జాతీయ క్రీడోత్సవాలు 'దేశం' మార్కు అభివృద్ధి కిరీటంలో 'కలికితురాళ్లు'! వేలకోట్ల వ్యాపారం చేసే అంతర్జాతీయ బహుళజాతి కంపెనీల కోసం హైటెక్ బిజినెస్ సిటీలు, బిజినెస్ స్కూళ్ల నిర్మాణాలు, ఇలా కోట్లాది పామరజన జీవనానికి ఎంతమాత్రం అక్కరలేని, వారి జీవితాలతో ఏ మాత్రం సంబంధంలేని డజన్లకొద్దీ కార్యక్రమాల నిర్వహణ, నిర్మాణాలే పార్టీ పరాజయానికి కారణాలైనా ఇంకా వాటినే తాము ప్రణాళికాబద్ధంగా సాధించిన అభివృద్ధిగా తేలుస్తున్నారంటే ప్రజాసంక్షేమ వ్యతిరేక దృక్పథానికి ఇంతకంటే నిదర్శనం అక్కరలేదు.

> ఉచిత విద్యుత్ నినాద ప్రభావం ఎన్నికల్లో అడ్డుకోలేకపోయిన అసాధ్యమైన అంశం కాదుగానీ, దాని ప్రభావం ఆవిధంగా మారడానికి మాత్రం పూర్తిగా దేశం పార్టీ స్వయం కృతాపరాధమే కారణం. నిజానికి 'విద్యుత్ ఛార్జీల బరింపు, బ్యాంకు రుణాల చెల్లింపులన్నవి, ప్రకటించిన మేరకు నాణ్యమైన నిరంతర విద్యుత్ పంపిణీ, కొరతలేని నాణ్యమైన విత్తనాల అందుబాటు, సాగునీటి సమృద్ధత, కల్తీలేని పురుగుమందుల లభ్యత, ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలాంటి విషయాల్లో ప్రభుత్వం కృషి చేసినట్లయితే అవి సమస్యలుగా మారేవే కావు. అందుకు భిన్నంగా తెదేపా తన ఎనిమిదిన్నరేళ్ల పాలనలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతికి అప్పగించేందుకు 'పొమ్మనలేక పొగబెట్టినట్లు' ఒక పథకం ప్రకారంగా అమలు జరిపిన విధానాల ఫలితంగా ఈరోజు వ్యవసాయసంబంధ సమస్త విషయాలను సమస్యలుగా మార్చివేసింది.

తెలుగుదేశం పార్టీ చెప్పుకుంటున్న అభివృద్ధికి మరొకవైపు ఆ పార్టీ చూడనిరాకరించే అభివృద్ధి మరొకటుంది. కల్తీ విత్తనాలు, కల్తీ పురుగుమందులు, కరెంటు కోతలు, పెరిగిన విద్యుత్ ఛార్జీలు, సాగునీటి కొరత, గిట్టుబాటు ధరలు పడిపోవడం, అప్పులు పెరిగిపోవడం లాంటి అనేకానేక సమస్యలతో వ్యవసాయం రైతుకు రోజురోజుకు భరించరాని వ్యవహారంగా అభివృద్ధైంది. ఏటేటా చేసిన అప్పులు కుప్పలుగా పెరగగా భవిష్యత్తు అగమ్యగోచరమై గత 8 ఏళ్లుగా వేలాది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయంలో పనులు లేక లక్షల సంఖ్యలో రైతు కుటుంబాల వలసలు ఎక్కువైనాయి. కన్నతల్లుల్లా కాపాడిన కార్ఖానాలు వందల సంఖ్యలో మూతబడి లక్షల సంఖ్యలో కార్మికులు రోడ్డున పడ్డారు. కార్మిక కుటుంబాలకు కుటుంబాలే సామూహిక ఆత్మహత్యలు చేసుకుంటున్నాయి. పొట్టకూటి కోసం కడుపులో అవయవాలేకాక కన్నబిడ్డల్ని సైతం అమ్ముకుంటున్నారు. మరో దారేదీలేక కడుపు నింపుకోవడానికి 'పడుపు'వృత్తిని చేపట్టిన స్త్రీల సంఖ్య అడుగడుక్కి అభివృద్ధి చెందింది. ఇలా తెలుగుదేశం ప్రభుత్వంలో సాధించబడిన

కి రెండు కోణాలు. అతికొద్దిమందిగా కలిగిన సంపన్నవర్గాల నాలకోసం ప్రణాళికాబద్ధంగా చేసిన అభివృద్ధి ఒక కోణంకాగా, వృద్ధే లక్ష్యంగా రూపొందిన ప్రపంచ బ్యాంకు దిగుమతి విధానాల తో తీవ్రమైన ప్రజల దారిద్ర్యం, దైన్యస్థితులు రెండో కోణం. డు బాబు పరిపాలనా కాలంలో పోటీపడి అభివృద్ధి చెందాయి. మొదటి కోణంలో జరిగిన అభివృద్ధి చంద్రబాబు గెలుపును ంచలేకపోయినా, రెండవ కోణంలో ప్రజల ఈతిబాధలు, దరిద్రపు జరిగిన అభివృద్ధి మాత్రం పార్టీ పరాజయాన్ని పరిపూర్ణం చేసింది.

విధమైన వాస్తవ విశ్లేషణలను మహానాడులో ప్రస్తావించక న్నది ఆ పార్టీ యాదృచ్ఛికమైన విస్మరింపుగా భావించకూడదు. భుత్వం ప్రజలకు పూర్తిగా దూరం చేసిన సాగునీరు, తాగునీరు, ఉద్యోగం, విద్య, వైద్యాలలో ముడిపడి ఉన్నటువంటి అజెండాతో ధం కలిగిన దాని మౌలిక ు యొక్క అవసరం అది. ు అంతర్జాతీయ డిదారులకు, బహుళజాతి కు, ధనికవర్గాలకు వారి జనాల అభివృద్ధి కోసం ంగా సాగవలసిన బ్యాంకు సంస్కరణల ఎజెండా కు సంబంధించిన నిర్ణాయక ంపుగా మాత్రమే అర్థం ాలి. వాస్తవానికి తెలుగుదేశం సంపన్నవర్గాల అనుకూల రణల అమలుకోసం నదనే తన మౌలిక స్వభావాన్ని అధికారంలో ఉండగా అనేక ర్భాల్లో వెల్లడి చేసింది. విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా గా నిర్వహించిన చారిత్రక ఆందోళనను మిలటరీ బలగాలతో పాశవికంగా అణచివేసిన సందర్భంలోనూ, నీటితీరువా ం కాల్దారీలో జరిగిన రైతు ఉద్యమాన్ని పోలీసు కాల్పులతో న్న సందర్భంలోనూ, ఇంకా అనేక సందర్భాల్లోనూ అనేక ుగా ఈ విషయం చాలా స్పష్టంగా బయటపడింది. గత లంలో వైద్య సౌకర్యాన్ని కొనుక్కోలేని దరిద్రపు స్థితి కారణంగా న వందలాది పసిపిల్లల మరణాల పట్ల ప్రదర్శించిన హేయమైన , ఎన్నికల ముందు ధర్మాసుపత్రుల్లో యూజర్ చార్జీలరద్దుకోసం ర్ డాక్టర్లు 48 రోజులపాటు కొనసాగించిన ప్రజాఉద్యమాన్ని రచిన సందర్భం అందుకు తాజా ఉదాహరణలు. ఆయా నలన్నీ తన ప్రభుత్వ విధానాలపై ప్రజల విశ్వాసంలో ప్రతికూల న్ని చూపుతాయన్న విషయం తెలిసినా ఆ విధానాల అమలునుండి ఒక్కంగుళం కూడా వెనక్కి తగ్గని నిబద్ధత ఆ పార్టీది! అందుకే ఓటమికి తానవలంబించిన పాలనాపరమైన మౌలిక విధానాలే కారణమని తెలిసినా వాటిని ప్రజల ముందు వెల్లడి చేయడానికి సిద్ధంగా లేదు. తిరిగి అయిదు సంవత్సరాల అనంతరం అధికారంలోకి రావాలనుకుంటున్న ఆ పార్టీ ఇప్పుడు అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెసుపార్టీ చేయబోయే తప్పులు కోసమే కాచుకు కూర్చున్నది కాని, తన ప్రజావ్యతిరేక మౌలిక విధానాన్ని మార్చుకోవడానికి సుముఖంగా లేనని మహానాడు విశ్లేషణల ద్వారా అప్రకటితంగా వెల్లడించింది.

> తెలుగుదేశం ప్రభుత్వంలో సాధించబడిన అభివృద్ధికి రెండు కోణాలు. అతికొద్దిమందిగా కలిగిన సంపన్నవర్గాల ప్రయోజనాలకోసం ప్రణాళికాబద్ధంగా చేసిన అభివృద్ధి ఒక కోణంకాగా, ఈ అభివృద్ధే లక్ష్యంగా రూపొందిన ప్రపంచ బ్యాంకు దిగుమతి విధానాల అమలుతో తీవ్రమైన ప్రజల దారిద్ర్యం, దైన్యస్థితులు రెండో కోణం. ఇవి రెండు బాబు పరిపాలనా కాలంలో పోటీపడి అభివృద్ధి చెందాయి. ఇందులో మొదటి కోణంలో జరిగిన అభివృద్ధి చంద్రబాబు గెలుపును ఆవిష్కరించలేకపోయినా, రెండవ కోణంలో ప్రజల ఈతిబాధలు, దరిద్రపు స్థితుల్లో జరిగిన అభివృద్ధి మాత్రం పార్టీ పరాజయాన్ని పరిపూర్ణం చేసింది.

గెలుపు కాదు చేసిన తప్పుల దిద్దుబాటుకు మరో అవకాశం

ఇదిలా ఉండగా ఎన్నికల తదనంతరం వెలువడుతున్న కొన్ని విశ్లేషణల ప్రకారం రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఓడిపోయింది తెలుగుదేశం పార్టీ కాదని, అంతర్జాతీయ జాతీయ పెట్టుబడిదారుల ప్రయోజనాలకోసం సామాన్య ప్రజల సంక్షేమాన్ని ఫణంగా పెట్టిన ప్రపంచబ్యాంకు దాని ఆదేశిత విధానాలేనన్నది నూటికి నూరుపాళ్లు నిజం. కాగా ఇదేరకమైన విశ్లేషణ చేస్తున్న మరికొందరు విశ్లేషకులు ఈ గెలుపు ప్రజలదేనని ఒకవైపు ఒప్పుకుంటున్నా, ఇది రాజశేఖరరెడ్డి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెసు పార్టీది మాత్రం కాదని అనడానికి సిద్ధంగా లేరు. వాళ్ల ప్రశ్న, 'ప్రపంచబ్యాంకు ఆదేశిత సంపన్నవర్గ ప్రయోజనాల ఆర్థిక ఎజెండాను అమలు చేసిన ప్రతినిధిగా అధికారం కోల్పోయిన చంద్రబాబుది 'ఓటమి' అయినప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు పార్టీది 'గెలుపు' ఎందుకు కాద'ని. ఆ పార్టీని సామాన్య ప్రజల సంక్షేమ పరిరక్షణకర్తగా ఎందుకు భావించకూడదు? అని.

బ్యాంకు అనుచరునిగా, తొమ్మిదేళ్లుగా ప్రజల జీవనంలో ప్రత్యక్ష అనుభవంలోకి వచ్చిన సంక్షోభానికి బాధ్యునిగా చంద్రబాబును ప్రకటించడానికి ఎంతమాత్రం సందేహించాల్సిన అవసరం లేదుగాని, సామాన్య మధ్యతరగతి ప్రజాసంక్షేమానికి రక్షణకర్తగా మాత్రం కాంగ్రెస్ పార్టీని ప్రకటించలేం. ఎందుకంటే ఇప్పటికి సుమారుగా దశాబ్దంన్నర కిందటనే బడుగు బలహీనవర్గాల బతుకుల సంక్షోభానికి దారితీసిన ఆర్థిక సరళీకరణ విధానాలను ప్రవేశపెట్టి తద్వారా విస్తరించిన ప్రైవేటీకరణకు, ప్రపంచీకరణ పరిస్థితుల ప్రారంభానికి కారణమైన మొట్టమొదటి బాధ్యురాలు కాంగ్రెస్సే గనుక. ఆ కారణంగానే ఇప్పటికే

(మిగతా 23వ పేజీలో)

తెదేపా ప్రజాకంటక విధానాలు, వై.ఎస్. సమర్థ నాయకత్వంతో కాంగ్రెస్ విజయం

- ఆర్.పద్మరాజు
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సంయుక్త కార్యదర్శి

మొన్న శాసనసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు అన్ని పార్టీలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. దశాబ్దకాలం అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీకి మరలా జవజీవాలనిచ్చాయి. చావోరేవో తేల్చుకోవాలని చేసిన కృషికి ప్రజలు నీరాజనాలు పలికారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముఖంలో ఆనందం వెల్లివిరుస్తోంది.

గత ప్రభుత్వం చేసిన అస్తవ్యస్త విధానాల వల్ల రాష్ట్రప్రజానీకం విసిగివేసారి సరైన గుణపాఠం చెప్పాలనే వారి ఆకాంక్షకు ప్రతిరూపమిది. సామాన్యుడి బ్రతుకు భారమై బతుకుబండి నడపలేని దుస్థితికి చేరింది. రైతాంగం పరిస్థితి ఆకలిచావులకు దారితీశాయి. చేనేత కార్మికులకు పనిలేక ఆత్మహత్యలకు ప్రేరేపించాయి. చంద్రబాబు 9 సం॥ల పాలనలో వివిధ ఆర్థిక సంస్థల నుండి తెచ్చిన వేలకోట్ల రూపాయలు అనుత్పాదక రంగాల్లో వెచ్చించి రాష్ట్రప్రగతికి గండికొట్టాడు. ప్రభుత్వ ఆస్తులు అప్పుల నిష్పత్తిలో ఎన్నడూలేని విధంగా అప్పులవైపు మొగ్గుచూపింది. కనిపించిన ప్రభుత్వ ఆస్తులను ఇష్టంవచ్చినట్లు ప్రైవేటు వారికి దారాధత్తం చేసిన ఘనత ఈయన హయాంలో జరిగినట్లు ఎన్నడూ జరగలేదు.

నీటిపారుదల, విద్యుత్ రంగాలపై ఎక్కువ డబ్బు కేటాయించకపోగా బడ్జెట్‌లో కేటాయించిన డబ్బును కూడా సరిగా ఖర్చుపెట్టలేని దుస్థితి తెలుగుదేశ ప్రభుత్వంలోనే చూశాం. అనుత్పాదక రంగాలపై ఖర్చుపెట్టి పైపై మెరుగులకే అధిక ప్రాధాన్యతనిచ్చిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది.

దీని పర్యవసానం ప్రజల బ్రతుకులు మరింత భారమై సామాన్యుడు కనీస అవసరాలకు కూడా ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది. ఓ పక్క రాష్ట్రంలో కరువు కాటకాలు విలయతాండవం చేస్తుంటే, పన్నుల భారంతో రాష్ట్ర ప్రజలు చంద్రబాబు హయాంలో తల్లడిల్లారు. ఎప్పుడూ హైటెక్ మంత్రాన్ని జపిస్తూ, అభివృద్ధి చెందిన విదేశాలతో పోల్చుకుంటూ కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని తన ప్రచార పటాటోపానికి వెచ్చించి తన పేరుప్రతిష్టలను పెంచుకోవాలనే దుగ్ధ తప్ప రాష్ట్ర ప్రజానీకానికి కావలసిన కనీస అవసరాలను తీర్చడంలో, వాటిని తక్కువ ఖర్చుతో ప్రజలకు అందించాలనే ఆలోచన ఆయన మదిలో రాకపోవడం శోచనీయం. ఆయన హయాంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఆందోళన చేస్తే దానికి పర్యవసానం తూటాలతో సమాధానం. ప్రభుత్వరంగ సంస్థల పరిస్థితి రోజురోజుకీ క్షీణిస్తూ వచ్చింది. లాభాల బాటలో పయనించే పరిశ్రమలు (సహకార చక్కె స్పిన్నింగ్) మూసివేసి ఆయా రంగాల్లోని కార్మికుల ఆక్రోశానికి, ఆక్రందనకు గురిచేసింది. వీటిని అతికారుచౌకగా తనవారికి కట్టబెట్టడం మరింత నీచాతి నీచం.

ఈ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ గడచిన 10 సంవత్సరాలుగా భావసారూప్యంగల పార్టీలతో కలసి, ఎన్నో ఆందోళనా కార్యక్రమాల ద్వారా ప్రజలపక్షాన నిలచి, వారి వెన్నంటి ఉండి ప్రజల కష్టాలలో వారికి మనోస్థైర్యాన్నిచ్చింది. చంద్రబాబు చేసిన అప్రజాస్వామిక, అవినీతి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ హెచ్చరికలు చేసింది.

కాంగ్రెస్ పార్టీ గడచిన నాల్గు సంవత్సరాలు జరిపిన ఆందోళనా కార్యక్రమాలు తెలుగుదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. ముఖ్యంగా విద్యుత్ ఛార్జీల పెంపుపై జరిపిన ఉద్యమం పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసింది. రైతాంగ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషిచేసింది. రైతాంగానికి నిరంతరాయంగా 9 గంటల విద్యుత్ ఇవ్వడంలో ఘోరంగా విఫలమైన తెలుగుదేశం ప్రభుత్వాన్ని రైతుపక్షాన నిలదీసింది. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో, కరువు విలయతాండవం వల్ల వలస కార్మికులకు జీవనోపాధికై ప్రభుత్వంపై వత్తిడి, రైతుల ఆకలిచావులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు వంటి అంశాలపై అటు శాసనసభలోను, ఇటు బయట ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ కాంగ్రెస్ "నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ప్రజల మన్ననలకే చేరువైంది.

ఓటమి ఎరుగని వై.ఎస్. రాజశేఖరరెడ్డి సిఎల్‌పి నాయకుడిగా రాష్ట్రాన్ని కలియచుట్టి ప్రజాసమస్యలపై తన వాణిని క్రింది స్థాయివరకూ తీసుకువెళ్లి, ప్రజలకు చేరువై, వారిలో మమేకమై కాంగ్రెస్ పార్టీకి మరల ఒక ప్రత్యేక ప్రతిష్ట తీసుకురావడంలో ఆయన కృషి వర్ణనాతీతం.

గత సంవత్సరం మండుఎసవిలో గ్రీష్మతాపాన్ని, తన ఆరోగ్యాన్ని లెక్కచేయక 68 రోజుల తన సుదీర్ఘ "ప్రజాప్రస్థానం" రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు మనోస్థైర్యాన్నిచ్చింది. ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై ఒక నమ్మకాన్నిచ్చింది.

1500 కి.మీ. తన ప్రజాప్రస్థానం, దేశంలోనే మునుపెన్నడూ ఏ నాయకునికి రానంత కీర్తి ప్రతిష్టలతోపాటు, ఆ పార్టీలో ఆయనకున్న ఆకర్షణ, ఆయనపై ఉన్న నమ్మకాన్ని మరోసారి రుజువు చేశాయి. ఎన్ని అడ్డంకులు, ఎన్ని అవరోధాలు వచ్చినా తమ లక్ష్యాన్ని చేరేవరకూ పట్టువదలని విక్రమార్కుడిలా ఆయన యాత్ర విజయవంతం కావడం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట ప్రజలలో మరింత పెరిగింది.

కాంగ్రెస్ పార్టీ ఐక్యతా నినాదం, నాయకుల సమిష్టి కృషి, 'బస్సుయాత్ర'లో నాయకుల రాష్ట్రపర్యటన ప్రజలలో కాంగ్రెస్ పార్టీపై ఇదివరలో ఉన్న మచ్చలను చెరిపివేసింది. అదేవిధంగా ఎన్నికల మ్యానిఫెస్టో తయారీలో నిపుణులైన కాంగ్రెస్ నాయకులతో, ఇతోధికంగా చర్చించి ఆచరణ సాధ్యమయ్యే కార్యక్రమాలను పొందుపర్చడం, ముఖ్యంగా రైతాంగానికి ఉచిత విద్యుత్, విద్యుత్ బకాయిల మాఫీ, ఒక బల్బు ఉన్న పేదలకు ఉచిత విద్యుత్‌లాంటి వాగ్దానాలు, తెలుగుదేశ అక్రమ, అవినీతి విధానాలు కాంగ్రెస్‌కు పట్టాన్ని కట్టడానికి దోహదం చేసింది. ఎన్నికల పిదప ప్రజాకర్షణ గల వై.ఎస్.ఆర్‌ను తమ నాయకుడుగా ఎన్నుకొనడం ద్వారా శాసనసభ్యులు (కాంగ్రెస్) తమ నిజాయితీని, ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. రాజశేఖరరెడ్డి తమ ముఖ్యమంత్రి అయిన మరుక్షణం రైతులకు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని, ఉచిత్ విద్యుత్, విద్యుత్ బకాయిల మాఫీ చేయడం ద్వారా రైతుల మన్ననలను చూరగొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో యూజర్ ఛార్జీలను రద్దుచేసి సామాన్యులకు ఊరట కల్గించారు.

ఇక తదుపరి 46వేల కోట్ల రూపాయల వ్యయంతో ప్రాధాన్యతాక్రమంలో 26 సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పనలో తమ దృష్టిని సారించడం ద్వారా రైతుల ప్రభుత్వంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, కరువు కాటకాలతో తల్లడిల్లుతున్న మన రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలను ఆపడానికి అన్నివిధాల ఆదుకోవడానికి ఒక సమగ్ర ప్యాకేజీని అదేవిధంగా వారిని ఓదార్చడానికి వారానికి 2 రోజులు వారి వద్దకు వెళ్లి, సమస్యను వివరించి, ఓదార్చడానికి ఆయన చేస్తున్న కృషి ఎంతైనా శ్లాఘనీయం.

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాజశేఖరరెడ్డిగారి పటిష్టమైన నాయకత్వంలో ప్రజలకు మరింత చేరువై ముఖ్యంగా రైతాంగానికి, చేనేత కార్మికుల, బడుగువర్గాల శ్రేయస్సుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పనిచేస్తుందని ఆశిద్దాం. ○

నూతన ప్రభుత్వంలో దళిత సమస్యల పరిష్కారం

- ప్రొ. కె.యస్. చలం
(ఎకడమిక్ స్టాఫ్ కాలేజ్, ఆంధ్రా యూనివర్సిటీ)

ర్వత్రిక ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తున్న కొంతమంది సామాజిక
శాస్త్రవేత్తలు పేదవర్గాలు, దళితులు, మైనార్టీలు, ఎన్.డి.ఎ.
ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో
ఓటింగ్ సరళిని పరిశీలిస్తే సుమారు 70 శాతం మంది కాంగ్రెస్
టువేసినట్లుగా తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన షెడ్యూల్డ్
వర్గీకరణ కూడా ఈ ఎన్నికల సరళిని మార్చలేకపోయింది. గత
తో పోల్చి చూసుకున్నప్పుడు ఏ రాజకీయ పార్టీ దళిత
్వానికి సరైన ప్రాతినిధ్యం యిచ్చినట్లు కనపడదు. రాజ్యాంగం
ఉన్న సీట్లలో ఎవరినో ఒకరిని, వీలున్నంత వరకు నోరులేని
వ్యక్తులకు టిక్కెట్లు ఇచ్చారు. మరీ విడ్డూరంగా ఎన్నికల
న్‌లో ఈసారి ఏ పార్టీ కూడా దళిత
లతో సంప్రదించటం గాని, వారిని
ల్లోకి తీసుకొని వ్యవహరించడం
ని లోపాయికారి విమర్శ ఉంది.
ుంది అగ్రకులాల నాయకులైతే
కు కావలసిన కార్లు, రవాణా
, భోజన ఖర్చులు వీలున్నచోట
డబ్బు ఇచ్చి పైపైనే వీరిని
వారిగానే చూశారని కోస్తా జిల్లాల
క ప్రముఖ వ్యక్తి నాతో అన్నారు.
ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే
సామాజిక, ఆర్థికస్థితిగతులను
నే తపన రాజకీయ పార్టీల్లో
ది. బహుశా దానికి కారణం
లోపించిన రాజకీయ చైతన్యం ఒక
, సరళీకరణ ద్వారా వచ్చిన స్వార్థచింతన రాజకీయ పార్టీలను
త్వికంగా ప్రభావితం చేసింది. అయితే 25 శాతం జనాభా
దళితులు, దేశ, రాష్ట్రాల ఆర్థిక విధానాలకు ఆలంబనగా
ని నిర్లక్ష్యం చేయడం ద్వారా ఏ రాజకీయ పార్టీ భవిష్యత్‌లో
సాధించలేదు. అందుకే పాలనలోకి వచ్చిన పార్టీ దృష్టిపెట్టవలసిన
్య అంశాలను ఇక్కడ ప్రస్తావించటం జరిగింది.

రికం మీద నేషనల్ శాంపిల్ జరిపిన సర్వే ప్రకారం
ంలోను, రాష్ట్రంలోనూ దళితుల పేదరికం, మిగతా వారికంటే
ఉంది అని తెలియజేసింది. అలాగే గ్రామీణ పేదరికం కంటే
రికం ఎక్కువగానూ ఉంది, పెరిగింది కూడాను. అంటే గత
రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల మూలంగా పట్టణాలకు

వలసలు పోతున్నది పేదదళితులేనన్నది గ్రహించాలి. ఇందులో ప్రధానంగా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వలసలు చాలా ఎక్కువగా ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా ఒక నిర్దిష్ట విధానం ఉన్నప్పటికీ ఏయే ప్రాంతాలనుండి వలసలు ఎక్కువగా ఉన్నాయో అక్కడ దళితులకు ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలి. కరువు వచ్చినపుడు గంజిపోయడం కంటే శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు ఉండాలి.

దళితులకు ఉదారంగా ప్రభుత్వం ఏమీ కల్పించనక్కరలేదు. ప్రభుత్వం ముఖ్యంగా ఇందిరాగాంధీ ప్రభుత్వం కల్పించిన స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్ ప్రకారం, దళితుల జనాభా నిష్పత్తి ప్రకారం వారికి కేటాయించాల్సిన ప్రణాళిక వ్యయం వారికి వెచ్చించాలి. గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా కేటాయింపుల్లో ఈ ప్రణాళికా నిర్దేశాన్ని పాటించడం లేదు. 10వ ప్రణాళిక మధ్యంతర సమీక్షలో ఈ విషయాన్ని గ్రహించి 2001 జనాభా లెక్కల ప్రకారం 16.20 శాతం నిధులు షెడ్యూల్డ్ కులాలకు, 6.60 శాతం నిధులు షెడ్యూల్డ్ తెగలకు కేటాయించాలని చెప్పింది. సాధారణంగా ఈ శాతాన్ని సాంఘిక సంక్షేమ శాఖకు ఎక్కువ నిధులను కేటాయించడం ద్వారా సగటు శాతాన్ని పొందేందుకు బ్యూరోక్రాట్లు ప్రయత్నిస్తుంటారు. కాని నిబంధనల ప్రకారం ప్రతి ఒక్క డిపార్టుమెంటు కేటాయింపుల్లో ముఖ్యంగా ఆర్థిక రంగాల్లో ఈ కేటాయింపులు పెంచగలిగితే దళితులకు కొంత వెసులుబాటు జరుగుతుంది. సాంఘిక సంక్షేమశాఖ గతంలో దళితులకు భూమిని కొని పంచిపెట్టింది. అది చాలా చక్కటి ఫలితాలనిచ్చింది. అయితే ఆ భూమి కనీసం ఒక ఎకరాకు తక్కువ కాకుండాను, దానితోబాటు మిగతా ఆర్థిక వనరులు దళిత పేదకుటుంబాలకు ఇవ్వగలిగితే ఇది చాలా ఉపయోగపడుతుంది. భూసంస్కరణల గూర్చి వామపక్షాలేమంటాయో ఆలోచించాలి.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం దళితుల విషయంలో చాలా విప్లవాత్మక విధానాలను రూపకల్పన చేయడం జరిగింది. భోపాల్ డిక్లరేషన్ అనే పేరుమీద ఏర్పడిన టాస్క్‌ఫోర్స్ సభ్యుడిగా, ఆ డిక్లరేషన్ బాధ్యుల్లో ఒకడిగా

> రాష్ట్రంలో నిరుద్యోగం, ముఖ్యంగా విద్యార్హతలున్న నిరుద్యోగం చాలా తీవ్రంగా ఉంది. గణాంకాలను జాగ్రత్తగా పరిశీలిస్తే దళితులలో యీ నిరుద్యోగం ఎక్కువగా ఉండటమే కాదు, వారి వెయిటింగ్ పీరియడ్ కూడా చాలా ఎక్కువగా ఉంది. వీరిలో కొందరికైనా సప్లై డైవర్సిటీ ద్వారా ఉపాధి కల్పించవచ్చు. ఇటువంటి కేటాయింపులు జరిగినపుడు కోస్తా జిల్లాలవారు రాయలసీమ, ఉత్తరాంధ్ర, కొన్ని తెలంగాణ జిల్లాలకంటే ఎక్కువ నిష్పత్తిని పొందుతున్నారు. ప్రాంతీయ అసమానతలకు తావులేకుండా వెనుకబడిన ప్రాంత దళితులకు అదనంగా కేటాయింపులు యివ్వటం ద్వారా సమతుల్యాన్ని సాధించవచ్చు.

దిగ్విజయ్‌సింగ్ చేసిన కొన్ని విధానాలు నాకు తెలుసు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటిని ప్రవేశపెట్టవచ్చు. దీన్ని ఎఐసిసిలో కూడా చర్చించటంతోబాటు అప్పటి రాష్ట్రపతి తన రిపబ్లిక్‌డే ఉపన్యాసంలో ప్రస్తావించారు. అందులో ముఖ్యమైనది అమెరికాలో కూడా అమలుచేస్తున్న విధానం డైవర్సిటీ (వైవిధ్యం). మేము టాస్క్‌ఫోర్స్‌లో చర్చిస్తున్న సందర్భంలోనే ప్రభుత్వ కాంట్రాక్ట్‌ల్లో ముఖ్యంగా సాంఘిక సంక్షేమశాఖకు సరఫరా చేస్తున్న వస్తుసామగ్రిలో 30శాతం దళితులకు రిజర్వ్ చేయబడింది. ఆంధ్రప్రదేశ్‌లో సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లతోపాటు ప్రభుత్వానికి అనేక రంగాల్లో సప్లై కాంట్రాక్టర్లు ఉన్నారు. అందులో షెడ్యూల్డ్ కులాలకు 16.2 శాతం షెడ్యూల్డ్ తరగతులకు 6.6శాతం కేటాయించాలి. అయితే దిగ్విజయ్‌సింగ్ ఈ విధానాన్ని ప్రవేశపెట్టినపుడు అక్కడ ప్రతిపక్షం వెనుకబడిన కులాలను రెచ్చగొట్టింది. ఆ పరిస్థితులు ఆంధ్రప్రదేశ్‌లో లేవు. ఎప్పటినుండో ఇక్కడ వెనుకబడిన కులాలకు రిజర్వేషన్‌లు ఉన్నాయి. దానికి తోడువారికి కూడా ఈ విధానాన్ని వర్తించేలా చేయవచ్చు. ఆ విధంగా రాజకీయ దుష్ఫలితాలకు దూరంగా ఉండవచ్చు. ఇదంతా పోతే మాకేం మిగులుతుందని ఆలోచించకూడదు.

రాష్ట్రంలో నిరుద్యోగం, ముఖ్యంగా విద్యార్హతలున్న నిరుద్యోగం చాలా తీవ్రంగా ఉంది. గణాంకాలను జాగ్రత్తగా పరిశీలిస్తే దళితులలో యీ నిరుద్యోగం ఎక్కువగా ఉండటమే కాదు, వారి వెయిటింగ్ పీరియడ్ కూడా చాలా ఎక్కువగా ఉంది. వీరిలో కొందరికైనా సప్లై డైవర్సిటీ ద్వారా ఉపాధి కల్పించవచ్చు. ఇటువంటి కేటాయింపులు జరిగినపుడు కోస్తా జిల్లాలవారు రాయలసీమ, ఉత్తరాంధ్ర, కొన్ని తెలంగాణ జిల్లాలకంటే ఎక్కువ నిష్పత్తిని పొందుతున్నారు. ప్రాంతీయ అసమానతలకు తావులేకుండా వెనుకబడిన ప్రాంత దళితులకు అదనంగా కేటాయింపులు యివ్వటం ద్వారా సమతుల్యాన్ని సాధించవచ్చు.

రాష్ట్రంలో అంటరానితనాన్ని పరిశీలించిన పున్నయ్య కమిషన్ నివేదికను చాలా కూలంకషంగా పరిశీలించిన తరువాత కాంపోజిట్ ఇండెక్స్ ఆఫ్ డిస్క్రిమినేషన్ అనే సూచికను రూపొందించాము. దానిద్వారా మనరాష్ట్రంలో చిత్తూరు, గుంటూరు, కర్నూలు మరియు మహబూబ్‌నగర్ జిల్లాల్లో చాలా తీవ్రమైన నేరాలు జరుగుతున్నట్లు తెలిసింది. ఈ అంటరాని విషయం కూడా ఆర్థిక కారణాలతో ముడిపడి ఉంది. అందుకు ప్రభుత్వం కులవివక్షతను వ్యతిరేకించే ప్రత్యేక ప్యాకేజీని తయారుచేయాలి. విద్యార్థుల స్కాలర్‌షిప్పులు, ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సరైన సెక్యూరిటీ వంటి అనేక కార్యక్రమాలు ఈ ప్రభుత్వం రూపొందించవచ్చు. డబ్బును కేటాయించడం కాదు. మనసును, హృదయాన్ని దళితులకు అందించటం ద్వారా ప్రభుత్వం ప్రత్యేకత నిలబెట్టుకుటుందని ఆశిద్దాం. ○

(20వ పేజీ తరువాయి)

తప్పుల దిద్దుబాటుకు మరో అవకాశం

కాంగ్రెసు పార్టీకి ఆ అపవాదపు గుర్తింపు ఉన్నది. అయినా కాంగ్రెసు పార్టీ అధికారాన్ని సాధించింది కదా, దీన్ని గెలుపుగా ఎందుకు భావించకూడద'ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు.

అధికారంలో ఉన్న పార్టీ అధికారం కోల్పోతే ఓటమిగా పేర్కొన్నట్లు అధికారంలో లేని పార్టీ అధికారంలోకి రావడాన్ని గెలుపుగా నిర్వచించలేం. ఓటమి ప్రజల చీత్కారానికి తార్కాణం అన్నట్లు గెలుపు ప్రజల ఆదరణకు ప్రతీకగా భావించలేం. నిజానికి ఎన్నికల ద్వారా పాలనాధికారాల మార్పిడి ప్రక్రియలో ఓటములున్నంత స్పష్టంగా గెలుపులుండవు. గెలుపులు కూడా ఉంటాయి కాని, కొన్ని ప్రత్యేక సందర్భాలకు మాత్రమే వాటిని అన్వయించాల్సి ఉంది. ఉదాహరణకు అధికారంలో ఉన్న పార్టీ మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకున్నట్లయితే దాన్ని గెలుపుగా వ్యాఖ్యానించడానికి ఆస్కారం ఉంటుంది కానీ, అదీ కూడా కొన్ని పరిమితులకు లోబడే. ఆ పార్టీ డబ్బును, మద్యాన్ని పంచడం వల్లనో, అవసరం లేని అసాధ్యమైన కల్పిత పథకాల ప్రచార హోరుతో ఓటర్లను ప్రలోభపెట్టకుండా, హింసా రిగ్గింగ్‌లతో అవసరం లేకుండా అధికారాన్ని నిలబెట్టుకున్నట్లయితే దాన్ని గెలుపుగా భావించాలి. అందుకు భిన్నంగా అధికారాన్ని తిరిగి నిలబెట్టుకున్నా సరే, దాన్ని గెలుపుగా చూడలేం.

> అధికారంలో ఉన్న పార్టీ అధికారం కోల్పోతే ఓటమిగా పేర్కొన్నట్లు అధికారంలో లేని పార్టీ అధికారంలోకి రావడాన్ని గెలుపుగా నిర్వచించలేం. ఓటమి ప్రజల చీత్కారానికి తార్కాణం అన్నట్లు గెలుపు ప్రజల ఆదరణకు ప్రతీకగా భావించలేం. నిజానికి ఎన్నికల ద్వారా పాలనాధికారాల మార్పిడి ప్రక్రియలో ఓటములున్నంత స్పష్టంగా గెలుపులుండవు.

అసలు విషయానికి వస్తే ఒక ప్రత్యామ్నాయంటూ ప్రజల ముందు కనిపించే పార్టీ ఏదీ లేనప్పుడు, అధికార తెలుగుదేశం పార్టీ ప్రజాగ్రహానికి గురైనప్పుడు కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రావడంలో ఆశ్చర్యమేమీ లేదు. కాంగ్రెసు పార్టీకి ప్రజలు అధికారాన్ని అప్పగించడాన్ని మరోరకంగా కూడా అర్థం చేసుకోవాలి. జనజీవన సంక్షోభానికి కారణమవుతూ ప్రజావ్యతిరేకంగా పాలించే పార్టీలకు ప్రజలు మళ్లీ మళ్లీ పాలించే మహదావకాశాన్ని ప్రసాదిస్తున్నారంటే, ఎప్పటికప్పుడు ప్రజాసంక్షేమం లక్ష్యంగా జనరంజకమైన పాలనా విధానాలను అవలంబిస్తూ గత పాలన లోని సంక్షోభ పాపాలను కడిగేసుకోవాలనే. ఆ దిశగా కాంగ్రెసు పార్టీకి మరో అవకాశం వచ్చింది. అది ప్రజాసంక్షేమ రక్షణకర్తగా నిరూపించుకునేందుకు మరోసారి మరో అయిదేళ్ల కాలాన్ని ప్రజల నుండి వరప్రసాదంగా పొందినట్లు భావించాలి. అంతేతప్ప ఈ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ గెలిచినట్లు కాదు. ○

...సభ ఎన్నికల ఫలితాలు

...త్తం స్థానాలు:	543
...టింగ్ ...నవి :	539
...తాలు ...టించినవి:	539
...గ్రెస్	145
...కె	16
...పీ	9
...ర్ఎస్	5
...కె	6
...ఎంకె	4
...డి	21
...ఎం	5
...ఎన్ఎస్పీ	3
	1
...యూఎల్	1
...ఐ (ఎ)	1
...స్ కూటమి	217
...పా	138
...న	12
...దేశం	5
...దళ్	8
...యు)	7
...యూల్	2
	11
...ఎఫ్	1
...పి	1
...ఫ్	1
... కూటమి	186
...	43
	10
	36
...స్)	4
... బ్లాక్	3
...ం	1
...	1
	1
...ండెంట్లు	4
	18
...డి	3
	2
... (ఆర్)	1
...పి	3
	2
...పి	1
...ఫ్	1
...స్పి	1
...ు	136

1999, 2004ల మధ్య రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాల తేడా

సీట్ల సంఖ్య, ఓట్ల శాతంలో మార్పులు

	1999 సార్వత్రిక ఎన్నికలు		2004 ముందస్తు ఎన్నికలు		1999-2004ల మధ్య తేడా	
పార్టీ	గెలుచుకున్న స్థానాలు	ఓట్ల శాతం	గెలుచుకున్న స్థానాలు	ఓట్ల శాతం	గెలుచుకున్న స్థానాలు	ఓట్ల శాతం
కాంగ్రెస్	5	42.8	29	41.2	+24	-1.6
భాజపా	7	9.9	0	7.9	-7	-2.0
సిపిఐ	0	1.3	1	1.4	+1	+0.1
సిపిఎం	0	1.4	1	1.1	+1	-0.3
తెదేపా	29	39.9	5	33.8	-24	-6.1
తెరాస	-	-	5	7.0	+5	+7.0
ఎంఐఎం	1	1.3	1	0.5	మార్పులేదు	-0.8

ఏ పార్టీ ఏ కులానికి ఎన్ని లోక్‌సభ టిక్కెట్లు ఇచ్చింది?

ఏ పార్టీ.... ఎవరికెన్ని....

	తెదేపా	బిజెపి	కాంగ్రెస్	టిఆర్ఎస్	సిపిఐ(ఎం)	సిపిఐ
ఓసి	18	5	21	3	0	1
బిసి	8	2	6	1	0	0
ఎస్సీ	4	2	5	1	0	0
ఎస్టీ	2	0	1	1	1	0
మైనార్టీ	1	0	1	0	0	0
మొత్తం	33	9	34	6	1	1

లోక్‌సభకు సంబంధించి సిపిఐ, సిపిఎంలు బిసిలెవరికీ టిక్కెట్లు ఇవ్వలేదు. ఓసీల్లో సిపిఎం ఎవరికి ఇవ్వకపోగా, సిపిఐ మాత్రం ఒక రెడ్డి కులస్తుడికి టికెట్ ఇచ్చింది.

ఓసీలు...

ఓసీలు	తెదేపా	భాజపా	కాంగ్రెస్	తెరాస
రెడ్డి	3	2	9	1
కమ్మ	7	1	4	0
వెలమ	0	1	0	2
కాపు	4	0	6	0
క్షత్రియ	0	1	0	0
వైశ్య	1	0	0	0
బ్రాహ్మణ	1	0	1	0
ఇతరులు	2 (బలిజ)	0	1 (బలిజ)	0
మొత్తం	18	5	21	3

రాష్ట్రం మొత్తం ఓటర్లు...
పురుషులు
మహిళలు
సర్వీస్ ఓటర్లు
ఓటింగ్ యంత్రాలు
పోలింగ్ స్టేషన్లు

ఏ కూటమి... ఎవరికెన్ని...

వర్గం	అసెంబ్లీ		లోక్‌సభ	
	దేశం	కాంగ్రెస్	దేశం	కాంగ్రెస్
ఓసి	162	175	23	25
బిసి	68	53	10	7
ఎస్సీ	40	41	6	6
ఎస్టీ	16	17	2	3
మైనార్టీ	7	9	1	1

బీసీలు

	తెదేపా	భాజపా	కాంగ్రెస్	తెరాస
ఈడిగ/గౌడ	2	0	1	0
పద్మశాలి	0	0	1	1
కొప్పుల వెలమ	1	0	0	0
మున్నూరుకాపు	1	0	0	0
తూర్పుకాపు	1	0	1	0
యాదవ	0	0	1	0
బలిజ	0	0	1	0
కళింగ	0	0	1	0
బోయ/వాల్మీక	1	0	0	0
ఇతరులు	2	2	0	0
మొత్తం	8	2	6	1

1983-2004 ఎన్నికలు - ఏ పార్టీకి ఎన్ని సీట్లు

పార్టీ	1983	1985	1989	1994	1999	2004
దేశం	203	202	74	213	179	47
కాంగ్రెస్	60	50	181	26	91	185
లెఫ్ట్	9	22	14	34	2	15
బిజెపి	3	8	5	3	12	2
ఎంఐఎం	5	4	4	1	4	4
ఇతరులు	-	-	-	-	5	41

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు-2004 ఓట్ల విశ్లేషణ

రాష్ట్ర ముఖచిత్రం

1999			2004		
పార్టీ	ఓట్లు	శాతం	పార్టీ	ఓట్లు	శాతం
కాంగ్రెస్	1,35,26,309	40.6	తెదేపా	1,32,35,678	37.27
టీఆర్ఎస్	-	-	భాజపా	9,49,662	2.67
సిపిఐ	5,39,700	1.6	కాంగ్రెస్	1,37,15,694	38.62
సిపిఎం	5,67,761	1.7	సిపిఐ	5,72,361	1.61
టిడిపి	1.46,13,307	43.8	సిపిఎం	7,04,121	1.98
బిజెపి	12,23,481	3.7	తెరాస	23,72,179	6.68
ఎంఐఎం	3,60,211	1.1	ఎఐఎంఐఎం	3,74,898	1.06
ఇండి :			ఇతరులు	12,19,696	3.43
ఇతరులు	23,25,227	7.5	ఇండి	23,70,040	6.67
			మొత్తం	**3,55,14,329**	**100.00**

2004 ప్రాంతాలవారీగా వివిధ పార్టీలకు లభించిన ఆదరణ

	తెలంగాణా రాశి		ఆంధ్ర ఆదరణ		రాయలసీమ రాశి	
పార్టీ	ఓట్లు	శాతం	ఓట్లు	శాతం	ఓట్లు	శాతం
తెదేపా	40,16,146	31.81	59,90,053	40.16	32,29,479	40.50
భాజపా	4,78,120	3.79	2,92,547	1.96	1,78,995	2.24
కాంగ్రెస్	31,16,612	24.69	71,80,187	48.14	34,18,895	42.88
సిపిఐ	3,48,442	2.76	1,41,575	0.95	82,344	1.03
సిపిఎం	4,65,866	3.69	1.36,739	0.92	1.01,516	1.27
తెరాస	23,72,179	18.79	-	-	-	-
ఎఐఎంఐఎం	3,64,613	2,89	1,642	0.01	8,643	0.11
ఇతరులు	6,96,276	5.52	2,77,491	1.86	2,45,929	3.08
ఇండి	7,66,724	6.07	8,95,834	6.01	7,07,482	8.87
మొత్తం	**1,26,24,978**	**100.00**	**1,49,16,068**	**100.00**	**79,73,283**	**100.00**

5,10,30,033

2,52,69,552

2,57,31,927

28,554

1,28,000

56,033

నిజానికి 1999లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసింది. ఆ కూటమి ఓట్లు అప్పుడు 40.61 శాతం మాత్రమే. ఇప్పుడు కూటమిగా ఓట్లశాతం స్వింగ్ 8 శాతం వరకు ఉంటుంది.

అసెంబ్లీలో అటుఇటు

1999, 2004ల్లో పార్టీలు సాధించిన సీట్లు, సీట్లల్లో తేడా, ఓట్ల శాతం

పార్టీ/ కూటమి	1999లో గెలిచిన సీట్లు	2004లో గెలిచిన సీట్లు	గెలిచిన సీట్లలో తేడా	1999లో ఓట్లశాతం	2004లో ఓట్ల శాతం	ఓట్లశాతంలో తేడా
కాంగ్రెస్	91	186	95	40.81	38.24	-2.37
తెరాస	-	26	26	-	6,.63	6.63
సిపిఐ	0	6	6	1.62	1.53	-0.09
సిపిఎం	2	9	7	1.7	1.97	0:27
కాంగ్రెస్ కూటమి	**93**	**227**	**134**	**43.93**	**48.37**	**4.44**
దేశం	180	47	-133	43.97	37.03	-6.81
భాజపా	12	2	-10	3.67	2.63	-1.04
దేశం కూటమి	**192**	**49**	**-143**	**47.54**	**39.69**	**-7.85**
బిఎస్పి	0	1	1	0.18	1.25	1.07
ఎంఐఎం	4	4	0	1.08	1.04	-0.04
జనతా	0	2	2	-	0.85	.85
సమాజ్‌వాది	0	1	1	0.03	0.27	.24
ఇతర పార్టీలు	0	0	0	2.46	1.98	-0.48
స్వతంత్రులు	5	10	5	4,78	6.55	1.77
ఇతరులు	9	18	9	8.53	11.94	3.41

ఏ పార్టీకి ఏ కులానికి ఎన్ని అసెంబ్లీ టిక్కెట్లు ఇచ్చింది

ఓసీలు	దేశం	భాజాపా	కాంగ్రెస్	తెరాస	సీపీఎం	సీపీఐ
రెడ్డి	55	9	75	18	2	3
కమ్మ	44	2	26	0	1	0
వెలమ	14	2	5	4	0	0
కాపు	15	2	22	0	0	0
క్షత్రియ	7	0	9	0	0	0
వైశ్య	4	2	3	0	0	0
బ్రాహ్మణ	1	1	2	1	0	0
ఇతరులు	3	1	4	0	0	0
మొత్తం	**143**	**19**	**146**	**23**	**3**	**3**
ఎస్సీలు						
మాదిగ	16	0	10	3	1	0
మాల	23	1	21	4	1	1
మొత్తం	**39**	**1**	**31**	**7**	**2**	**1**

బీసీలు	దేశం	భాజాపా	కాంగ్రెస్	తెరాస	సీపీఎం	సీపీఐ
ఈడిగ/గౌడ	9	1	2	1	0	0
పద్మశాలి	7	2	3	1	0	0
కొప్పులవెలమ	6	0	5	0	0	0
ముదిరాజ్	3	0	1	3	0	0
మున్నూరుకాపు	7	1	3	0	0	0
తూర్పుకాపు	8	0	7	0	0	0
యాదవ	8	0	4	1	1	0
బలిజ	3	0	6	0	0	0
కళింగ	2	0	3	0	0	0
బోయ/వాల్మీక	2	0	1	0	0	1
ఇతరులు	8	1	8	2	0	0
మొత్తం	**63**	**5**	**43**	**8**	**1**	**1**

కొత్త ప్రభుత్వం ముందు సవాళ్లు

– వి. కొమరయ్య

...ంద్రబాబు నాయుడు తొమ్మిది సంవత్సరాల పాలన మునిగిపోయి,
వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం
...క్కడంతో పాలనలో ఏదో మార్పు ఉండబోతోందనే ఆకాంక్షలు
...లో పెల్లుబుకుతున్నాయి. నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ పాలన చేదు
...వాలు ఉన్నా, కాంగ్రెస్ ప్రజానుకూల పాలన ఇవ్వడంలో గతంలో
...మైందని తెలిసినా ప్రజలు ఇవాళ కాంగ్రెస్ పట్ల ఆశలు పెంచుకుని
...రు. తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం ప్రజాకంటక పాలనను
...దోసిన కాంగ్రెస్ ప్రజానుకూల పాలన ఇవ్వక తప్పదని, కాంగ్రెస్
...నుంచి తగిన గుణపాఠాలు నేర్చుకుంటుందని ప్రజలు ఆశిస్తున్నారు.
...ు సంపన్నుల, బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసమే నడిచిన
...్మది సంవత్సరాల పాలన అంతమై,
...కు భిన్నంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం,
...ప్రయోజనాల కోసం పాలన
...భమవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

ఇటువంటి నేపథ్యంలో అధికారానికి
...ందువల్ల వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం
...దు మామూలుగా ఉండే వాటికన్నా
...వ సవాళ్లున్నాయి. ఎన్నికలలో
...ండంగా వ్యక్తమైన జనాదేశానికి
...వుగా పాలనను తీర్చిదిద్దడం ఒక
...్యమైన సవాలు కాగా, తొమ్మిది
...్సరాలుగా అధికారపక్షం అడుగులకు
...గులొత్తుతూ, భయంకరమైన అవినీతిలో, ఆశ్రిత పక్షపాతంలో, అధికార
...నియోగంలో కూరుకుపోయిన అధికార వర్గం కొత్త మార్పులను
...స్తుందా, సాగనిస్తుందా అనేది మరొక పెద్ద సవాలు. వేలాది కోట్ల
...యల ప్రజాధనాన్ని కైంకర్యం చేసిన తెలుగుదేశం ప్రభుత్వాధినేతలు
... ప్రభుత్వం తమ అక్రమాలు బైటపెట్టకుండా ఏయే ఆటంకాలు
...్తారో, ఆ ఆటంకాలను ఎదిరించి కొత్త ప్రభుత్వం ఎట్లా ముందుకు
...తుందో మరొక పెద్ద సవాలు.

ఈ వ్యాసం రాస్తున్న సమయానికి రాజశేఖరరెడ్డి ప్రభుత్వం
...రానికి వచ్చి దాదాపు నెల కావస్తోంది. ఒక ప్రభుత్వ పనితీరును
...ంచడానికి ఈ సమయం సరిపోకపోవచ్చు. కాని ప్రభుత్వ పనితీరు
... అర్థం చేసుకోవడానికి అది సరిపోతుంది. ఇప్పటివరకు వ్యక్తమైన
...ల ప్రకారం ప్రభుత్వం ఉదాత్తమైన ఆదర్శాలనే ప్రకటిస్తోంది. కాని
...లో ఆ ఆదర్శాలను చేరుకునే దిశలో మొదటి అడుగులు కూడా
వేస్తున్నట్టు కనబడడం లేదు. కొన్నిరంగాలలోనైతే వేస్తున్న అడుగులు వ్యతిరేక దిశలోనే సాగుతున్నాయి. అయినా ఇంకా ప్రభుత్వానికి తన ఆచరణను సరిదిద్దుకునే అవకాశం ఉందని, గత ప్రభుత్వానికి భిన్నంగా సరైన, ప్రజానుకూలమైన నిర్ణయాలు తీసుకుని, అమలు చేసే శక్తి ఉందని ఆశించవచ్చు. ఆ ఆశాభావంతోనే ఈ ప్రభుత్వం ముందు ఉన్న సవాళ్ళేమిటో, వాటిని ఎట్లా పరిష్కరించుకోవచ్చునో చర్చించవలసి ఉంది.

> చంద్రబాబునాయుడు ప్రభుత్వం అపజయం పాలుకావడానికి ఉన్న అనేక కారణాలలో ప్రపంచీకరణ విధానాలు, హిందూత్వ అనుకూలత కూడా ప్రధానమైనవే. నిజానికి ప్రపంచీకరణ విధానాలను ఈ దేశంలోకి తీసుకువచ్చినది కాంగ్రెసే పార్టీయే. అయినప్పటికీ బాబ్రీ మసీదు ద్వారాలు తెరిపించి, అది కూల్చబడడానికి మార్గం సుగమం చేసింది కాంగ్రెసే పార్టీయే. అయినప్పటికీ ఇటీవలి కాలంలో ఈ రెండు పరిణామాలు ప్రమాదాన్ని ఆ పార్టీ ఎంతో కొంత గుర్తించినట్టు కనబడుతున్నది.

రాజశేఖరరెడ్డి ప్రభుత్వం చేయవలసిన పనులను రెండు రకాలుగా విభజించి చూడవచ్చు. మొదటివి, పాత ప్రభుత్వం చేసిన అక్రమాలను సరిదిద్దే పనులు, రెండవ రకంవి, తనంతట తనుగా కొత్త ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం, ప్రజాప్రయోజనాల కోసం చేయవలసిన పనులు, మొదటి రకం పనులు చేయడాన్ని కక్షసాధింపుగా అర్థం చేసుకోనవసరం లేదు. ప్రజల కోసం పని చేయవలసిన ప్రభుత్వం ప్రజాకంటకంగా మారి ప్రజావ్యతిరేక చర్యలెన్నో చేపట్టిన ఫలితంగా పెల్లుబికిన ప్రజాగ్రహం పాత ప్రభుత్వాన్ని తొలగించాలి. అంటే ఆ ప్రజావ్యతిరేక చర్యలను వెనక్కి తీసుకోవాలనేదే జనాదేశం. ఆ జనాదేశాన్ని పాటించకపోవడం ద్రోహం అవుతుంది గాని పాటించడం కక్షసాధింపు కాదు.

అంతేకాదు, ప్రపంచవ్యాప్తంగానే ఏ దేశంలోనైనా కొత్త ప్రభుత్వాలు పాత ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించి చేర్పులు, మార్పులు చేయడం ఆనవాయితీగానే ఉంది. ఆ చేర్పులు, మార్పులు ఒక ముఠా ప్రయోజనాల స్థానంలో మరో ముఠా ప్రయోజనాల కోసం సాగేవిగా ఉండడం తప్పుగాని అసలు సమీక్షే, సవరణే తప్పుకాదు. అందులోనూ పాత ప్రభుత్వాన్ని ఇంత పెద్ద ఎత్తున ఓడించిన జనాదేశం ఆ పాత నిర్ణయాల పట్ల తమ వ్యతిరేకతను నిరసనను ప్రకటించినప్పుడు, దాన్ని గౌరవించకపోవడం అన్యాయమే అవుతుంది.

పాత ప్రభుత్వ నిర్ణయాలలో కనీసం ప్రధానమైన వాటినైనా కొత్త ప్రభుత్వం పరీక్షకు పెట్టవలసి ఉంటుంది. ముఖ్యంగా తాము ప్రతిపక్షంగా ఉన్నప్పుడు తీవ్రంగా విమర్శించిన అంశాలనైనా ప్రస్తుతం సమీక్షించి నిజానిజాలు ప్రకటించవలసి ఉంటుంది. తెలుగుదేశం ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలలో లెక్కకు మించిన కుంభకోణాలలో ఇరుక్కుంది.

వేలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అధికారపార్టీ నాయకులు తమ సొంత బొక్కసాలకు తరలించుకున్నారు. రాష్ట్రంలో అత్యున్నత అధికార పీఠం నుంచి అట్టడుగు స్థాయి దాకా అవినీతి బహిరంగంగా, విశృంఖలంగా రాజ్యం చేసింది. అధికార పార్టీ శాసనసభ్యులు, మంత్రులు, ముఖ్యమంత్రి వందల, వేల కోట్ల రూపాయలను పోగు చేసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల అవినీతికి అవధులు లేకుండా పోయాయి. ప్రశాసన నగర్, జూబ్లీహిల్స్‌లలో భవనాలు, ఆస్తులు చూస్తేనే, గత తొమ్మిది సంవత్సరాలలో రాష్ట్రంలో అధికార వర్గం ఎంత పెద్ద ఎత్తున అక్రమార్జనకు తలపడిందో అర్థమవుతుంది. రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టి విదేశీ సంస్థల నుంచి తెచ్చిన వేలకోట్ల రూపాయల అప్పులు ఎటువంటి ఉత్పాదక వనరులుగా మారకుండా వ్యర్థమయిపోయాయి. ప్రతి పనిలోనూ పనికన్న ఎక్కువ ప్రచారానికి నిధులు దుబారా అయిపోయాయి. పారిశ్రామిక ప్రోత్సాహం పేరుతో కోట్లాది రూపాయల విలువైన ఆస్తులను, ప్రభుత్వంవైపు నుంచి సౌకర్యాలను, రాయితీలను, మినహాయింపులను బడా పారిశ్రామికవేత్తలకు అప్పగించడం జరిగింది.

ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్ర జనాభాలోని అత్యల్ప సంఖ్యాకులైన, ఐదు శాతానికి మించని సంపన్నుల, బహుళ జాతి సంస్థల ప్రయోజనాలకోసం పనిచేసింది. ప్రజాప్రయోజనాలను తుంగలో తొక్కింది. కొత్త ప్రభుత్వం మొట్టమొదట చేయవలసిన పని ఈ సంపన్న అనుకూలత ముద్రను తొలగించి ప్రజలందరికీ అన్ని అవకాశాలనూ సమానంగా అందిస్తాననే హామీ ఇవ్వడం, ఆ హామీని పరిపూర్తి చేయడానికి ప్రయత్నించడం.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ప్రధాన లక్షణమైన ఈ సంపన్న అనుకూలతను, ప్రజా వ్యతిరేకతను ప్రజలు 1999 నాటికి పూర్తిగా గుర్తించలేకపోయారు. అందువల్లనే ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీనే ఎన్నుకున్నారు. ఆ తర్వాత క్రమంలో ఆ స్వభావం బయటపడుతున్న కొద్దీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం, ప్రశ్నించడం, తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఆందోళన చేయడం ప్రారంభించారు. ఈ ప్రశ్నలను, వ్యతిరేకతను, ఆందోళనలను కనబడకుండా చేయడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నియంతృత్వ విధానాలను చేపట్టింది. పౌరహక్కుల గొంతు పూర్తిగా నులిమివేసింది. ప్రజా ఉద్యమాల మీద నిషేధాలను, నిర్బంధాలను, కుట్రపూరిత అణచివేత విధానాలను కొనసాగించింది. విప్లవోద్యమ కార్యకర్తలను వందలాదిగా చంపివేయడంతో పాటు అతిచిన్న, న్యాయమైన ఆందోళనల మీద కూడా ఉక్కుపాదం మోపింది. పోలీసు అధికారులకు సర్వాధికారాలు ఇచ్చి ప్రజలను చంపితే, అణచివేస్తే పారితోషికాలు ఇచ్చే అనాగరిక విధానాన్ని చేపట్టింది. ఈ ఊపిరి సలపలేని స్థితికి వ్యతిరేకంగా ప్రజలు ప్రస్తుత తీర్పు ఇచ్చారు.

కనుక పౌరహక్కుల పునరుద్ధరణ కొత్త ప్రభుత్వపు తక్షణ కర్తవ్యాలలో ఒకటి కావాలి. ప్రజలకు వాక్సభా స్వాతంత్ర్యాలు ఉండడం, భావ ప్రకటనా స్వేచ్ఛ ఉండడం, ప్రజాస్వామిక పాలనకు మొదటి షరతు అని కొత్త ప్రభుత్వం గుర్తించాలి. పౌరహక్కులను తొక్కిపెట్టి, జనగళాన్ని మూసిపెట్టి, సమస్యలు బైటికి కనబడకుండా చేసినంత మాత్రాన అసలు సమస్యలు లేకుండా పోవని, అలా మూసిపెట్టిన సమస్యలు ఎప్పుడో ఒకసారి విస్ఫోటకంగా బైటికి తన్నుకువస్తాయని 2004 ఎన్నికల అనుభవంతోనైనా కొత్త ప్రభుత్వం గుర్తించాలి.

చంద్రబాబునాయుడు ప్రభుత్వం అపజయం పాలుకావడానికి ఉన్న అనేక కారణాలలో ప్రపంచీకరణ విధానాలు, హిందూత్వ అనుకూలత కూడా ప్రధానమైనవే. నిజానికి ప్రపంచీకరణ విధానాలను ఈ దేశంలోకి తీసుకువచ్చినది కాంగ్రెస్ పార్టీయే. అయినప్పటికీ బాబ్రీ మసీదు ద్వారాలు తెరిపించి, అది కూల్చబడడానికి మార్గం సుగమం చేసింది కాంగ్రెస్ పార్టీయే. అయినప్పటికీ ఇటీవలి కాలంలో ఈ రెండు పరిణామాలు ప్రమాదాన్ని ఆ పార్టీ ఎంతో కొంత గుర్తించినట్టు కనబడుతున్నది. విద్యుత్ ఛార్జీల పెంపుదల వ్యతిరేక ఆందోళనలో స్వయంగా పాల్గొన్న రాజశేఖరరెడ్డి ప్రపంచీకరణ విధానాలు ప్రజల మీద ఎటువంటి దుష్ప్రభావం చూపుతున్నాయో గ్రహించాలి. గుజరాత్ మారణకాండ తర్వాత హిందూత్వ ఎంత ప్రమాదకరంగా హంతకస్వభావంతో పెచ్చరిల్లుతున్నదో గుర్తించాలి. అందువల్ల ప్రపంచీకరణ హిందూత్వకు ప్రతినిధులుగా ముందుకు వస్తున్న తెలుగుదేశం ఎన్‌డిఎ పక్షాలను నిలువరించే, ప్రతిఘటించే ఓడించే కర్తవ్యాన్ని కొత్త ప్రభుత్వం చేపట్టాలి.

ఈ ప్రతిఘటనా, ప్రతికూల కర్తవ్యాలన్నీ ఒక ఎత్తు కాగా రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడే సంక్షేమ, అభివృద్ధి, అనుకూల కర్తవ్యాలను చేపట్టడం, త్వరితగతిన నిజాయితీతో పూర్తి చేయడం కొత్త ప్రభుత్వం ముందున్న ముఖ్యమైన సవాల్.

గత తొమ్మిది సంవత్సరాల్లో రాష్ట్రంలో వ్యవసాయరంగం ముందుకు అడుగువేయక పోగా క్షీణించింది. పారిశ్రామికాభివృద్ధిలో అంకెలు ఏమి చెప్పినా వాస్తవికంగా నిరుద్యోగం పెరిగింది. ఉద్యోగ కల్పన తరిగిపోయింది. పారిశ్రామికాభివృద్ధిలో రాష్ట్రం పొరుగు రాష్ట్రాలకన్నా వెనుకబడిపోయింది. సేవారంగంలో అంకెల గారడీతో రాష్ట్రం ముందుకు పోయినట్టు ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఆ అభివృద్ధి రాష్ట్ర ఖజానాకు గాని, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కాని ఏ దోహదం చేయలేదు. సేవారంగంలో పెట్టుబడులు, రాబడులు చెప్పుకోదగినంతగా పెరిగినప్పటికీ అవన్నీ ఆయా పెట్టుబడిదారుల సొంత ఖజానాల్లోకి వెళ్ళాయి. పన్ను మినహాయింపులు, రాయితీల వల్ల ఆ రాబడుల మీద కనీస పన్నులు కూడా రాష్ట్రఖజానాకు చేరలేదు.

అంటే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి ఉపయోగకరమైన పద్ధతిలో ఆర్థికాభివృద్ధి జరగలేదు. వ్యవసాయ,

(మిగతా 32వ పేజీలో)

స్టాక్ మార్కెట్ - ఎన్నికల ప్రభావం

- గుడిపూడి విజయరావు

భారత్ స్టాక్ మార్కెట్ మరోసారి సంచలనం సృష్టించింది. గతంలో అనేక పర్యాయాలు స్టాక్ మార్కెట్ పరిణామాలు బిజినెస్ పత్రికల్లోనే కాకుండా సాధారణ వార్తా పత్రికల్లో సైతం పతాక శీర్షికలకెక్కాయి. అయితే అప్పటి సందర్భాలు వేరు, ఇప్పటి సందర్భం వేరు. దేశంలో సరళీకృత ఆర్థిక విధానాల తొలిరోజుల్లో హర్షద్ మెహతా స్టాక్ మార్కెట్‌ను అతలా కుతలం చేశాడు. ఆ సంక్షోభంలో స్టాక్ మార్కెట్ ఒక్కసారిగా కుప్పకూలి అమాయకులైన సాధారణ ఇన్వెస్టర్లు సర్వస్వం కోల్పోయారు. ఆ తర్వాత కేతన్ పారేఖ్ కుంభకోణమూ దాదాపు ఇలాంటిదే. ఇటీవల కాలంలో సంజయ్ అరోరా అనే ఘరానా మోసగాడు కూడ స్టాక్ మార్కెట్‌ను ముంచేశాడు.

ఇప్పుడు తాజాగా స్టాక్ మార్కెట్ అనూహ్యమైన రీతిలో కుప్పకూలింది. అయితే దీనికి కారణం ఆర్థిక కుంభకోణాలు కావు. రాజకీయ పరిణామాలు. కేంద్రంలో బి జె పి నాయకత్వంలోని ఎన్ డి ఏ పరాజయం పాలవుతుందని ఎగ్జిట్ పోల్స్ సూచించడంతోనే ఈ పతనం ప్రారంభమయింది. ఒక్క రోజులో బొంబాయి స్టాక్ మార్కెట్ సెన్సిటివ్ ఇండెక్స్ (సెన్సెక్స్) దాదాపు 200 పాయింట్లు తగ్గిపోవడంతో షేర్ల మార్కెట్ విలువ రు. 55,000 కోట్లు పడిపోయింది. దీనితో వెంకయ్య నాయుడు లాంటి బి జె పి నాయకులు చూశారా బి జె పి ఓడిపోతుందని ఎగ్జిట్ పోల్స్ చెబితేనే ఇన్ని వేల కోట్ల నష్టం వాటిల్లింది. ఇక నిజంగానే ఓడిపోతే ఏం జరుగుతుందో ఆలోచించుకోవాలని ఓటర్లను భయపెట్టారు.

> ఏ సమాజంలో అయినా సంపద అనేది భూములు, ఫ్యాక్టరీలు, భవనాలు లాంటి రూపాల్లో ఉంటుంది. కాని ఈ షేర్లనేవి ఆస్తిమీద హక్కుపత్రాలు మాత్రమే. వీటి ధర పెరిగినా, తగ్గినా వాస్తవంగా సంపద పెరగడం తరగడం జరగదు. స్టాక్ మార్కెట్ పడిపోతే దాని ప్రభావంతో నూతన పెట్టుబడులు ఏర్పాటవడం తగ్గిపోతుందని, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రాక నిలిచి పోతుందని భయపడటంలో కూడ వాస్తవం లేదు.... సంచలనాలకు కారణమయిన భారత స్టాక్ మార్కెట్‌లో కేవలం 1.15 శాతం కుటుంబాలు మాత్రమే పెట్టుబడులు పెడుతున్నాయి. వీరు కూడ ప్రధానంగా పట్టణ ప్రాంతాలకు చెందిన వారే. విస్తారమైన ప్రజానీకానికి స్టాక్ మార్కెట్లతో ఎలాంటి సంబంధంలేదు. అందుచేత స్టాక్ మార్కెట్ పరిణామాలు మీడియా చెబుతున్నంతగా భయపడాల్సినవి కావు.

తీరా తుది ఫలితాలు బి జె పి కి వ్యతిరేకంగానే వచ్చాయి. ఎన్ డి ఏ ఓటమి పాలయింది. ఈ ఓటమి తథ్యమని తేలడంతోనే స్టాక్ మార్కెట్ మరోసారి కుప్పకూలింది. కాంగ్రెస్ నాయకత్వంలో స్థిరమైన మరో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని స్పష్టం కావడంతో స్టాక్ మార్కెట్ పుంజుకుంది. అయితే ఈ ప్రభుత్వం వామపక్షాల మద్దతుపై తప్పనిసరిగా ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సమయంలో వామపక్షాల నాయకులు కొందరు ప్రభుత్వ ఆస్తులను తెగనమ్మడం కోసమే ఏర్పాటయిన డిజిన్వెస్ట్‌మెంట్ శాఖను రద్దుచేయడం ఉత్తమమని ప్రకటించారు. ఇలాంటి 'బాధ్యతారహిత' ప్రకటనలకు ప్రతిస్పందనగా సెన్సెక్స్ రికార్డు స్థాయిలో ఒకేరోజు 500 పాయింట్లకు పైగా పడిపోయింది. దీని ఫలితంగా షేర్ మార్కెట్ రు.లక్ష కోట్లు నష్టపోయింది. ఇంతటి భారీ నష్టం తీవ్ర సంచలనం సృష్టించింది. మన్మోహన్ సింగ్ సాంత్వన వచనాలు మార్కెట్‌ను కొంత చల్లబరిచాయి. దేశంలో సరళీకృత విధానాలకు శ్రీకారం చుట్టిన మన్మోహన్ సింగే ప్రధాని కానున్నారన్న వార్తలు మార్కెట్‌ను ప్రోత్సహించాయి. ఒకప్పటి 'కలల బడ్జెట్' రూపశిల్పి చిదంబరం ఆర్థిక మంత్రి కావడంతో మార్కెట్ మరింత పుంజుకుంది. ఆ తర్వాత కాంగ్రెస్ వామపక్షాల కనీస ఉమ్మడి కార్యక్రమం వెల్లడి మరోసారి స్టాక్ మార్కెట్ పతనానికి కారణమయింది. ఈ కార్యక్రమంలోని కొన్ని అంశాలు పెట్టుబడులను నిరుత్సాహపరిచే విధంగా ఉండటమే దీనికి కారణమని ప్రచారం జరిగింది.

రాజకీయ పరిణామాలకు స్టాక్ మార్కెట్ ఇంతగా స్పందించడం మన దేశంలో బహుశా ఇదే ప్రథమం. రాజకీయ పరిణామాలకు స్టాక్ మార్కెట్ హెచ్చు తగ్గులకు ఇంత సన్నిహిత సంబంధం ఉందా అన్న ఆశ్చర్యం కూడ దీనివల్ల కలుగుతుంది. దీనిలో వాస్తవమెంత అన్న దాన్ని మనం పరిశీలించాల్సి ఉంది. అంతే కాదు అందరూ సాధారణంగా భావిస్తున్నట్లు నిజ ఆర్థిక వ్యవస్థకు స్టాక్ మార్కెట్‌కు ఉన్న సంబంధం ఎలాంటిది అన్న అంశాన్ని కూడా చూడాలి. ఈ సంబంధ బాంధవ్యాలను అందరూ అర్థం చేసుకోవాలంటే కొందరికి పునరుక్తి అనిపించినా స్టాక్ మార్కెట్ గురించి కొన్ని ప్రాథమిక అంశాలను ముందుగా చెప్పుకోవాల్సి ఉంటుంది.

స్టాక్ మార్కెట్ అంటే వివిధ కంపెనీల షేర్ల అమ్మకాలు, కొనుగోళ్లు జరిగే ప్రదేశం. షేర్లంటే ఆయా కంపెనీల ఆస్తులపై హక్కుపత్రాలు. కంపెనీల స్థాపకులు షేర్లను ముందుగా ప్రాథమిక మార్కెట్లోకి విడుదల చేస్తారు. వాటిని ఎవరైనా కొనుగోలు చేయవచ్చు. షేర్లు కలిగిన వారు వాటిని తమకు అవసరమైనప్పుడు అమ్ముకోవచ్చు. అలాగే డబ్బున్న వారు తమకు ఇష్టం వచ్చిన కంపెనీల షేర్లను ఇష్టం వచ్చినపుడు కొనుక్కోవచ్చు కూడ. ఇలాంటి లావాదేవీలను సెకండరీ మార్కెట్ అంటారు. అదే స్టాక్ మార్కెట్. అయితే ఈ షేర్ల ధరలు ఎలా నిర్ణయమవుతాయి? లాభాలు గడించే కంపెనీలు ఏటా తమ లాభాల్లో కొంత భాగాన్ని డివిడెండ్ల రూపంలో షేర్ హోల్డర్లకు పంపిణీ చేస్తుంటాయి. ఈ డివిడెండ్ల పరిమాణాన్ని బట్టి ఆ షేర్ల మార్కెట్ విలువ నిర్ణయమవుతూ ఉంటుంది. అధికంగా లాభాలు ఆర్జించే కంపెనీల షేర్ ధరలు పెరుగుతూ ఉంటే, నష్టాల పాలయ్యే

కంపెనీల షేర్ ధరలు తగ్గిపోతూ ఉంటాయి. ఏ కంపెనీ లాభాలు పెరుగుతాయి, ఏ కంపెనీ నష్టాల బారిన పడుతుంది అన్న వూహాగానాల ఆధారంగా కూడ షేర్ల ధరలు నిర్ణయమవుతుంటాయి. దీన్నే స్పెక్యులేషన్ అని అంటారు. వూహాగానాల ఆధారంగా షేర్ల ధరలు నిర్ణయమవడమే కాకుండా, అసలు తన వద్ద షేర్లు లేకుండానే అమ్మడానికి, డబ్బు లేకుండానే షేర్లు కొనుగోలు చేయడానికి కూడ ఈ స్పెక్యులేషన్ అవకాశం కల్పిస్తుంది. ఈ స్పెక్యులేషన్‌కు పాల్పడేవారు పెద్దఎత్తున లాభాలను ఆర్జిస్తుంటారు. ఉదాహరణకు ఒక కంపెనీ షేర్ ధర పడిపోతూఉంటే తమవద్ద షేర్లు వాస్తవంగా లేనప్పటికీ అమ్ముతానని ఒప్పందం కుదుర్చుకొని ఆ షేర్లధర మరింతగా పడిపోయినపుడు మార్కెట్ నుండి కొనుగోలు చేసి ఆ షేర్లను అప్పగించి ఆ ధరలో తేడాను లాభంగా ఆర్జిస్తారు. ఇలా మార్కెట్ అధోముఖంగా పయనిస్తున్నపుడు లావాదేవీలు నిర్వహించి లాభాలు గడించే వారిని 'బేర్లు' అని అంటారు. దీనికి భిన్నంగా మార్కెట్ వూర్ధ్వ ముఖంగా పయనిస్తున్నపుడు షేర్లు కొనుగోలు చేసి ఆ తర్వాత మరింత ధర పెరిగినపుడు అమ్మి లాభాలు సంపాదించే వారిని 'బుల్స్' అని అంటారు. స్టాక్ మార్కెట్‌లో ఏ కంపెనీ షేరు ధర పెరిగితే ఆ కంపెనీ పరిస్థితి బాగా ఉన్నట్లు లెక్క. ఏ రంగానికి చెందిన కంపెనీల షేర్ ధరలు పెరిగితే ఆ రంగం పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లు లెక్క. అత్యధిక కంపెనీల షేర్ ధరలు పెరిగి మొత్తం స్టాక్ మార్కెట్ వూర్ధ్వ ముఖంగా పయనిస్తున్నపుడు ఆర్థికవ్యవస్థ అంతా సుభిక్షంగా ఉందని భావిస్తారు. స్టాక్ మార్కెట్ మొత్తం ఆర్థిక వ్యవస్థకు దర్పణం లాంటిదని సాధారణ అభిప్రాయం. స్టాక్ మార్కెట్ లావాదేవీల వల్ల ఆయా కంపెనీలకు నేరుగా ఏమీ డబ్బు లభించదు. అయినప్పటికీ ఆ కంపెనీ పరిస్థితి బాగా ఉందని స్టాక్ మార్కెట్ సూచిస్తున్నపుడు కొత్తగా షేర్లు విడుదల చేస్తే ఆదరణ అధికంగా ఉంటుంది. పెట్టుబడి పోగవుతుంది. అలాగే మొత్తం ఆర్థిక పరిస్థితి బాగా ఉందని మార్కెట్ సూచిస్తుంటే కొత్త కంపెనీలు రంగంలోకి దిగి షేర్లను విడుదల చేస్తాయి. అంటే సెకండరీ మార్కెట్ వూపుగా ఉంటే ప్రైమరీ మార్కెట్‌కు కూడ ప్రోత్సాహం లభిస్తుంది.

భారత దేశంలో ప్రధానమైనది బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్‌ఇ). దీనిలో కొన్ని వేల కంపెనీలు నమోదు చేసుకున్నాయి. శని, ఆదివారాలు, ఇతర శలవు దినాలు మినహా ఇక్కడ ప్రతిరోజు షేర్ల లావాదేవీలు జరుగుతాయి. ఈ స్టాక్ మార్కెట్ స్థితిగతులను ఎంపిక చేసిన కొన్ని ముఖ్యమైన కంపెనీల షేర్ల ధరలను బట్టి అంచనా వేస్తారు. 30 ప్రధానమైన కంపెనీల షేర్ల మార్కెట్ విలువ ఆధారంగా లెక్కించేది సెన్సిటివ్ ఇండెక్స్ (సెన్సెక్స్). ఆయా కంపెనీల షేర్ల లావాదేవీలసంఖ్య, పరిమాణం, ఆ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ వంటి అంశాల ఆధారంగా సెన్సెక్స్‌లో స్థానం లభిస్తుంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ అంటే ఆ రోజు మార్కెట్‌లో పలికిన ధరను ఆ కంపెనీ మొత్తం షేర్లతో గుణించగా వచ్చే మొత్తం. ఈ సెన్సెక్స్‌లో 30 కంపెనీలు ఒకే ప్రాధాన్యతా క్రమంలో ఉండవు. మార్కెట్‌లో వాటి ప్రాధాన్యతను బట్టి ఆ క్రమం కూడ మారుతుంటుంది. కొన్ని కంపెనీలు సెన్సెక్స్‌లో స్థానాన్ని కోల్పోవడం మరికొన్ని కొత్తగా స్థానాన్ని సంపాదించడం కూడ జరుగుతుంటుంది. తాజాగా 2004, జూన్ 1 న సెన్సెక్స్‌లో 12.26 శాతం వెయిటేజితో రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రథమస్థానంలో ఉంది. 9.69 శాతం వెయిటేజితో ఇన్ఫోసిస్ ద్వితీయ స్థానంలో ఉంది. ఇంకా ఎస్‌బిఐ, ఐటిసి, ఐసిఐసిఐ, ఐటిసి, టాటా స్టీల్, సత్యం కంప్యూటర్స్, రెడ్డి ల్యాబ్స్ లాంటి అనేక కంపెనీలు సెన్సెక్స్‌లో స్థానం కలిగి ఉన్నాయి. దేశంలో మరో ప్రధానమైనది నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ ఎస్ ఇ). ఇది పూర్తిగా కంప్యూటర్ ఆన్ లైన్ ద్వారా నిర్వహించబడే మార్కెట్. దీని తీరు తెన్నులను అంచనా వేయడానికి 50 కంపెనీల లావాదేవీలను సెన్సెక్స్ మాదిరిగానే పరిగణన లోకి తీసుకుంటారు. దీన్ని 'నిఫ్టీ' అంటారు. స్టాక్ మార్కెట్ లావాదేవీలను నియంత్రించడానికి, అక్రమాలు జరగకుండా అదుపు చేయడానికి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి) ను హర్షద్ మెహతా కుంభకోణం తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఇంతకు ముందు చెప్పుకున్నట్లు బేర్స్, బుల్స్ తమ లాభాలు పెంచుకోవడానికి స్పెక్యులేషన్‌కు పాల్పడతాయి. మార్కెట్‌ను కృత్రిమంగా పెంచడానికి, లేదా తుంచడానికి అవి ప్రయత్నిస్తాయి. ఆర్థిక పరిణామాలను, రాజకీయ పరిణామాలను తమ వూహాగానాలకు ఆధారంగా చూపుతుంటాయి. అంటే ఆ పరిణామాలకు అనుగుణంగా తమ స్పెక్యులేషన్‌ను మలుచుకుంటాయి. కాని ఇటీవల ఎన్నికలు, తదనంతర కాలంలో ఈ శక్తులు స్టాక్‌మార్కెట్‌ను కుప్పకూల్చడం ద్వారా మొత్తం రాజకీయ పరిణామాలనే తమ ప్రయోజనాలకు అనుగుణమైన రీతిలో మార్చడానికి ఒక రకంగా బ్లాక్ మెయిల్ ఎత్తుగడలకు పాల్పడ్డాయి. పది పన్నెండ్ల సరళీకృత విధానాల వల్ల ఏర్పడిన గుణాత్మకమైన మార్పు ఇది. సరళీకృత విధానాల్లో భాగంగా దేశంలోకి స్వేచ్ఛగా రావడానికి, పోవడానికి అనుమతించ బడిన విదేశీ మదుపు సంస్థలు, స్టాక్ మార్కెట్ లావాదేవీలు నిర్వహించే దేశంలోని బడా ప్రైవేట్ ఆర్థిక సంస్థలు ఈ పరిణామాల్లో ప్రధాన పాత్ర వహించాయి. వీరికి సలహాదార్లుగా ఉన్న విదేశీ బ్రోకరేజి సంస్థలూ దీని వెనుక ఉన్నాయి.

స్టాక్ మార్కెట్ ఈ విధంగా కుప్పకూలడంతో చాలా మంది కొంపలంటుకున్నట్లు బెంబేలెత్తి పోతున్నారు. మీడియా ప్రచారం కూడ దీన్ని ప్రోత్సహించే విధంగా ఉంది. కాని దీని వల్ల నిజంగా ఏమైనా నష్టాలున్నాయా అన్న అంశాన్ని పరిశీలించాల్సి ఉంది. మొట్టమొదటగా క్యాపిటల్ మార్కెటైజేషన్ కొన్ని లక్షల కోట్ల రూపాయలు తగ్గిపోవడం గురించి హడిలి పోతున్నారు. అదంతా నిజంగా నష్టపోయామన్న రీతిలో ప్రచారం జరుగుతున్నది. కాని అది షేర్ల మార్కెట్ విలువ మాత్రమే. షేర్లు అమ్ముకున్న వాళ్లు మాత్రమే దీనివల్ల నష్టపోయే అవకాశం ఉంది. ఈ కాలంలో అనేక కంపెనీల షేర్ల ధరలు తగ్గిపోయినప్పటికీ అమ్మకాల పరిమాణం మాత్రం తక్కువగానే ఉన్నదని వివరాలు తెలుపుతున్నాయి. అంతే కాదు ఏ సమాజంలో అయినా సంపద అనేది భూములు, ఫ్యాక్టరీలు, భవనాలు లాంటి రూపాల్లో ఉంటుంది. కాని ఈ షేర్లనేవి ఆస్తిమీద హక్కుపత్రాలు మాత్రమే. వీటి ధర పెరిగినా, తగ్గినా వాస్తవంగా సంపద పెరగడం తరగడం జరగదు. స్టాక్ మార్కెట్ పడిపోతే దాని ప్రభావంతో నూతన పెట్టుబడులు ఏర్పాటవడం తగ్గిపోతుందని, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రాక నిలిచి పోతుందని భయపడటంలో కూడ వాస్తవం లేదు. ఉదాహరణకు 1991-92 నుండి 2001-02 మధ్యకాలంలో

రత స్టాక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ నాలుగు రెట్లు పెరిగితే, ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు కేవలం రెట్టింపు మాత్రమే పెరిగాయి.

స్టాక్ మార్కెట్ ఈ కాలంలో ఇంతగా పడిపోవడానికి కేవలం జకీయపరిణామాలను ప్రభావితం చేయాలన్న విదేశీ మదుపు సంస్థల, శీయ బడా పెట్టుబడి సంస్థల వత్తిడి మాత్రమే కారణం కాదు. భారత శంలోనే కాకుండా దాదాపు అన్ని ఆసియా దేశాలలోను స్టాక్ మార్కెట్లు లకాలంనుండే అధోముఖంగా పయనిస్తున్నాయి. సంపన్న దేశాలలో ఖ్యంగా అమెరికాలో వడ్డీ రేటు అతితక్కువగా ఉండటంతో అధిక డ్డీరేట్ల కాశపడి ఆసియా మార్కెట్లలోకి పెద్దఎత్తున ప్రవేశించిన ంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడులు మళ్లీ అక్కడ పరిస్థితి క్కబడుతున్నదన్న సూచనలు కనిపించడంతో అంతే పెద్దఎత్తున ష్క్రమించడం దీనికి ప్రధాన కారణం. అలాగే పెరుగుతున్న చమురు రలు, చైనా ఆర్థిక పరిస్థితి కొంత నెమ్మదించి అక్కడ గిరాకీ గ్గిపోతుందన్న ఇతర ఆసియా దేశాల ఆందోళన కూడ కారణమే. ంపన్న దేశాల స్టాక్ మార్కెట్లతో పోల్చుకున్నపుడు భారత స్టాక్ మార్కెట్ రిమాణం చాల తక్కువ. వందల కోట్ల డాలర్ల పెట్టుబడులు కలిగిన దేశీ మదుపు సంస్థలకు ఇలాంటి మార్కెట్‌ను ఎత్తడం ఎంత తేలికో, తర్వాత కుదేయడమూ అంతే తేలిక. అందుచేతనే గత కొన్నేళ్లుగా జ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలో ఉన్నప్పటికీ విదేశీ మదుపు సంస్థల ట్టుబడులు ఇబ్బడి ముబ్బడిగా రావడంతో స్టాక్ మార్కెట్ విపరీతంగా రిగింది. గత ఏడాది కాలంలో 100 కోట్ల డాలర్ల విదేశీ మదుపు ంస్థల నిధులు దేశంలో ప్రవేశించాయి. కాని ఇటీవల కాలంలో జి డి 7 శాతానికి పైగా పెరిగిందని దేశమంతా సుభిక్షంగా ఉందని ప్రచారం ంత మారుమ్రోగినా ఈ పెట్టుబడులు మాత్రం బయటకెళ్లి పోతూనే న్నాయి. దీనితో స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోతున్నది. కేవలం ఒక్క త మే మాసంలోనే రు.3250 కోట్ల విదేశీ మదుపు సంస్థల పెట్టుబడులు రలిపోయాయి.

ఇటీవలి స్టాక్ పరిణామాల్లో దిగ్భ్రాంతిగొలిపే నూతన అంశం డే ేడింగ్‌లో స్పెక్యులేషన్ తారా స్థాయికి చేరడం. 'చీకటి సోమవారం' ని పిలిచిన మే 17వ తేదీన బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ సెన్సెక్స్ ఒకానొక శలో 820 పాయింట్ల వరకు దిగజారింది. ఆ తర్వాత కొంత పుంజుకొని ుత్తం మీద 564 పాయింట్ల తగ్గుదల నమోదయింది. 1992లో హర్షద్ ెహతా కుంభకోణం సమయంలో నమోదయిన 570 పాయింట్ల తగ్గుదల ంటే ఇది తక్కువే అయినప్పటికీ రోజు మధ్యలో ఆనాడు ఇంత కనిష్ట గ్గుదల జరగలేదు. అసలీ 'డే ట్రేడింగ్' అంటే ఏమిటి? మార్కెట్ వేగంగా తనమవుతున్నప్పుడు తన వద్ద షేర్లు లేనప్పటికీ అమ్మివేయడం, అదే ోజు వాటి ధర భారీగా పతనమయినప్పుడు మళ్ళీ అదే మొత్తం షేర్లకు ొనుగోలు చేయడాన్ని, మార్కెట్ వేగంగా పెరుగుతున్నప్పుడు దీనికి న్నమైన రీతిలో తొలుత కొనుగోలు చేసి ఆ తర్వాత అమ్మడాన్ని 'డే ేడింగ్' అంటారు. దీని 'డే ట్రేడింగ్' అనడం కంటే 'పగటిపూట దోపిడీ' ంటే బావుంటుందేమో. షేర్లేమీ లేకుండానే ఒక్క రోజులో కోట్లు డించడానికి ఇది వీలు కల్పిస్తుంది. డే ట్రేడింగ్‌కు బడా సంస్థలు మాత్రమే పాల్పడగలుగుతాయి. ఇలాంటి అక్రమాలను అడ్డుకోవలసిన 'సెబి' స్పెక్యులేషన్‌ను మరింత ప్రోత్సహిస్తున్నది. ఒక్కో మదుపరి తాను బ్రోకరు వద్ద ఉంచిన డబ్బుకు పది రెట్లు మొత్తానికి ఒక్కరోజులో అమ్మకాలు కొనుగోళ్ళు ఆర్డర్లు చెయ్యడానికి సెబి అనుమతిస్తున్నది. అంటే కోటి రూపాయలు బ్రోకరు వద్ద ఉంచిన వ్యక్తి రు.10 కోట్లకు లావాదేవీలు నిర్వహించవచ్చు. మే 17వ తేదీన స్టాక్ మార్కెట్ పది శాతం కన్నా ఎక్కువ పడిపోయినప్పుడు ట్రేడింగ్ రెండుసార్లు ఆగాల్సి వచ్చింది. ఇది నిజంగా అసాధారణ సంఘటన. అయినప్పటికీ ఆ మరుసటి రోజు యథావిధిగా ట్రేడింగ్‌ను 'సెబి' కొనసాగనిచ్చింది. 2001 సెప్టెంబరు 11 ఘటన తర్వాత స్టాక్ మార్కెట్ కుప్పకూలుతుండగా ఆ వారంలో మిగతా మూడు రోజులూ ట్రేడింగ్‌నే నిలిపివేసిన అమెరికా లాంటి సంపన్న దేశాల అనుభవాన్ని కూడా 'సెబి' పరిగణనలోకి తీసుకోలేదు. అంతెందుకు, 'చీకటి సోమవారం'కు ముందే స్టాక్ మార్కెట్ వేగంగా పతనమవుతున్నప్పటికీ 'సెబి' ఛైర్మన్ బాజ్‌పాయ్ విదేశాలకు పయనం కట్టారు. సోమవారంనాడు ఆయన సౌదీలో ఉన్నారు. 'సెబి' తగు జాగ్రత్తలు తీసుకొని ఉన్నట్లయితే స్టాక్ మార్కెట్ ఇంతటి భారీ పతనానికి గురి కావలసి వచ్చేది కాదు.

అయితే వీటన్నింటికి చిట్టచివరిగా ఒక ప్రధానమైన అంశాన్ని చెప్పుకోవాలి. ఇంతటి సంచలనాలకు కారణమయిన భారత స్టాక్ మార్కెట్‌లో కేవలం 1.15 శాతం కుటుంబాలు మాత్రమే పెట్టుబడులు పెడుతున్నాయి. వీరు కూడ ప్రధానంగా పట్టణ ప్రాంతాలకు చెందిన వారే. విస్తారమైన ప్రజానీకానికి స్టాక్ మార్కెట్లతో ఎలాంటి సంబంధంలేదు. అందుచేత స్టాక్ మార్కెట్ పరిణామాలు మీడియా చెబుతున్నంతగా భయపడాల్సినవి కావు. అయితే ఎల్ఐసి, జిఐసి లాంటి ప్రభుత్వ ఆర్థిక సంస్థలు స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు భారీగానే పెడుతున్నాయి. అదంతా ప్రజాధనమే. అది నష్టపోకుండా జాగ్రత్త పడాలి. స్టాక్ మార్కెట్‌కు నిజ ఆర్థిక వ్యవస్థకు నేరుగా సంబంధం లేనప్పటికీ ప్రత్యక్ష పెట్టుబడులు సైతం ఈ ప్రభావంతో బయటికిపోయే ప్రమాదం ఉంది. వామపక్ష ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చే అవకాశమున్న చోట్ల అలా జరిగింది. బ్రెజిల్‌లో లూలా అధికారంలోకి వచ్చేటప్పుడు, అంతకు ముందు దక్షిణాఫ్రికాలో ఎఎన్‌సి అధికారం స్వీకరించినపుడు అలా జరిగింది. వామపక్షాల మద్దతుపై ఆధారపడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ అధికారంలోకి వచ్చింది. కాబట్టి అలాంటి పెట్టుబడులు తరలిపోయే ప్రమాదాన్ని కొట్టివేయలేము. అందుచేత పెట్టుబడుల రాకపోకలపై నియంత్రణ పెంచాల్సి ఉంది. ముఖ్యంగా విదేశీ చెల్లింపుల పెట్టుబడుల ఖాతాను సరళతరం చేయరాదు. ఆనాడు లూలా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలతోను, విదేశీ బడా వాణిజ్య సంస్థలతోను తాను చేపట్టబోయే ఆర్థిక విధానాల గురించి సంప్రదింపులు జరిపారు. ఎఎన్‌సి అయితే జాత్యహంకార పార్టీకి చెందిన వ్యక్తిని ఆర్థికమంత్రిగానే నియమించాల్సి వచ్చింది. ఇప్పుడు నూతన ఆర్థిక మంత్రి చిదంబరం స్టాక్ మార్కెట్ వర్గాలతోను, వాణిజ్య వర్గాలతోను చర్చించి సమాధానపరచడానికి ముంబాయి వెళ్ళడం బ్రెజిల్, దక్షిణాఫ్రికా పరిణామాలను గుర్తుకు తెస్తున్నది. ○

2004 ఎన్నికలు : బిజెపి

- ప్రొ. ఎస్.వి. శేషగిరిరావు
బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

2004 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. 9 లోక్‌సభ స్థానాలకు పోటీచేసి ఒక్కటి కూడా గెలువలేకపోయింది. 27 అసెంబ్లీ స్థానాలకు పోటీచేయగా కేవలం 2 చోట్ల మాత్రమే నెగ్గగలిగింది. గతంలో అసెంబ్లీ 12 స్థానాలు, లోక్‌సభలో 7 స్థానాలు ఉండేవి. 1999 ఎన్నికల్లో తెలుగుదేశం బిజెపి 47.5శాతం ఓట్లు రాగా ఈసారి 41.5 శాతం ఓట్లు వచ్చాయి. రాష్ట్రంలో కూటమి 6 శాతం ఓట్లు పోగొట్టుకుంది.

అన్ని రాష్ట్రాల ఫలితాలను విశ్లేషించినట్లయితే, ఇది కేంద్ర ప్రభుత్వ పనితీరు మీద ఇచ్చిన తీర్పుకాదని, ఓటర్లు స్థానిక ప్రభుత్వాల మీద స్పందించారని అర్థమవుతోంది. సోనియా గాంధీకే అధికారాన్ని ఇవ్వదలచుకుంటే కేరళ, కర్నాటక, పంజాబ్‌లలో కాంగ్రెస్ కూటమి ఘోరంగా ఓడిపోయి ఉండేది కాదు. వాజ్‌పేయి ప్రభుత్వం మీద అసంతృప్తి ఉన్నట్లయితే, రాజస్థాన్, పంజాబ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, కర్నాటక, అరుణాచల్ ప్రదేశ్‌లలో ఎన్‌డిఎకు బ్రహ్మరథం పట్టి ఉండేవారు కాదు. రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు ప్రభావం ఆయా కూటముల మీద పడిందనటంలో సందేహం లేదు.

> తెరాసతో కాంగ్రెస్ పొత్తు ఈ ఎన్నికల్లో కీలకమైందని చెప్పవచ్చు. తెలంగాణా విషయంలో కాంగ్రెస్ స్పష్టంగా తన అభిప్రాయాన్ని చెప్పలేదు. ఇంకోవైపు కమ్యూనిస్టు పార్టీలు అందుకు వ్యతిరేకం. ఒక ప్రధాన సమస్య మీద ఈ కూటమితో ఇంతటి వైరుధ్యం ఉన్నా, ప్రజలు పట్టించుకోలేదు.

మధ్యంతర ఎన్నికలకు పోయి ప్రయోజనం పొందాలని అధికార పక్షం పన్నిన వ్యూహానికి (రాష్ట్రంలోను, కేంద్రంలోను) ఎన్నికలను ఏప్రిల్ ఆఖరులోను మే ప్రారంభంలోను నిర్వహించాలనే ఎలక్షన్ కమిషన్ నిర్ణయం ఎదురుదెబ్బ తగిలింది. వివిధ ఛానల్స్ ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలను ప్రసారం చేసి ఓటర్లను ప్రభావితం చెయ్యడానికి ప్రయత్నించాయి. ఇది దురదృష్టకరం.

1998 నుంచీ రాష్ట్రంలో బిజెపి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉన్నా (అసెంబ్లీలో బిజెపి సభ్యులు ప్రతిపక్షంలో కూర్చున్నారు), అలయన్స్ కారణంగా ఓటర్లు బిజెపి-టిడిపిలను ఒకటిగానే చూశారు. విధానాల్లోని తేడాలను, కార్యక్రమాల్లోని తేడాలను పెద్దగా పట్టించుకోలేదు. ఈ ఎన్నికలు నక్సల్ సమస్య మీద రెఫరెండం అని తెలుగుదేశం ప్రకటించింది. ఆ అభిప్రాయంతో బిజెపి ఏకీభవించలేదు.

తెలుగుదేశం ప్రభుత్వం ప్రాధాన్యతల క్రమాన్ని నిర్ణయించడంలో పొరపాట్లు చేస్తున్నదని మేము మొదటి నుంచీ చెపుతున్నాం. వ్యవసాయం, నీటిపారుదల రంగాలను ప్రాధాన్యత క్రమంలో వెనక్కు నెట్టడంవల్ల, తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అనేక మంచిపనులు ప్రజల దృష్టికి రాలేదు. నీటిపారుదల రంగానికి, ముఖ్యంగా గోదావరి జలాల వినియోగానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని బిజెపి ఎన్నో కార్యక్రమాలు తీసుకుంది (పాదయాత్రలు, సస్యశ్యామల యాత్ర మొదలైనవి). ప్రభుత్వ స్పందన గోదావరి అథారిటీ ఏర్పాటు, దేవాదుల ప్రజల్లో విశ్వాసాన్ని కల్గించలేకపోయింది. సంక్షోభంలో కూరుకుపోయిన వ్యవసాయ రంగం విషయంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఇంకా ఎక్కువ చొరవ చూపించి ఉండాల్సింది. వర్షాభావ పరిస్థితులు, బోర్‌వెల్స్‌లో నీటిమట్టాలు పడిపోవడం, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు, వివిధ పంటలకు ధర పలక్కపోవడం, మార్కెట్ యార్డులలో దళారీల పెత్తనం, అవినీతి రైతాంగం నడుం విరిచేశాయి. ఆల్మట్టి కారణంగా మొదటిసారిగా నాగార్జునసాగర్ ఉభయ కాలువల్లోకి ఖరీఫ్‌లో నీరు వదలలేకపోయారు. దీనికితోడు ట్రాన్స్‌కో విద్యుత్ బిల్లులు, బలవంతపు వసూళ్లు రైతాంగంలో ఆగ్రహాన్ని పెంచాయి. సహజంగానే ప్రతిపక్షం అటువంటి పరిస్థితిని తనకు అనుకూలంగా ఉపయోగించుకుంటుంది. ఈ నేపథ్యంలో ఉచిత విద్యుత్ నినాదం (సాధ్యాసాధ్యాలతో నిమిత్తం లేకుండా) రైతాంగాన్ని ఆకట్టుకుంది. రైతాంగ సమస్యల విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టివుండవలసింది.

తెలుగుదేశం ప్రభుత్వం ప్రభుత్వోద్యోగుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిర్దిష్టంగా చర్యలు తీసుకోకపోయినా, వారిలో భయాందోళనలు చోటుచేసుకున్నాయి. పెన్షనర్లు పూర్తిగా టిడిపికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయగలదు. ఉచిత విద్యుత్ కొరకు వివిధ ఉద్యోగ సంఘాలు విరాళాలిస్తుండడం గమనిస్తే, ఎన్నికల్లో వారు ఎవరిని ఆశీర్వదించాలో సుస్పష్టంగానే అర్థమవుతోంది. టిడిపి ఈ పరిస్థితిని తనకైతానే తెచ్చుకుంది.

టిడిపి ఓటుబ్యాంకు బలహీనపడటం కూడా ఓటమి మీద తన ప్రభావాన్ని చూపింది. వెనుకబడిన వర్గాలు మొదటినుంచీ టిడిపికి అండగా ఉంటూ వచ్చాయి. కాని 1999లో ఈ వర్గాల్లో టిడిపి పట్టు సడలిపోవడం కనిపించింది. అయితే మహిళా ఓటర్లు అప్పుడు ఆదుకున్నారు. ఈ ఎన్నికల్లో డ్వాక్రా సంఘాలను ప్రతిపక్షాలు టార్గెట్

...ారం చేశాయి. ఆ ప్రచార ప్రభావం అంతగా ఉండదని, మహిళా అలయెన్సుకు భారీగా ఓటు వేస్తారని మేమూ భావించాం. ...ా జరిగినట్లుగా అనిపించలేదు.

...ంగ్రెస్- కమ్యూనిస్టు పార్టీల అలయెన్సు బాగా పనిచేసింది. ...ంలో నలభై ఏండ్లకు పైగా కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టులే ప్రత్యర్థులు. ...సం॥లుగా కాంగ్రెస్ అధికారంలో లేకపోవడం వల్ల, కమ్యూనిస్టు ...బలహీనపడటం వల్ల ఈ ఇరుపక్షాల మధ్య గతంలో ఉన్న ... ఇప్పుడు లేదు. చాలా అసెంబ్లీ నియోజక వర్గాల్లో కమ్యూనిస్టు ... 5 వేల నుండి 10వేలకు పైగా ఓట్లున్నాయి. అవన్నీ కాంగ్రెస్‌కు ...ే అయినాయి. అదేవిధంగా కాంగ్రెస్ యంత్రాంగం కూడా అలయెన్సు స్ఫూర్తితో కమ్యూనిస్టుల కొరకు పనిచేసింది.

...ాసతో కాంగ్రెస్ పొత్తు ఈ ఎన్నికల్లో కీలకమైందని చెప్పవచ్చు. ...ా విషయంలో కాంగ్రెస్ స్పష్టంగా తన అభిప్రాయాన్ని చెప్పలేదు. ... కమ్యూనిస్టు పార్టీలు అందుకు వ్యతిరేకం. ఒక ప్రధాన సమస్య ...కూటమితో ఇంతటి వైరుధ్యం ఉన్నా, ప్రజలు పట్టించుకోలేదు.

...పి తెలుగుదేశం పొత్తు ఒడిదుడుకులను ఎదుర్కొనాల్సి వచ్చింది. ...ో బిజెపికి మద్దతునిస్తున్న కారణంగా, అనివార్య పరిస్థితుల్లో ...7 స్థానాలతో సరిపెట్టుకోక తప్పలేదు. ఈ పరిస్థితి బిజెపి ...ను ఎంతో మనస్తాపానికి గురిచేసింది. బిజెపి పోటీ చేయని స్థానాల వెలుపల బిజెపి రెబల్స్ ఒక్కరు కూడా లేరు. హిందుపూర్ వంటి చోట్ల నామినేషన్లు వేసినా విరమింపజేశాయి. కానీ 27 బిజెపి స్థానాల్లో 13చోట్ల టిడిపి రెబల్స్ నిలబడ్డారు. వాళ్లను పార్టీనుంచి బహిష్కరించారు. కాని క్యాడర్ వారికి సహకరించకుండా నిరోధించడంలో టిడిపి సమర్థవంతంగా చర్యలు తీసుకోలేదు. ఒక టిడిపి రెబల్ గెలిచాడు కూడా. ఈ రెబల్స్ కారణంగా బిజెపి నాలుగు స్థానాలను కోల్పోయింది. బిజెపి పొత్తు ఎందుకు అవసరమో తమ కేడర్లకు నచ్చజెప్పడంలో టిడిపి నాయకత్వం ఎలాంటి ప్రయత్నాలు చేసిందో తెలియదు. కాని ఎన్నికల క్షేత్రంలో మాత్రం ఆ ప్రయత్నాల దాఖలాలు కనిపించడం లేదు.

చివరి అంశం నక్సలైట్ల బెదిరింపులు, తెలుగుదేశం, బిజెపిలను ప్రచారం చేయవద్దని నక్సలైట్లు అనేక ప్రకటనలు జారీచేశారు. వారి ప్రభావమున్న చోట్ల అనేక సీట్లు బిజెపి పోటీచేసింది. ఆ నియోజక వర్గాలలో చాలా గ్రామాలలోకి బిజెపి కార్యకర్తలు పోలేకపోయారు. స్థానికంగా ఉన్న బిజెపి క్యాడర్ కూడా ఉత్సాహంగా పనిచేయలేక పోయారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలు మార్పు కోరుకుంటారు. అది సహజం. ఒక ప్రభుత్వం బాగా పనిచేస్తుండొచ్చు కూడా. కానీ, మరో ప్రభుత్వం అంతకన్నా బాగా పనిచేస్తుందనే ఆశ ప్రజలకుంటుంది. ఈ ఎన్నికల్లో అసలు విజయం ప్రజాస్వామ్యానిది. ○

(...జీ తరువాయి)

...త్త ప్రభుత్వం ముందు సవాళ్లు

...క, సేవారంగాలు అన్నీ కూడా ప్రజాసంక్షేమం ధ్యేయంతో కాక, ...ర్గాల లాభాపేక్షకు, అక్రమ సంపాదనకు వీలు కల్పించే పద్ధతిలో ... సాగాయి. కొత్త ప్రభుత్వానికి ప్రజాసంక్షేమం పట్ల, రాష్ట్ర ...ుఖాభివృద్ధి పట్ల శ్రద్ధ ఉంటే గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ...ద్ధి చేపట్టిన దిశను పూర్తిగా వెనక్కి తిప్పాలి. వర్గ ప్రయోజనాల ... పూర్తిగా సాధ్యంకాదనుకున్నా, రాజ్యాంగబద్ధమైన పద్ధతిలోనే, ...ృమ లక్ష్యాల పరిధిలోనే, ప్రజానుకూల కార్యక్రమాలు చేపట్టవచ్చు.

...వసాయాభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన ... ఆమోదయోగ్యంగానే, ఆహ్వానించదగినట్టుగానే ఉన్నాయి. ... రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి, గ్రామీణ సమాజంలో ...ానికి, ప్రజస్వామ్య వికాసానికి భూసంస్కరణలు అత్యవసరం. ...భుత్వం అంత మౌలిక చర్యలు ప్రకటించకపోయినా, రెండో ...రమైన నీటిపారుదల సౌకర్యాల విషయంలో తగిన శ్రద్ధ ...ాలి. ఈ శ్రద్ధ ప్రకటనలకు పరిమితం కాకూడదు. వాస్తవ ...ే ఈ నీటిపారుదల పథకాలను చేపట్టి, పూర్తి చేయడం అసాధ్యం ...ని ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ పథకాలను పూర్తి చేయడానికి విదేశీ ద్రవ్యసంస్థల నుంచి సహాయం కోరుతానని ప్రకటిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ వనరులను దుర్వినియోగం చేయకపోతే, వృధా అవుతున్న పొదుపు చేస్తే, అవినీతిపరుల ఆటకట్టి అక్రమంగా పోగుపడిన ఆస్తులను స్వాధీనం చేసుకుంటే, తలపెట్టిన నీటిపారుదల పథకాలన్నిటినీ పూర్తి చేయడం చాలా సులభం. విదేశీ నిధులకోసం వెళ్ళవలసిన అవసరమే లేదు.

పారిశ్రామికాభివృద్ధి కోసం కొత్త ప్రభుత్వం పాత ప్రభుత్వంలాగ ఆర్భాటం కోసం, దుబారా వ్యయం కోసం ప్రయత్నించకూడదు. పరిశ్రమ లక్ష్యం స్థానిక ప్రజల అవసరాలను తీర్చడం, స్థానిక వనరులను వినియోగించుకోవడం, స్థానిక ప్రజలను ఉపాధి కల్పించడం కావాలి. ఈ మూడు కోణాలను సమ్మిళితం చేయాలి. ఏ పారిశ్రామికాభివృద్ధి వ్యూహమైనా కొందరు పెట్టుబడిదారులకు లాభాలను సమకూర్చగలదేమో గాని ప్రజలకు మేలు చేయజాలదు.

మొత్తంగా తొమ్మిది సంవత్సరాలుగా ప్రజలకోసం పాలన అనే మౌలిక అంశం రద్దయిపోయింది. కొందరి లాభం కోసం పాలన అమలైంది. కొత్త ప్రభుత్వం ముందున్న పెద్ద సవాలు ఆ పాలనను మళ్ళీ ప్రయోజనాల మార్గం పట్టించడం. 2004 ఎన్నికల ఫలితాలలో బైటపడిన ప్రజా ఆకాంక్ష అది. ఆ ఆకాంక్షను గౌరవిస్తారా లేదా అనేది కొత్త పాలకులు చెప్పవలసిన జవాబు. ఆ జవాబు మీదనే 2009 ఫలితాలు ఆధారపడి ఉంటాయి. ○

ఎన్నికల విశ్లేషణ - మహానాడు వైఫల్యం

- పొత్తూరి వెంకటేశ్వరరావు
సీనియర్ పాత్రికేయులు

తెలుగుదేశం పార్టీ (టి.డి.పి.) గత మే నెల 27, 28 తేదీలలో నిర్వహించుకొన్న 'మహానాడు' అనే పార్టీ మహాసభలలో కొంతమంది నిర్మొహమాటంగా మాట్లాడితే మాట్లాడారేమో గాని అసలు సమస్యలు పక్కన పెట్టినట్లే కనిపిస్తుంది. అసలు సమస్యలంటే ఏవి ?

ఒక విషయం ప్రధానమా అప్రధానమా అన్నది దానిని చూసే దృష్టిని బట్టి, సమయ సందర్భాలను బట్టి ఉంటుంది. ఒకరికి ప్రధానమైనది మరొకరికి అప్రధానంగా తోచవచ్చు. ఒక సమయంలో ప్రధానమైనదిగా అందరూ ఒప్పుకొన్నది మరొకప్పుడు కొందరికో అందరికీనో అప్రధానం అనిపించవచ్చు. సమయం లాంటిదే సందర్భం కూడా. తెలుగు దేశం పార్టీ 2004 ఏప్రిల్- మే ఎన్నికల ఫలితాలను సమీక్షించే సందర్భం ఇది. ఇంతవరకు అధికారంలో ఉన్న పార్టీ గనుక ఆ పార్టీ ఎన్నికల సందర్భంగా ఏ అంశాలను ప్రధానంగా ప్రజల ముందుకు తెచ్చిందో అవి ప్రధానమైన అంశాలుగా పరిగణించవలసి ఉంది. తాము ఈ రాష్ట్రాన్ని ఇంతకు ముందు ఎవరూ చేయనంత ఘనంగా అభివృద్ధి చేశామనీ, బడుగు వర్గాలను పైకి తీసుకొని వచ్చామనీ, సాంకేతిక వైజ్ఞానిక రంగాలలో దేశంలో కెల్లా గొప్ప స్థానాన్ని సంపాదించామనీ, ఇలాంటివే మరికొన్ని గొప్ప పనులు చేశామనీ చెప్పుకున్నారు. చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యమని చెప్పుకోవడంతో పాటు మరో రెండు సమస్యలను తెలుగుదేశం పార్టీ ప్రజల ముందు పెట్టింది.

> ఇక రాష్ట్ర విభజన విషయంలో కనీసం కోస్తా జిల్లాల వారైనా సమైక్యాన్ని కోరుతున్నామన్న సంకేతాన్ని ఎన్నికల ఫలితాల ద్వారా ఇస్తారనుకొంటే అదీ వట్టిదే అయ్యింది. గుంటూరు జిల్లాలో మొత్తం 19 సీట్లలో ఒకటి మాత్రమే తెలుగుదేశానికి దక్కింది. కృష్ణా జిల్లాలోని మొత్తం 17 సీట్లలో రెండు మాత్రమే తెలుగుదేశానికి లభించాయి. తెలుగుదేశం పార్టీ పెట్టిన తరువాత ఇంత ఘోర పరాజయం మున్నెన్నడూ అనుభవించలేదు.

అందులో ఒకటి నక్సలైట్లకు సంబంధించినది. "కాంగ్రెస్ వాళ్ళు అధికారంలోకి వస్తే పట్టపగలే నక్సలైట్లు తుపాకులు పట్టుకొని జనం మధ్య తిరుగుతారన్నది తెలుగుదేశం పార్టీ చేసిన ఒక ప్రచారం. 2003 నవంబర్‌లో అసెంబ్లీని దాని పూర్ణాయుర్దాయ కాలం బతకనివ్వక అర్థాంతరంగా రద్దు చేయించడానికి నిర్ణయించి, మంత్రివర్గంలో తీర్మానం చేసింది. తీర్మానం ప్రతిని గవర్నరుకు సమర్పించింది. అసెంబ్లీని రద్దు చేయించింది. మన అసెంబ్లీని రద్దు చేయించడమే గాక భారతీయ జనతా పార్టీ నాయకులతో తమకున్న మంచి సంబంధాలను, సాన్నిహిత్యాన్ని ఉపయోగించుకొని లోక్‌సభను కూడా రద్దు చేయించి తెలుగుదేశం పార్టీ ఒకేసారి లోక్‌సభకు, అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరపడానికి కారణమైంది. టి.డి.పి. తీవ్రమైనదనుకొన్న నక్సలైట్ల సమస్య లోక్‌సభ రద్దుకు కూడా పరోక్షంగా కారణం కావడం ఎందువల్లనో నేషనల్ మీడియా విశ్లేషణలలో ప్రస్తావనకు రాలేదు.

నక్సలైట్ల సమస్య విషయంలో పూర్వరంగాన్ని కొంత జ్ఞాపకం చేసుకోవలసి కూడా ఉంది. రెండు సంవత్సరాల కిందట మంత్రులు విజయరామారావు, తమ్మినేని సీతారామ్ ప్రభుత్వం పక్షాన, వరవరరావు, గద్దర్ పీపుల్స్ వార్ పక్షాన అగ్రస్థాయి చర్చలకు విధివిధానాలను చర్చిస్తున్న సమయంలో పోలీసులు 'ఎన్‌కౌంటర్'గా వర్ణించిన రెండు సంఘటనలు జరిగాయి. అవి నిజంగా ఎన్‌కౌంటర్లు కావనీ, హత్యలనీ ఆరోపిస్తే పోలీసులను ప్రభుత్వం అదుపులో పెట్టలేకపోయింది. గనుక తాము చర్చల నుంచి తప్పుకొంటున్నామని పీపుల్స్‌వార్ ప్రతినిధులు ప్రకటించారు. అంతటితో చర్చల ప్రయత్నం భగ్నమైంది. అటు తరువాత అలిపిరిలో చంద్రబాబు నాయుడుపై హత్యా ప్రయత్నం జరిగింది. "సాక్షాత్తు ముఖ్యమంత్రిపైనే హత్యాప్రయత్నం" జరిగిందంటే అది చాలా తీవ్రమైన విషయమనీ, ఈ సమస్యపైనే ఎన్నికలు జరిపించి, ప్రజల మద్దతు పొంది నక్సలైట్ల సమస్యను పరిష్కారం చేస్తామనీ తెలుగుదేశం పార్టీ నాయకత్వం ప్రకటనలు చేసింది. ప్రజల సానుభూతిని సొమ్ము చేసుకొనగలమనుకొంది. శాశ్వతంగా పరిష్కారం చేస్తామనడమేగాని ఇంతకాలంగా చేయలేనిది ఇప్పుడు ఎలా పరిష్కారం చేస్తారో మాత్రం తెలుగుదేశం చెప్పలేదు. కూంబింగ్ ఆపరేషన్లను ముమ్మరం చేసి, పోలీసులు తమ పని తాము సాగిస్తూ వచ్చారు. సహజంగానే పీపుల్స్‌వార్ భారీ నష్టాలను అనుభవించింది. చర్చల ప్రయత్నం అర్థాంతరంగా ముగిసిన తరువాత 'ఎన్‌కౌంటర్ల'కు ప్రతీకారంగా తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల మీద దాడులు చేయడం పీపుల్స్‌వార్ విధానమైంది.

2004 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ రెండవ ప్రచారాంశం 'కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అవుతుంది' అని తెలంగాణ రాష్ట్ర సమితితో కాంగ్రెస్ కుదుర్చుకొన్న ఒప్పందాన్ని ఇందుకు

దాఖలాగా తెలుగుదేశం పేర్కొంటూ వచ్చింది. మరీ ముఖ్యంగా కోస్తా జిల్లాలలో ప్రచారంలో సమైక్య రాష్ట్రం కోసం తమకు ఓటు వేయాలని చంద్రబాబు నాయుడు పదేపదే చెప్పారు. గుంటూరు లాంటి చోట్ల ఆయన మాట్లాడిన బహిరంగ సభలలో సమైక్య రాష్ట్రం గురించి మాట్లాడినప్పుడు ప్రజలు స్పందించకపోవడం చూశాక అయినా చంద్రబాబు ప్రజల భావాన్ని గ్రహించలేదు. ప్రజల మనోభావాలు తెలియవు గనుక తన విధానాన్ని గురించి పునరాలోచన చేయలేదు. సమైక్య రాష్ట్రాన్ని గురించి జనం పట్టించుకోవడం లేదని ఆయనకు ఎప్పుడూ దగ్గరగా ఉండేవారు ఎందుకు చెప్పలేదో తెలియదు విక్టరీ గుర్తుగా రెండు వేళ్ళు చూపించినప్పుడు సైతం ఎదురుగా ఉన్న జనంలో బహు కొద్ది స్పందించడాన్ని ఆయన గమనించక పోవడం ఆశ్చర్యంగానే ఉంది.

సలాం బాబూ!

మరికొద్ది వారాలలో ఎన్నికల ప్రచారం ఊపు అందుకొంటుందన్న సమయంలో సర్క్యులేషన్ బాగా వున్న ఒక ఆంగ్ల దినపత్రిక 'సలాంబాబూ' అనే శీర్షికతో ప్రజాభిప్రాయ సేకరణ నివేదికను ప్రకటించింది. బాబుకు 'సలాం' పెట్టిన ఈ పత్రిక మరొక మార్కెటింగ్ సంస్థ సహకారంతో ఎన్నికల ముందు ప్రజాభిప్రాయ సేకరణ సర్వేను నిర్వహించింది. ఈ నివేదిక ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయి, తెలుగుదేశం పార్టీ దాని మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ ఘనంగా గెలిచి ఉండవలసింది. మొత్తం 294 స్థానాలలోనూ తెలుగుదేశం 196 స్థానాలను గెలుచుకుంటుందనీ, కాంగ్రెస్‌కు 80 స్థానాలు వస్తాయనీ, తెలంగాణ రాష్ట్ర సమితికి 14, ఇతరులకు నాలుగు వస్తాయని ఈ ప్రముఖ పత్రిక సర్వేలో తేలిందట. ఆ పత్రిక అలా ఎందుకు చెప్పిందో తెలియదు. ఎవరి ప్రోద్బలమైనా ఉందేమో కూడా ఊహించలేము. కాని, చంద్రబాబు ఈ సర్వే ఫలితాలను పేర్కొంటూ "మనం బ్రహ్మాండమైన మెజారిటీతో గెలవబోతున్నాం..." అంటూ ఎన్నికల ఉపన్యాసాలు ఇచ్చారు. కాని, ఎన్నికలు రేపోమాపో జరుగుతాయనగా జాతీయ స్థాయిలో కొన్ని టీవీ ఛానళ్ళ వారు, ఇతర సంస్థలు చేసిన సర్వే ఫలితాలు తమకు వ్యతిరేకంగా వచ్చినప్పుడు అవన్నీ నమ్మదగినవి కావనీ, వాటికి శాస్త్రీయత లేదనీ, తాము స్వయంగా చేయించిన సర్వే ఫలితాల ప్రకారం తాము మెజారిటీ సంపాదించి తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామనీ సభలలో ప్రసంగాలు చేశారు. పత్రికా గోష్టలలో ప్రకటనలు చేశారు. ఇతరులు జరిగిన "ఎగ్జిట్‌పోల్స్" సైతం నమ్మదగినవి కావనీ, అవి "ఎగ్జాక్ట్ పోల్స్" కావనీ, తాము సేకరించిన సమాచారమే సరైందనీ ఆయన వాదించారు. చంద్రబాబు మంత్రివర్గంలోని "ఆస్థాన జ్యోతిష్కుడు" ఎన్నికలు జరగడానికి కొన్ని నెలల ముందు తెలుగుదేశం పార్టీకి 212 సీట్లు వస్తాయని చెప్పారు. కొన్ని వారాల ముందు కాస్త తగ్గించిన సంఖ్యతో తెలుగుదేశం అధికారంలోకి రావడం ఖాయమనీ, మే నెల 12వ తేదీన ఫలానా సమయానికి చంద్రబాబు మూడవ పర్యాయం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ముహూర్తం కూడా చెప్పారు. ఎన్నికల ఫలితాల ప్రకటనకు ముందు కూడా ఆయన ఇదే విధంగా ప్రకటన చేశారు. మూడవ సారి మాత్రం అది ఆయన తనంతట ప్రకటన చేయడం కాదనీ, ఆయన చేత ఎవరో చేయించారని కొందరు అంటారు. అదేమైనా చంద్రబాబు మాత్రం ఇలాంటి కబుర్లన్నీ నిజమని నమ్మారనడంలో సందేహం లేదు. ఆయన నమ్మకానికి ఇవి మాత్రమే కాక ఇంటెలిజెన్స్ రిపోర్టులు కూడా కారణమని కొందరి అభిప్రాయం. 1998 ఎన్నికల తరువాత రానురాను పోలీసుల సమాచారం మీద, వారి సలహాలు మీద ఎక్కువ ఆధారపడటానికి అలవాటు పడిన చంద్రబాబు మొదట తనను తాను వంచించుకొన్నారు. తను నిజంగానే వాటిని నమ్మడం వల్లనే ఫలితాలు వెల్లడి కావడానికి ఒక రోజు ముందు సైతం తాను తిరిగి ముఖ్యమంత్రి కాబోతున్నట్లే మాట్లాడారు. ఆయనో, ఆయన పక్షాన వకాల్తా పుచ్చుకొన్న మరొక నాయకుడో గుర్తులేదు గాని ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి తీవ్ర ఆశాభంగం కలిగించబోతున్నాయనీ, గుండె ఆగిపోతుందేమో అనిపించేలా ఆశ్చర్యపరిచే ఫలితాలు రాబోతున్నందున కాంగ్రెస్ నాయకులు కార్డియాలజిస్టులను దగ్గర పెట్టుకోవాలని కూడా హెచ్చరిక చేశారు. వారు చెప్పినది తారుమారైంది. అదృష్టవశాత్తు తెలుగుదేశం వారిలో కూడా ఎవరికీ కార్డియాలజిస్టులతో పని పడలేదు. ఇంత జరిగిన తరువాత సైతం తెలుగుదేశం పార్టీ ఆత్మపరిశీలనలో తాము ముఖ్య సమస్యలుగా ప్రజల ముందుంచిన వాటి విషయంలో తమ అభిప్రాయాలు సరైనవా కాదా అని ఆలోచించకపోవడం, చర్చించకపోవడం చిత్రంగా ఉంది.

అభివృద్ధిని చూసి ఓటెయ్యమని అడిగితే ప్రజలు వ్యతిరేకించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? తెలుగుదేశం పార్టీ ఏది అభివృద్ధి అనుకొంటున్నదో, అంటున్నదో అది ప్రజల దృష్టిలో అభివృద్ధి కాదు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోనూ ప్రజలు ఇంచుమించు ఒకే విధంగా ఓటు చేయడాన్ని బట్టి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి వాదాన్ని పూర్తిగా త్రోసిపుచ్చడంగా అర్థం చేసుకోవచ్చు. నక్సలైట్ల విషయంలో ప్రజల సానుభూతి తెలుగుదేశం పట్ల లేదని కూడా భావించవలసి ఉంది.

ఇక రాష్ట్ర విభజన విషయంలో కనీసం కోస్తా జిల్లాల వారైనా సమైక్యాన్ని కోరుతున్నామన్న సంకేతాన్ని ఎన్నికల ఫలితాల ద్వారా ఇస్తారనుకొంటే అదీ వట్టిదే అయ్యింది. గుంటూరు జిల్లాలో మొత్తం 19

(మిగతా 38వ పేజీలో)

నూతన ప్రభుత్వం ముందున్న ఆర్థికరంగ సవాళ్లు

- ప్రొ. చక్రధరరావు

ఇటీవలి రాష్ట్ర అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు చాలా పరిణతితో కూడిన స్పష్టమైన తీర్పునిచ్చారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఓడించడం ద్వారా ఆర్థిక సంస్కరణలను, మతతత్వ విధానాలను తిరస్కరించారు. కాంగ్రెస్ నాయకత్వంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఎన్నుకోవడం ద్వారా సెక్యులర్ పాలనతోపాటు ఆర్థికరంగంలో ప్రజానుకూల విధానాల అమలును అభిలషించారు.

ప్రపంచబ్యాంకు అభివృద్ధి నమూనా తిరస్కారం:

ప్రపంచబ్యాంకు అభివృద్ధి నమూనాను, దానికి సంబంధించిన సంస్కరణలు, విధానాలను ప్రజలు పూర్తిగా త్రోసిపుచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచబ్యాంక్‌తో ఒప్పందం చేసుకొని ఎ.పి. పునర్వ్యవస్థీకరణ ప్రాజెక్టును, దాని సంస్కరణలను అతివేగంగా 1997 జనవరి నుంచి అమలు జరిపింది. అందుకొరకు చట్టాలలో మార్పుతెచ్చి, కొత్త సంస్థలను, కమిటీలను నియమించింది. విద్యుత్తు సంస్కరణలు తెచ్చి, రేట్లు పెంచింది. ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచింది. త్రాగునీటి చార్జీలు పెంచింది. ఆసుపత్రుల్లో యూజర్ ఛార్జీలు వసూలు చేసి, విద్యాసంస్థల్లో ఫీజులు పెంచి, గ్రాంట్లు తగ్గించి కార్పొరేటీకరణను ప్రోత్సహించింది. పబ్లిక్‌రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించింది. రిక్రూట్‌మెంట్‌ను ఆపివేసి, ఉద్యోగాలను తగ్గించి, కాంట్రాక్టు ఉద్యోగాలను నియమించింది. రేషన్ కార్డులను తగ్గించింది. సబ్సిడీ బియ్యం ధరలు పెంచింది. గ్రామాల్లో పంచాయతీలను పక్కనపెట్టి అనేక కమిటీలు వేసింది. రైతులకు సబ్సిడీలు తగ్గించింది. కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ భూములు కట్టబెట్టింది. అవినీతిని పెంచి పోషించి సహకార బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, ఫైనాన్స్ కంపెనీలు, ఐటీ కంపెనీలు, నకిలీ విత్తనాలు, ఎరువులు, నకిలీ స్టాంపులు మొదలైన అనేక స్కాంలకు దోహదం చేసింది.

ప్రపంచీకరణ సంస్కరణల వల్ల ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. వందలాది రైతులు, చేనేత, వడ్రంగి మొదలైన వృత్తులవారు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆకలిచావులు చచ్చారు. అందుకే యీ ప్రభుత్వాన్ని కూలదోశారు. కేంద్రంలో (ఎన్.డి.ఎ) బిజెపి ప్రభుత్వం కూడా ఇలాగే సంస్కరణలను వేగంగా అమలుజరిపి ప్రజలకు సమస్యలు సృష్టించింది. అందుకే దాన్నీ ఓడించారు.

కొత్తగా ఎన్నికైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు మెసేజ్ స్పష్టంగా ఉంది. సంస్కరణలను ఆపుజేయాలి. ప్రపంచ బ్యాంకు నమూనా అమలును ఆపివేయాలి.

సంస్కరణల అమలు వల్ల రాష్ట్రంలో, దేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడింది. అన్ని రంగాల్లో యీ సంక్షోభం ప్రభావం చూపింది. వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్తు, పరిశ్రమలు, సేవలరంగం, సంక్షేమం నిరుద్యోగం, పేదరికం, స్కాంలు వగైరా. సంస్కరణలను ఆపివేసి, వాటి దుష్పరిణామాలను తొలగించి, సరైన ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలు అమలు జరిపి అభివృద్ధిని సాధించడమే తక్షణ సవాలు. రాష్ట్రంలో చాలా అభివృద్ధిని సాధించామని తెలుగుదేశం పాలకులు చెప్పారు. కానీ వాస్తవానికి అనేక సామాజికార్థిక సూచికలు ఆంధ్రప్రదేశ్ బాగా వెనుకబడిన రాష్ట్రమనీ అది బీహారు, ఒరిస్సా, యుపి, ఎంపిల సరసన ఉందనీ చెప్తున్నాయి.

వృద్ధిరేటు క్షీణత :

రాష్ట్రంలో సంస్కరణలకు ముందు 1981 నుండి 93 వరకు సగటు ఆర్థిక వృద్ధిరేటు 5.72% వుంటే 1994-95 నుండి 2001-02 వరకు 5.5%కు తగ్గింది.

అలాగే జాతీయ స్థాయిలో సంస్కరణలకు ముందు 1980 నుండి 91 వరకు సగటు వృద్ధి రేటు 5.8%గా వుంటే, సంస్కరణల కాలంలో 1991 నుండి 2002 వరకు 5.8%కు తగ్గింది.

ఆర్థికవృద్ధి రేట్లను పెంచడానికి, సమత్వ ఆదాయ పంపిణీ కొరకు తక్షణ చర్యలు చేపట్టాలి.

వ్యవసాయలో మాంద్యం సంక్షోభం :

సంస్కరణల కాలంలో రాష్ట్రంలో వ్యవసాయ వృద్ధిరేటు తగ్గుముఖం పట్టి మాంద్యం ఏర్పడింది. సంస్కరణలకు ముందు దశాబ్దంలో వృద్ధిరేటు 3.8% వుంటే అది 1994-95 నుండి 2000-01 వరకు 0.96% వుంది.

దేశంలో వ్యవసాయంలో సంస్కరణలకు ముందు దశాబ్దంలో 4.4% వృద్ధిరేటు వుంటే సంస్కరణల దశాబ్దంలో 3.1%కి తగ్గింది. ఈ మాంద్యానికి కారణం వ్యవసాయానికి ప్రభుత్వ మద్దతు తగ్గడమే. 1993-94లో స్థూల జాతీయోత్పత్తిలో 1.6%గా వున్న వ్యవసాయ పెట్టుబడులు 2000-01లో 1.3%కి తగ్గాయి. 1995-96లో వ్యవసాయరంగానికి జాతీయోత్పత్తిలో 9% వున్న పెట్టుబడులు 1999-00లో 5.9%కి తగ్గాయి. వ్యవసాయంలో ప్రభుత్వ పెట్టుబడులు 1980-81లో 38.7% వుంటే అవి 1999-00లో 25%కి తగ్గాయి.

మొదట పంచవర్ష ప్రణాళిక (1951-56)లో వ్యవసాయ,

టిపారుదలపై 37%గా వున్న ప్రణాళికా పెట్టుబడులు తొమ్మిదవ ణాళిక (1997-2002)లో 19.8%కి తగ్గాయి. అలాగే టిపారుదలపై మొదటి ప్రణాళికలో 22.1% ప్రణాళికా పెట్టుబడులు ంటే తొమ్మిదవ ప్రణాళికలో. అవి 6.4%కి తగ్గాయి.

వ్యవసాయంలో మాంద్యాన్ని తొలగించి, వృద్ధి రేటును ంచాలంటే ప్రభుత్వ పెట్టుబడులను, మొత్తం పెట్టుబడులను ంచాలి.

మన దేశం వ్యవసాయానికి ప్రభుత్వమిచ్చే సబ్సిడీలు చాలా క్కువ. 1999లో హెక్టారు ఒక్కంటికి ప్రభుత్వ సబ్సిడీ జపాన్‌లో ,792 డాలర్లు, యూరోపియన్ యూనియన్‌లో 831 డాలర్లు, మెరికాలో 129 డాలర్లుగా వుంటే మన దేశంలో 53 డాలర్లు ంది. 1997-98లో ప్రభుత్వమిచ్చిన సబ్సిడీలు వ్యవసాయోత్పత్తిలో 16 మాత్రమే.

రైతులకు కావలసిన వర్కింగ్ క్యాపిటల్ 1998-99లో 1,67,285 కోట్లుగా అంచనా వేశారు. అయితే సహకార, వాణిజ్య, మీణ బ్యాంకులు ఇచ్చే స్వల్ప కాలిక రుణాలు ఇందులో 6-7% త్రమే. ఈ సంస్థలిచ్చిన రుణాలు 1990-91లో రు.10,187 ్ల నుండి 1999-00లో రు.35,970 కోట్లకు పెరిగాయి. కానీ టి పెరుగుల రేటు తగ్గుతూ వచ్చింది. అలాగే సహకార రుణాల తం ఇదే కాలంలో 59.04% నుండి 44.81%కి తగ్గింది.

అసంపూర్తిగా వుండిపోయిన భూసంస్కరణలను పూర్తి చేసి, పెద్ద ంతాల కింద వున్న 17% సాగు భూమి, అలాగే బినామీల కింద ్న భూమిలో మిగులు భూమిని భూమిలేని పేదలు, బలహీన వర్గాలకు ్త ప్రభుత్వం పంపిణీ చేయాలి. పెట్టుబడిదారీ వ్యవసాయానికి ద్దతును నిలిపివేసి వారిపై ఆదాయ పన్ను విధించాలి. రైతాంగ వసాయానికి అన్ని విధాలుగా మద్దతునిచ్చి బలోపేతం చేయాలి. వసాయ, నీటిపారుదల రంగాలలో పెట్టుబడులను పెంచాలి. ్సిడీలను 10%కి పెంచాలి. రైతులకు ఉచిత విద్యుత్తునివ్వడం సరైన ్య. ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారకాలపై సబ్సిడీని పెంచాలి. స్థాగత రుణాలపై వడ్డీని తగ్గించి రుణ మొత్తాల్ని పెంచాలి. లాభసాటి లు వుండేటట్లు చేసి కొనసాగుతున్న రైతుల ఆత్మహత్యలను ారించాలి. గత ప్రభుత్వాలు ప్రతిపాదించిన కాంట్రాక్టు, కార్పొరేట్ వసాయాన్ని అనుమతించకూడదు. డబ్ల్యు.టి.ఓ. వ్యవసాయ ్పందం చెడు ప్రభావం రైతుల మీద పడకుండా ఆ ఒప్పందంలో ర్పులు తేవాలి. వ్యవసాయంలో ఉత్పాదతకను పెంచడానికి, రత్వాన్ని తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. కొనసాగే వృద్ధిని ంచాలి.

పారిశ్రామిక మాంద్యం :

పారిశ్రామిక రంగంలో కూడా సంస్కరణల కాలంలో వృద్ధిరేటు బాగా తగ్గిపోయింది. సంస్కరణల ముందు దశకంలో అది జాతీయ స్థాయిలో 7.3%గా వుంటే, సంస్కరణల దశకంలో 5.6%కి తగ్గింది. పారిశ్రామిక ఉత్పత్తి సూచిక ఈ దశకంలో 8.3 వద్ద స్తబ్దుగా వుంది.

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ఉత్పత్తి బాగా తగ్గిపోయి వృద్ధిరేటు 2002-02లో 2.2.కు చేరింది. ఉత్పత్తి సూచిక మూలధన వస్తువులకు పెరిగింది. కానీ వినియోగ వస్తువులకు స్తబ్దుగా వుంది. పారిశ్రామిక రుగ్మత జాతీయ స్థాయిలో 21% వుంటే ఆంధ్రప్రదేశ్‌లో 28%గా వుంది.

ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున చేపట్టాయి. ఇందుకు కేంద్రంలో ఒక డిసిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వ శాఖనే ఏర్పరచి లాభాలు గడిస్తున్న నవరత్నాలనబడే పెట్రోలియం కంపెనీలు, గ్యాస్ అథారిటీ వంటి సంస్థలను కూడా ప్రైవేటీకరించ ప్రయత్నించారు. 2002-03 వరకు పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం రు.78,300 కోట్లు వుండగా జరిగింది మాత్రం రు.29,482 కోట్లు. రాష్ట్రంలో వున్న 40 కంపెనీలు, కార్పొరేషన్లు, 60 సహకార సంస్థల 87 సంస్థలను ప్రైవేటీకరించడానికి ప్రణాళికను సిద్ధం చేశారు. పరిశ్రమలలో ప్రైవేటు రంగానికి పెద్ద పీట వేశారు. కానీ వృద్ధి మాత్రం తగ్గిపోయింది. ప్రభుత్వరంగ సంస్థలతో పాటు అనేక ప్రైవేటు పరిశ్రమలు కూడా మూతబడ్డాయి. ప్రైవేటీకరణను ఆపివేసి ప్రభుత్వరంగ సంస్థల పునరుద్ధరణకు, పారిశ్రామికవృద్ధిని సాధించడానికి కొత్త ప్రభుత్వాలు పూనుకోవాలి.

సామాజిక సేవల రంగంలో ప్రైవేటీకరణ చెడు ప్రభావం :

రాష్ట్రంలో సేవల రంగంపై ప్రభుత్వ వ్యయం 1986-87లో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 11%గా వుంటే అది 1990వ దశకంలో సగటున 7% తగ్గిపోయింది. మొత్తం ప్రభుత్వ వ్యయంలో అది 1980లలో 46% వుంటే, 1990లలో 42%కి తగ్గింది. సేవల యూజర్ ఛార్జీలను పెంచారు. తాగునీరు, సాగునీరు, విద్యుత్తు, బస్సు ఛార్జీలను పెంచారు. హాస్పిటల్‌లో యూజర్ ఛార్జీలను వసూలు చేశారు. కాలేజి, యూనివర్సిటీల్లో ఫీజులను పెంచారు. సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ కోర్సులను, కాలేజీలను తెరిచారు. యూనివర్సిటీలకు గ్రాంట్లు తగ్గించారు. చాలా ప్రభుత్వ బడులలో వుండవలసిన ఉపాధ్యాయులు, తరగతి గదులు, టాయిలెట్లు లేవు. విద్య, వైద్య రంగాలలో ప్రైవేటు, కార్పొరేటు సంస్థలకు ప్రాధాన్యత నిచ్చారు. 65% ఆసుపత్రులు ప్రైవేటు రంగంలోనే వున్నాయి. మద్య నిషేధాన్ని ఎత్తివేసి మద్యం వినియోగం బాగా పెరగడానికి దోహదం చేశారు. మహిళలపై దీని చెడు ప్రభావం బాగా పడింది.

అక్షరాస్యత రేటు 2001లో జాతీయ స్థాయిలో 65.20% వుంటే ఆంధ్రప్రదేశ్‌లో చాలా తక్కువగా 61.11% వుంది. షెడ్యూల్డు కులాలలో అక్షరాస్యత రేటు జాతీయ స్థాయిలో 37.41% వుంటే రాష్ట్రంలో 31.59%వుంది. షెడ్యూల్డు తెగలలో జాతీయ స్థాయిలో 29.60% అయితే రాష్ట్రంలో 17.16% వుంది. విద్యపై ప్రభుత్వ వ్యయం జాతీయాదాయంలో శాతంగా జాతీయ స్థాయిలో 1995-97లో 3.2గా వుంటే 1998-99లో రాష్ట్రంలో 2.43గా వుండి చాలా తక్కువగా వుంది. ఇది అమెరికాలో 5.4%, ఇంగ్లండులో 5.3%గా వుంది. ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం జాతీయ స్థాయిలో 1995-97లో స్థూల జాతీయోత్పత్తిలో 0.6%గా వుంది. అది యు.కె.లో 5.8%, యు.ఎస్.ఏ.లో 5.7%గా వుంది. మన రాష్ట్రంలో 1998-99లో 1.61గా వుంది. తక్కువ అక్షరాస్యత రేటు, స్త్రీలు, ఎస్.సి., ఎస్.టి.ల అక్షరాస్యత రేటు, హెచ్చు డ్రాపవుట్ రేటు, అత్యధిక బాల కార్మికత, కనిష్ట స్త్రీల పోషకాహారం, వ్యవసాయంలో ఎక్కువ జనాభా, అసంఘటిత రంగంలో ఎక్కువ జనాభా, తక్కువ మానవాభివృద్ధి సూచిక (25) వంటి సామాజికార్థిక సూచికలతో ఆంధ్రప్రదేశ్ ఒక వెనుకబడిన రాష్ట్రంగా వుంది.

విద్య, ఆరోగ్యం, తాగునీరు, రవాణా వంటి సామాజిక సేవలపై ప్రభుత్వం వ్యయం ఎక్కువగా చేసి అభివృద్ధిపరిస్తే సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. సంస్కరణల కాలంలో ఈ వ్యయాలు తగ్గించబడ్డాయి. కొత్త ప్రభుత్వాలు వీటి ప్రాధాన్యతను గుర్తించి కేటాయింపులు, వ్యయాలు పెంచి వీటిని అభివృద్ధి చేయాలి.

సంక్షేమ కార్యక్రమాల తగ్గింపు :

సంస్కరణలు కాలంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, సంక్షేమం కొరకు చేసే ప్రభుత్వ వ్యయంపై వేటు పడింది. ఫలితంగా లబ్ధిదారుల సంఖ్య తగ్గిపోయింది. భూమి కొనుగోలు పథకం లబ్ధిదారుల సంఖ్య రాష్ట్రంలో 1999-00లో 16000 నుండి 2001-02లో 6815కు పడిపోయింది. చిన్న నీటిపారుదల పథకం లబ్ధిదారుల సంఖ్య 63,200 నుండి 7,940కు, భూమి అభివృద్ధి పథకం లబ్ధిదారుల సంఖ్య 25,000 నుండి 15,600కు, స్వయం ఉపాధి లబ్ధిదారుల సంఖ్య 12,000 నుండి 7.761కి తగ్గిపోయింది. ఎస్.సి.ల సంక్షేమానికి 1992-93లో ప్రభుత్వం కేటాయించిన మొత్తం రు.254 కోట్లు అయితే చేసిన ఖర్చు రు.253 కోట్లు. మొత్తం రెవెన్యూ ఖర్చులో దీని శాతం 3.7. 2000-01లో కేటాయింపు రు.263 అయితే ఖర్చు రు.229 కోట్లు కాగా, రెవెన్యూ ఖర్చులో దీని శాతం 1.1. ఈ విధంగా పది సంవత్సరాలలో ఎస్.సి.లపై సంక్షేమ వ్యయం బాగా తగ్గించబడింది. సామాజిక న్యాయం, సమానావకాశాల దృష్ట్యా కొత్త ప్రభుత్వాలు, సంక్షేమ వ్యయాన్ని పెంచి ఎక్కువ మంది లబ్ధిదారులకు సహాయాన్నందించాలి. చేతి వృత్తుల వారి ఆత్మహత్యలను నివారించాలి. దళిత బహుజనులకు అన్ని రంగాలలో, సంపదలో జనాభా దామాషాలో భాగస్వామ్యం కల్పించాలి. రిజర్వేషన్లను పటిష్టంగా అమలు జరిపి, ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లను తీసుకురావాలి.

నిరుద్యోగం భూతం :

సంస్కరణల కాలంలో తీవ్రమైన అతిపెద్ద సమస్య నిరుద్యోగం. తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక అంతానికి 2002లో నిరుద్యోగులు 10.60 కోట్లు వున్నారని అంచనా వేయబడింది. ఉద్యోగాల వృద్ధి రేటు 1983-94లో సగటున 2.04%గా వుంటే అది 1994-2000లో 0.98కి తగ్గిపోయింది. నిరుద్యోగుల వృద్ధి రేటు 1999-00లో మొత్తం శ్రమశక్తిలో 7.3%కి పెరిగింది. నిరుద్యోగం వేగంగా పెరుగుతుంటే ఉద్యోగాల నాణ్యత తగ్గుతోంది. 2000లో జాతీయ స్థాయిలో సంఘటిత రంగంలో ఉద్యోగాలు 8% వుంటే 92% అసంఘటిత రంగంలో వున్నాయి. రాష్ట్రంలో 7.4% సంఘటితరంగంలో, 92.6% అసంఘటిత రంగంలో వున్నాయి. అసంఘటిత రంగంలో ఉద్యోగ భద్రత, వేతనాలు తక్కువగా వుంటాయి. క్రమంగా ఉద్యోగాల్లో కాంట్రాక్టు పద్ధతి, క్యాజువల్ పద్ధతి పెరిగిపోతోంది. దీనితో కూడా భద్రత, వేతనాలు తగ్గిపోతాయి.

కొత్త ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యకు ప్రాధాన్యతనిచ్చి అందరికీ పని కల్పించాలి. ఇందుకోసం వివిధ చర్యలను తీసుకోవాలి. ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీంను అమలుపర్చాలి. పనిహక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించి అందరికీ ఉపాధి కల్పించాలి.

పేదరికం పెరుగుదల :

నిరపేక్ష, సాపేక్ష పేదరికాలు మన దేశంలో ఇంకా ఎక్కువగా వున్నాయి. ప్రభుత్వ అంచనాలు పేదరికం తగ్గుదలను చూపిస్తే, కొన్ని ఇతర అంచనాలు సంస్కరణల కాలంలో పేదరికం పెరిగినట్లు చూపించాయి. ఎనకనమిక్ సర్వే అంచనాల ప్రకారం 1993-94లో మన దేశంలో 35.97% ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన వున్నారు. గ్రామీణులు 37.27%, పట్టణ వాసులు 32.26% వున్నారు. 1999-00లో మొత్తం 26.10%, గ్రామాల్లో 27.09% మరియు పట్టణాల్లో 23.62%కి తగ్గారు. ప్లానింగ్ కమిషన్ అంచనా ప్రకారం 1993-94లో 35.97% ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉంటే 1997-98లో వారు 37.20%కి పెరిగారు యు.ఎన్.డి.పి. అంచనా

ప్రకారం రోజుకు ఒక డాలర్ ఆదాయం దారిద్ర్య రేఖగా మన దేశంలో 50% ప్రజలు ఆరేఖకు దిగువ వున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 1993-94లో 22.19% ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువ వుంటే, గ్రామీణులు 15.92% పట్టణ వాసులు 38.33% వున్నారు. 1999-00లో వారు మొత్తం 15.77%కు తగ్గితే గ్రామీణులు 11.05%, పట్టణ వాసులు 26.63% వున్నారు. గ్రామీణులలో ఎస్.టి.లు 23.15%, ఎస్.సి.లు 16.11%, ఓ.బి.సి.లు 9.60%, ఇతరులు 3.41% వుంటే, పట్టణ వాసులలో ఎస్.టి.లు 46.59, ఎస్.సి.లు 42.42%, ఓబిసిలు 32.62%, ఇతరులు 17.02% వున్నారు.

స్థానిక వ్యవసాయ కూలీ వృద్ధిరేటు 13 రాష్ట్రాల సగటు 1980లో 4.66% వుంటే 1990 దశకంలో 2.14%కి తగ్గింది. ఆంధ్రప్రదేశ్‌లో అది 4.91% నుండి 1.02%కి తగ్గింది.

పిడిఎస్ రైస్ స్కీం లబ్ధిదారులు 1999-00లో రాష్ట్రంలో గ్రామీణులు 81%, పట్టణ వాసులు 60% వున్నారు. వారు పొందిన తలసరి బియ్యం 2.53 కిలోలు, మరియు 1.89 కిలోలుగా వున్నాయి. తలసరి నికర ఆహార ధాన్యాల లభ్యం 1990-91లో రోజుకు 510.1 గ్రాములు వుండగా అవి 2001-02లో 466.0 గ్రాములకు తగ్గాయి. కొత్త ప్రభుత్వాలు పేదవారి జీవన ప్రమాణాలను పెంచి, పేదరికాన్ని నిర్మూలించడానికి ఎక్కువ ఉపాధి కల్పించి, వాస్తవిక వేతన రేట్లను పెంచి, పిడిఎస్ స్కీం ద్వారా అందరికీ ఎక్కువ ఆహార ధాన్యాలు, ఇతర కనీస అవసర వస్తువులను సబ్సిడీ రేట్లకు అందించాలి. ఆకలి చావులను నిర్మూలించాలంటే సబ్సిడీ బియ్యం ధరను తగ్గించాలి.

ప్రభుత్వ రుణభారం పెరుగుదల :

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రుణాలు పెరిగిపోయాయి. 1996-97లో అవి రు.17,220 కోట్లు వుంటే 2002-03లో రు.49,884 కోట్లకు పెరిగి, రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 19.10% నుండి 30.29%కి పెరిగాయి. రుణాలపై వడ్డీ చెల్లింపులు రు.1839 కోట్ల నుండి రు.6365 కోట్లకు పెరిగాయి. మొత్తం ప్రభుత్వ వ్యయంలో ఇవి 13.13% నుండి 19.18%కి పెరిగాయి. రాష్ట్రంలో తలసరి రుణం అత్యధికంగా వుండి, ఈ రుణాలు ఉత్పాదక కార్యక్రమంలో వ్యయం చేయబడిన దాఖలాలు లేవు. కాబట్టి అవి ఉత్పత్తిని పెంచకుండా, ద్రవ్యోల్బణాన్ని పెంచి ప్రజలపై భారంగా తయారయ్యాయి. కొత్త ప్రభుత్వం ఈ రుణాలను ఫ్రీజ్ చేసి తిరిగి చెల్లించే ఉపాయాలను ఆలోచించాలి.

రాష్ట్ర ద్రవ్య లోటు :

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌తో సహా అనేక రాష్ట్రాలు విత్త సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలతో పోలిస్తే 2001లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తలసరి ఆదాయం రు.2,594, తలసరి పన్నులు 1,376, తలసరి ప్రభుత్వ వ్యయం రు.3,004 వుండి తక్కువగా వున్నాయి. తలసరి రుణభారం రు.4,364, తలసరి వడ్డీ చెల్లింపులు రు.515 వుండి హెచ్చుగా వున్నాయి. రెవెన్యూ లోటు 1995-1996లో రు.767 కోట్ల నుండి 2001-02లో రు.3,595 కోట్లకు పెరిగింది. విత్తలోటు రు.2,445 కోట్ల నుండి రు.7,306 కోట్లకు పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఇదీ రాష్ట్రంలో వున్న ఆర్థిక దుస్థితి. ఈ పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని బయటపడవేయటం నూతన ప్రభుత్వం ముందున్న సవాలు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం రుణాల మాఫీ, రుణాల మార్పిడి, రుణాలపై వడ్డీరేట్లు తగ్గింపు, కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా 33%కి పెంచటం ద్వారా రాష్ట్ర విత్త సంక్షోభాన్ని తొలగించడానికి రాష్ట్ర అభివృద్ధికి సాయపడాలి. ○

(34వ పేజీ తరువాయి)

ఎన్నికల విశ్లేషణ - మహానాడు వైఫల్యం

సీట్లలో ఒకటి మాత్రమే తెలుగుదేశానికి దక్కింది. కృష్ణా జిల్లాలోని మొత్తం 17 సీట్లలో రెండు మాత్రమే తెలుగుదేశానికి లభించాయి. తెలుగుదేశం పార్టీ పెట్టిన తరువాత ఇంత ఘోర పరాజయం మున్నెన్నడూ అనుభవించలేదు.

కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వస్తే రాష్ట్రం చీలిపోతుందని చంద్రబాబు చేసిన హెచ్చరికను కృష్ణా, గుంటూరు జిల్లాలను ఎందుకు ఖాతరు చేయలేదు? రాష్ట్రం చీలిపోవలసి వస్తే అందుకు తాము వ్యతిరేకం కాదని కోస్తా ప్రజలు సంకేతం ఇచ్చారని నాకు అనిపిస్తున్నది. రాష్ట్రం చీలిపోతుందనే ప్రచారం చేస్తే ముఖ్యంగా రాజధాని కాగల అవకాశం ఉన్న గుంటూరు కృష్ణా జిల్లాల ప్రజలు ఇలా గాక మరొక విధంగా ఎందుకు ఓట్లు వేస్తారు ?

ముఖ్యమైన మూడు అంశాలపై ప్రజల తీర్పును మహానాడు విశ్లేషించుకోవడంలో విఫలమైంది. తన విధానాలు పునఃపరిశీలన చేసుకోవలసిన అవకాశాన్ని వదులుకొంది. 1999 ఎన్నికల తరువాత తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు ఏది చెబితే దానికి వంతపాడటం అలవాటైన మంత్రులు ఇతరులు తమ విధానాన్ని ఇంత త్వరలో మార్చుకొనగలరని అనుకోవడం పొరపాటు కావచ్చు. స్వతంత్రంగా ఆలోచించగల నాయకులకు గాని, కార్యకర్తలకు గాని తెలుగుదేశం పార్టీలో కొరత లేదు. అలాంటి అవకాశాన్ని కలిగించవలసింది పార్టీ నాయకత్వమే. అందులోనూ వైఫల్యమే! ○

'తెదేపా' ఓటమి తెలంగాణ ప్రజల చైతన్యానికి ప్రమాణం

- లియో అగస్టీన్
టి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు

తెలుగుదేశం కాదంది; కాంగ్రెస్ ఔననీ అనలేదు, కాదనీ అనలేదు. కాని తెలంగాణా ప్రజలు ఔనన్నారు. తెలంగాణా రాష్ట్ర సమితికి అఖండ విజయం చేకూర్చారు. 26 మందిని ఎంఎల్ఏలుగా అయిదుగురిని పార్లమెంటు సభ్యులుగా ఎన్నుకోవటం ద్వారా ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నినాదానికి దన్నుగా నిలిచారు.

తెలంగాణా ప్రజల చిరకాల వాంఛనుంచి వారి దృష్టిని మరల్చాలని అటు దేశవ్యాప్తంగా, ఇటు రాష్ట్రంలో, తెలుగుదేశం-భారతీయ జనతా పార్టీ కూటమి ఎంత విశ్వప్రయత్నం చేసిందో ఒక్కసారి నెమరు వేసుకొంటే, అంతటి విశ్వప్రయత్నాన్ని కూడా వమ్ము చేశారంటే, ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నినాదం ప్రజల మనస్సుల్లో ఎంతగా హత్తుకొని పోయిందో అర్థమవుతుంది.

నక్సలిజాన్ని రూపుమాపాలన్నారు, అభివృద్ధే ధ్యేయం, ఫీల్‌గుడ్, భారత్ వెలిగిపోతుంది అని కేంద్రపాలకులు, హైదరాబాద్‌ను సింగపూర్‌గా తీర్చిదిద్దుతాం, విజయవాడను వెనీస్‌గా మారుస్తాం దేశంలోనే రాష్ట్రాన్నే నెంబర్‌వన్‌గా అభివృద్ధి చేస్తాం అంటూ రాష్ట్ర పాలకులు అనేక ఆకర్షక నినాదాలతో ప్రజలను మభ్యపెట్టడానికి, ఆకర్షించడానికి ప్రయత్నించారు. కాని తెలంగాణా ప్రజల, రాష్ట్ర ప్రజల సమస్యలు వేరు. రైతుల ఆకలి చావులు, పాలమూరు జిల్లా నుంచి వలసలు, తాగునీరు, ఫ్లోరోసిస్, తెలంగాణ జిల్లాలగుండా ప్రవహిస్తూ కూడా, తెలంగాణా ప్రజలకు లభ్యంకాని నదీ జలాలు - ఇలాంటి సమస్యలన్నీ ప్రత్యేక తెలంగాణాలోనే పరిష్కారమవుతాయని భావించారు. ఉచిత విద్యుత్ సాధ్యంకాదని పాలకులు భావిస్తే సాధ్యమేనని తెలంగాణా ప్రజలు భావించారు. రాష్ట్ర పాలకులకు గోద్రాలో మారణహోమపు మంటలు భారత్ వెలిగిపోతున్నట్లు కనిపించడం విచిత్రమైన విషయం. ఇటువంటి విడ్డూరపు ఆలోచనలను తెలంగాణా ప్రజలు తమ ఓటు రూపేణా తృణీకరించారు.

> పార్లమెంటుకు అయిదుగురుని గెలిపించారు. పోటీ చేసిన ఆరవ సీటు కూడా కొంత పొరపాటు జరిగి వుండకపోతే గెలిచి వుండేవారు. $6 \times 7 = 42$ శాసనసభ సీట్లు గెలిచి వుండాల్సింది. పొత్తులు, సర్దుబాట్లు, కొన్ని కాంగ్రెస్ దూకుడు విధానాల వల్ల గండిపడింది. తె.రా.స. పొత్తుతో కాంగ్రెస్ ఎక్కువ లాభపడింది. కాని ప్రధాన శత్రువును ఓడించడం అవసరం. తె.రా.స. ఒంటరిగా పోరాడినా ఇన్ని సీట్లు దక్కి వుండేవి. త్రిముఖ పోటీ జరిగితే మళ్ళీ ఎన్.డి.ఏ. తెలుగుదేశం ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి వుండేవని తె.రా.స. సరైన నిర్ణయం తీసుకుంది.

తెరాస, కాంగ్రెస్ మిత్రపక్షాలు అసాంఘిక శక్తులట; రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారట. నక్సలైట్లతో కుమ్మక్కయ్యారట. ప్రపంచీకరణను ప్రయివేటీకరణను అడ్డుకొంటున్నారట. తె.దే.-భా.జా.పా. కూటమిని చిత్తుగా ఓడించటం ద్వారా తెలంగాణా ప్రజలు ఇవన్నీ కారుకూతలని తోసిపుచ్చారు.

రాష్ట్ర దుస్థితికి, రక్తపుటేర్లకు, పోలీసు కాంపులకు, ఆకలి చావులకు, తీవ్రవాదానికి అన్నింటికి అర్థశతాబ్దపు దుష్పరిపాలనే కారణం. ముఖ్యంగా సి.ఇ.ఓ. చంద్రబాబు ఏడున్నర కోట్ల ప్రజలు నివసించే రాష్ట్రాన్ని ఒక కంపెనీగా మార్చేసి ప్రపంచ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంగా మార్చేయగా, ఢిల్లీని వాజ్‌పేయి సర్కారు బహుళజాతీయ భారతీయ కార్యాలయంగా మార్చేశారు. వాళ్లు ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని కొల్లగొట్టడానికే రుణం అనే వుచ్చు విసిరి, రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర ప్రజల అభివృద్ధికి ఆటంకంగా నిలిచారు. అందుకే 1977 జ్ఞాపకంగా 1989 గుర్తుగా నియంతృత్వాన్ని ఓడించారు.

టి.ఆర్.ఎస్. నాయకుడు చంద్రశేఖరరావు ఒకసారి శాసనసభలో మాట్లాడుతూ "నాకు ఇప్పుడు జ్ఞానోదయం కలిగింది. తెలంగాణా కొరకు ఇప్పటి నుంచి శ్రమిస్తాను" అని అన్నారు. ఇంకోమాట కూడా అన్నారు. ఈ ప్రభుత్వాన్ని రాళ్ళతో కొట్టి చంపాల్సిన పనిలేదు. ప్రజలు ఓటు వేసి చూపిస్తారు." అని అన్నారు. ప్రజలే తమ మాట నిలబెట్టుకున్నారు.

పార్లమెంటుకు అయిదుగురుని గెలిపించారు. పోటీ చేసిన ఆరవ సీటు కూడా కొంత పొరపాటు జరిగి వుండకపోతే గెలిచి వుండేవారు. $6 \times 7 = 42$ శాసనసభ సీట్లు గెలిచి వుండాల్సింది. పొత్తులు, సర్దుబాట్లు, కొన్ని కాంగ్రెస్ దూకుడు విధానాల వల్ల గండిపడింది. తె.రా.స. పొత్తుతో కాంగ్రెస్ ఎక్కువ లాభపడింది. కాని ప్రధాన శత్రువును ఓడించడం అవసరం. తె.రా.స. ఒంటరిగా పోరాడినా ఇన్ని సీట్లు దక్కి వుండేవి. త్రిముఖ పోటీ జరిగితే మళ్ళీ ఎన్.డి.ఏ. తెలుగుదేశం ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి వుండేవని తె.రా.స. సరైన నిర్ణయం తీసుకుంది.

మైనారిటీ, దళిత, ప్రజాస్వామ్య శక్తులు, ప్రజాసంఘాలు ఉమ్మడి ప్రచారం బాగా పని చేసింది. ఇరాన్‌లో 70వ దశకంలో, ఫిలిప్పైన్స్‌లో 80వ దశకంలో మత, కుల, ఆధ్యాత్మిక శక్తుల నాయకత్వంలో ఫాసిస్టు మాఫియను గద్దె దించింది. మత, కుల, ధర్మసూక్తులు వల్లిస్తే భారత ప్రజలు సహించరని ఈ ఎన్నికలు రుజువు చేశాయి. ఆర్థిక అంశాలు వాటి పరిష్కారమే దేశానికి అవసరమని ఈ ఎన్నికలు రుజువు చేశాయి. ప్రత్యేక తెలంగాణా నినాదం వెనుక ప్రధానంగా ఆర్థిక సమస్యలున్నాయని మరువరాదు. స్వాభిమానం, స్వపరిపాలన కావాలని హైటెక్ బానిస బతుకులు వద్దని ప్రజలు ముక్తకంఠంతో తెలియచేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. చర్చలు మాత్రమే, మేలైన ఆలోచనలను మాత్రమే సరైన మార్గమని ప్రజలు చాటి చెప్పారు.

ఎన్నికల్లో ప్రజల తీర్పు వచ్చింది. ప్రత్యేక రాష్ట్రం ప్రకటించే వరకూ ప్రజలు ఉద్యమించాలి; ఉద్యమిస్తూనే వుంటారు. కాంగ్రెస్, టి.ఆర్.ఎస్. నాయకులు హైదరాబాద్-ఢిల్లీ ప్రయాణాల ప్రయాస పడాల్సిందే. ○

ఎన్నికల సంస్కరణలు ఎంతో అవసరం

- మాడభూషి శ్రీధర్
నల్సార్ లా కాలేజ్, అసోసియేట్ ప్రొఫెసర్

ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ఇన్ని లోపాలతో జరిగే ఎన్నికలు నిజంగా ప్రజాస్వామ్యాన్ని నిలబెడతాయా అని అనుమానం వస్తుంటుంది.

అడుగడుగునా ఓటరుకు గండాలే. అతని పేరు జాబితాలో ఉండదు. ఉంటే గుర్తించరు. తరువాత కొట్టేస్తారు. ఒకవేళ పేరు కొట్టివేయకపోయినా ఓటరును రానివ్వరు. ఈలోగా అతన్ని ఆలోచించుకోనివ్వరు. స్వేచ్ఛగా నిర్ణయించుకోనివ్వరు. ప్రచారాలతో బెదరగొడ్తారు. ప్రగల్భాలతో అదరగొడ్తారు. అన్నీ ప్రలోభాలే. అంతా ఉత్తుత్తి వాగ్దానాలే. ఓ పక్షం రోజులు వెంటపడతారు. ఏవో పంచిపెడతారు. అభ్యర్థులు ఎవరో ప్రత్యర్థులు ఎవరో తెలిసేలోగా సారా పారుతుంది. డబ్బు చేరుతుంది. బాంబులు పేలకుండా ఉంటే బూతులు స్వాధీనం కాకుండా ఉంటే, రౌడీలు రిగ్గింగు చేసుకోకుండా ఉంటే, ఓటరును అధికారులు గుర్తిస్తే గుర్తింపుకార్డును ఒప్పుకుంటే, ఓటింగ్ యంత్రం తెలిస్తే ఓటు వేయడం సాధ్యం అవుతుంది. ఇన్ని గండాలు దాటి ఆ ఓటరు వేసిన ఓట్లు చెల్లితే, వేయదలుచుకున్న గుర్తుకు పడితే, ఇక ఓటరకు పేరు నమోదులో ఇబ్బందులు.

వయోజనులందరికీ ఓటుహక్కు ఉందని ఆర్టికల్ 326 గ్యారంటీ ఇచ్చింది. జాతి, మతం, కులం, రంగు, ఆడ, మగా అనే తేడాల ఆధారంగా ఓటుహక్కు ఇవ్వడంలో వివక్ష కూడదని రాజ్యాంగం స్పష్టం చేసింది. పౌరులు, పిచ్చివారు కానివారు, ఎన్నికల అవినీతి నేరాలు చేయనివారు ఇతర నేరాలు చేయని వారు ఓటుహక్కుకు అర్హులు. ఇతర నేరాలలో ఐపిసిలో ఎన్నికలకు సంబంధించి కొన్ని నేరాలను పేర్కొన్నారు. ఎన్నికల్లో లంచం ఇచ్చినవారు తీసుకున్న వారు, అనవసర ప్రలోభాలకు గురిచేసిన వారు, రెండువర్గాల ప్రజల మధ్య ద్వేషాలు రెచ్చగొట్టినవారు, ప్రజాప్రాతినిధ్య చట్టం కింద నిర్వచించిన నేరాల ప్రకారం బ్యాలెట్ పత్రాలు ఎత్తుకుపోయినా, బూతుల రిగ్గింగ్ జరిపినా నామినేషన్ పత్రాలు చించినా, ఇతర ఎన్నికల సామగ్రిని ధ్వంసం చేసినా లేక ఇతర అధికారిక పత్రాలను ధ్వంసం చేసినా వారు ఓటు హక్కు కోల్పోతారు. అర్హతలున్నవారిని ఓటర్ల జాబితా నుండి తొలగించడానికి వీల్లేదు. ఈ ఎన్నికల సమయంలో లక్షలమంది ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయి. ఈసారి ఓటర్లు గుర్తింపు కార్డులు ఉండీ, అర్హతలు అన్నీ ఉండి కూడా వెనుదిరిగిపోవలసి వచ్చింది. ఓటరు పేరు నమోదు చేసుకోవడం నుంచి, అవసరమైతే పేరు అడ్రసు వయసు మార్పించే అవకాశం చాలా సులువుగా లభించే ఏర్పాట్లు చేయాలి. ఇంటర్నెట్ నుంచి లేదా పోస్టాఫీసు నుంచి లేదా టెలిఫోన్ ద్వారా ఓటరు జాబితాలో చేర్చుకునే ఏర్పాట్లు చేయడం మొదటి సంస్కరణ. ఈ పని చేయకపోతే ప్రజాస్వామ్యం, ఎన్నికలు అనే మాటలకు అర్థం ఉండదు.

మనదేశంలో ఎన్నికల కమిషన్‌కు రాజ్యాంగం అన్ని రకాల అధికారాలు ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించినంత వరకు ఎన్నికల కమిషన్‌కే ఉన్నతమైన అధికారాలు ఉంటాయని ఆర్టికల్ 324 తెలిపింది. కోర్టులు కూడా జోక్యం చేసుకోవడానికి వీల్లేదు. ఎన్నికల కమిషన్ అధికారాలను స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడేందుకు గాను 1991లో రాజ్యాంగాన్ని సవరించి బహుసభ్య సంఘంగా ఎన్నికల కమిషన్‌ను మార్చారు. నిజానికి అప్పుడు శేషన్ అధికారాన్ని తగ్గించడానికి ఈ సవరణ చేసినా కమిషన్ పటిష్టం కావడానికి ఉపయోగపడింది. రాష్ట్రపతి, ఇతర ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని వనరులను కమిషన్‌కు అందుబాటులో ఉంచాలని కూడా రాజ్యాంగం చెప్తున్నది. ఇంతటి అధికారాలను కమిషన్ వినియోగించుకుని స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు నిర్వహించడానికి ఉపక్రమించకపోతే ఈ అధికారాలు వృధా అవుతాయి.

> ఇటీవల మచ్చలేని మన్మోహన్ సింగ్ కూడా మచ్చ ఉన్న నాయకులను కాదనలేక తన మంత్రివర్గంలో చేర్చుకోవడం చూస్తే రాజకీయాలను నేరమయం కాకుండా కాపాడాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ నాయకత్వంలో ప్రభుత్వం నెలాయిస్తున్న పార్టీలకు, బయటనుంచి మద్దతు ఇస్తున్న మిత్రపక్షాలకు లేదని రుజువవుతుంది.

నేరమయమవుతున్న చట్టసభలు

ఇక ఎన్నికల సంస్కరణలకు ముఖ్యమైన మరో సమస్య చట్టసభలు నేరమయం కావడం. శాసనాలను ఉల్లంఘించి నేరాలు చేసిన వారే రాజకీయాల్లో చేరి టికెట్లు సంపాదించి, ఎన్నికల్లో గెలిచి, శాసనసభలో అడుగుపెట్టి, ఈ ప్రజలకు న్యాయం చేసేందుకు గాను శాసనాలు చేయడం ఒక విచిత్రమైన దారుణస్థితి. ఈ స్థితికి కారణం ఇప్పుడు ఎన్నికల్లో పోరాడుతున్న అన్ని రాజకీయ పార్టీలే అనడంలో ఏ సందేహం లేదు. నేరగాళ్లకు, నేరచరిత్ర ఉన్నవారికి, కండబలం, నల్లధనం ఉన్నవారిని ప్రోత్సహించి ఎన్నికల్లో దించడంలో ఏ పార్టీ కూడా వెనుకంజ వేయడం లేదు. ఎవరెన్ని నిందించినా, వేలెత్తి చూపినా నేరగాళ్లకే టికెట్లు ఇస్తారు. వారు ఎన్నికైన తరువాత మంత్రి పదవులు ఇస్తారు. ఇటీవల

మచ్చలేని మన్మోహన్ సింగ్ కూడా మచ్చ ఉన్న నాయకులను కాదనలేక తన మంత్రివర్గంలో చేర్చుకోవడం చూస్తే రాజకీయాలను నేరమయం కాకుండా కాపాడాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ నాయకత్వంలో ప్రభుత్వం చెలాయిస్తున్న పార్టీలకు, బయటనుంచి మద్దతు ఇస్తున్న మిత్రపక్షాలకు లేదని రుజువవుతుంది.

ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 8 ప్రకారం రెండేళ్లు లేదా అంతకన్న ఎక్కువ శిక్షపడిన వారు పోటీ చేయడానికి అనర్హులు. నేరాలు చేసిన వారు ఓటరుగా అనర్హులని ఆర్టికల్ 325, 326 చెప్తే, ఓటరు కాని వారు పోటీ చేయడానికి వీల్లేదని ప్రజాప్రాతినిధ్య చట్టం వివరించింది. నేరాలకు శిక్షపడినవారు కూడా పోటీకి అర్హులు కాదని సెక్షన్ 8 చెప్పింది. కాని అందులోనే ఒక మినహాయింపు ఇచ్చారు. శిక్షపడిన వారు కూడా కేసు అప్పీలులో ఉంటే పోటీ చేయవచ్చు. మనదేశంలో న్యాయవితరణ నత్తనడక నడుస్తుంది. కనీసం పదేళ్లయినా పూర్తికాకుండా కేసులు తెమలవు. వివాహం వివాదాలు ముగిసే వరకు దంపతులు వృద్ధులు కావడం, ఎన్నికల వివాదాలు తేలే వరకు శాసనసభ్యులు ముఖ్యమంత్రులై, మంత్రులై దేశాన్ని ఏలి కనీసం రెండు మూడు టర్మ్‌లు ఎన్నిక కావడమో లేదా ఓడిపోవడమో జరుగుతూనే ఉంది. అందుకు ఈ దేశ న్యాయవ్యవస్థను నిందించాలో, ఎన్నికల విధానాలను ఖండించాలో, మన ప్రజాస్వామిక గతి ఇంతే అనుకోవాలో తెలియదు.

ఈ లెక్కన పోటీ చేయడానికి అనర్హతలు ఎవరికీ ఉండవు. హత్య, మానభంగాలు, బారిదోపిడీలు చేసిన ఆరోపణలు ఎదుర్కొంటూ విచారణ కోసం జైలులో ఉన్నా సరే ఎవరైనా పోటీ చేయవచ్చు, ఆరోపణలు కోర్టు రికార్డు చేసినా, ప్రాథమికంగా నేరాలు నిజమేనని కోర్టు నమ్మిన తరువాత కూడా ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎవరూ ఆపలేరు. నేరం రుజువై శిక్షపడినా సరే ఆ తీర్పుపైన అప్పీలు చేసుకుంటే చాలు ఎన్ని ఎన్నికల్లోనైనా స్వేచ్ఛగా పాల్గొనే అవకాశం లభిస్తుంది. నేరస్తులను ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆపగలమా లేదా అన్నది చాలా సంక్లిష్టమైన న్యాయవివాదం. కాని తమ ఓటు అడుగుతున్న వారు నేరాల్లో ఇరుకున్న వారో కాదో తెలుసుకునే అవకాశం లేదా? అన్నది అసలు సిసలు ప్రశ్న. నామినేషన్‌తోపాటు అభ్యర్థుల బయోడేటా చెప్పి తీరాలని అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఆ బయోడేటా భయోడేటా అవునో కాదో జనం తేల్చుకుంటారన్నమాట.

తెలుసుకునే హక్కు ఉంది అని సుప్రీంకోర్టు చెప్పింది. ఎవరికి? ఏమిటి? ఓటర్లకు అభ్యర్థుల గురించి తెలుసుకునే హక్కు ఉందని 2002లో, 2003లో కీలకమైన కేసుల్లో తీర్పు చెప్పింది. ఓటర్లు తెలుసుకునేదేమిటంటే :

1. నేరాల చిట్టా : తమ ప్రతినిధులుగా ఉండగోరే వారు ఎవరు? వారిపైన నేరారోపణలు ఏమైనా ఉన్నాయా? వారికి ఎన్ని కేసుల్లో శిక్షపడింది? ఎన్ని కేసుల్లో అప్పీలు చేసుకున్నాడు? రెండేళ్ళ శిక్ష పడిన కేసులు ఎన్ని? అంతకన్న తక్కువ శిక్ష (జైలుగానీ, జరిమానా గానీ) పడిన కేసులు ఎన్ని? కేసులు రుజువుకాకపోయినా ఆరోపణల స్థాయిలో ఎన్ని కేసులు ఉన్నాయి? ఎన్ని కేసుల్లో నిర్దోషిగా బయటపడ్డారు? ఆ కేసుల ఆరోపణలు ఏమిటి? (అంటే ఊరికే సంఖ్య ఇస్తే చాలదు. ఆ నేరాల ఆరోపణ నుంచి శిక్ష లేదా నిర్దోషి, అప్పీలు దాకా అన్ని వివరాలు ఇవ్వాలన్న మాట)
2. నామినేషన్ వేయడానికి ముందు ఆరు నెలలోగా ఏదైనా రెండేళ్ళు లేదా అంతకన్నా ఎక్కువ శిక్ష పడగల నేరారోపణ (పెండింగ్) కేసులో నిందితుడా? ఏ ఆరోపణలు కోర్టు గుర్తించింది? ఏ ఆరోపణలను కోర్టు రూపొందించింది? ఆ వివరాలు
3. అభ్యర్థి ఆర్థిక స్థితి ఏమిటి? వారికి వున్న ఆస్తి ఎంత ? అభ్యర్థికి, ఆయన భార్యకు ఆయనపైన ఆధారపడిన వారికి ఉన్న ఆస్తిపాస్తులేమిటి? స్థిరాస్థి, చరాస్థి, బ్యాంకు ఖాతాలో ఎంత సొమ్ము ఉంది ?
4. అప్పుల చిట్టా : అప్పులు ఎన్ని ? సర్కారు వారికి లేదా ప్రభుత్వరంగ సంస్థలకు ఏమైనా బాకీ పడ్డారా ?
5. ఏం చదువుకున్నారు? విద్యార్హతలు ఏమిటి ?

నామినేషన్‌తో పాటు అభ్యర్థులు ఈ ప్రశ్నలకు జవాబులు ఇచ్చి తీరాలని కోర్టు వివరించింది. అహ్మదాబాద్ ఐఐఎంకు చెందిన ఒక ప్రొఫెసర్ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ పేరుతో ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో ప్రజలకు కనీసం అభ్యర్థుల నేర, ఆర్థిక, విద్యానేపథ్యం తెలుసుకునే హక్కు ఉందని ఒక ఆదేశం జారీ చేయాలని అభ్యర్థించారు. ఢిల్లీ హైకోర్టు ఆ అభ్యర్థనను 2000 సంవత్సరంలో ఆమోదించింది. అభ్యర్థుల నేరచరిత, ఇతర వివరాలు నామినేషన్‌తో పాటు అందించే ఏర్పాట్లు చేయాలని ఢిల్లీ హైకోర్టు ఎన్నికల కమిషన్‌ను, యూనియన్ ఆఫ్ ఇండియాను ఆదేశించింది.

కాని ఈ తీర్పును వ్యతిరేకిస్తూ యూనియన్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ తదితరులు సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లారు. ప్రజలకు ఆ విధంగా తెలుసుకునే హక్కు లేదని ప్రభుత్వం కొన్ని రాజకీయ పార్టీలు వాదించడం విశేషం. ఎన్నికల కమిషన్ కూడా పిటిషనర్ల వాదాన్ని అప్రజాస్వామికమని వ్యతిరేకించడం కూడా ఆశ్చర్యం కలిగించింది. కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతివాదిగా పాల్గొంటూ ప్రజానాయకుల ప్రైవేటు వ్యవహారాలు తెలుసుకునే హక్కు ప్రజలకు లేదని వాదించింది.

సుప్రీంకోర్టు కూడా ఢిల్లీ హైకోర్టు తీర్పును ఆమోదించింది.

రాజ్యాంగం ఆర్టికల్ 19(1)(ఎ)లో గ్యారంటీ ఇచ్చిన విధంగా పౌరుల వాక్ స్వాతంత్ర్యంలో కీలకమైన భాగంగా ఈ తెలుసుకునే హక్కు ఉందని అది ప్రాథమిక హక్కు అని వివరించింది. రాజ్యాంగ మౌలిక స్వరూపంలో ఒకటైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా, సమంజసంగా ఎన్నికలు జరపించాలంటే ఈ విధమైన సమాచార హక్కు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ ఆదేశాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పైన ఆర్టికల్ 324 కింద ఉందని కూడా సుప్రీంకోర్టు తీర్పు చేసింది.

ఈ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీచేస్తూ, ఇకనుంచి అభ్యర్థులు తమ నేరనేపథ్యాన్ని ఆఫిడవిట్ (ప్రమాణ పత్రం) రూపంలో వివరించాలని పేర్కొంది. సుప్రీంకోర్టు అంతవరకే చెప్పింది. కాని అక్కడితో ఆగకుండా ఎన్నికల కమిషన్, ఒకవేళ తప్పుడు సమాచారం ఇస్తే రిటర్నింగ్ అధికారి నామినేషన్ రద్దు చేయవచ్చునని కూడా ప్రకటించింది. అంటే అభ్యర్థిని అనర్హుడు చేస్తారన్నమాట. (తరువాత ఒక తీర్పులో ఈ అధికారం కమిషన్‌కు లేదని న్యాయస్థానం ప్రకటించింది) సుప్రీంకోర్టు తీర్పు చెల్లదని, దాన్ని అమలు చేయవద్దని, ఎన్నికల కమిషన్ ఆదేశాలు కూడా చెల్లవని అంటే కేంద్ర ప్రభుత్వం ప్రజాప్రతినిధుల చట్టాన్ని సవరిస్తూ ఒక ఆర్డినెన్సును జారీ చేసింది. తరువాత దాన్నే చట్టంగా ఆమోదించింది. ఈ చట్టంలో నేరచరితను అభ్యర్థులు వివరించాలని నియమం చేశారు. తనపైన రెండేళ్ళు అంతకన్న ఎక్కువ జైలుశిక్ష విధించదగిన ఆరోపణలు కోర్టు పెండింగ్ కేసులో రూపొందించిన సందర్భాలు ఉంటే తెలపాలి. ఏడాదిపాటు శిక్ష లేదా అంతకన్న ఎక్కువ కాలం శిక్షపడిన సందర్భాలు తెలపాలి. ఇవన్నీ అఫిడవిట్‌లో చెప్పాలి. ఆ అఫిడవిట్‌ను ప్రజలందరికీ కనబడే చోట ప్రదర్శించాలి అని కూడా పేర్కొన్నారు. అయితే అభ్యర్థులు ఆస్తుల అప్పుల వివరాలు మాత్రం ఇవ్వాల్సిన పనిలేదని, ఆ విధంగా ఇవ్వాలన్న కోర్టు తీర్పు, కమిషన్ ఉత్తర్వు చెల్లదని కూడా ఈ చట్టంలో ఒక సెక్షన్ (33 బి) చేర్చారు. ఈ చట్టాన్ని ఎడిఆర్ లోక్‌సత్తా, పియుసి సవాలు చేశాయి. ప్రాథమిక హక్కులో భాగమైన తెలుసుకునే హక్కును గుర్తించిన తరువాత తీసివేయడం చెల్లదని, ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు 2003లో ఈ చరిత్రాత్మకమైన తీర్పు చెప్పింది. ప్రస్తుతం నామినేషన్‌తోపాటు అభ్యర్థుల నేర, ఆస్తివివరాలతో ప్రమాణ పత్రం ఇవ్వడం తప్పనిసరి. ఆ అంశాలు ప్రచారం చేయాల్సిన బాధ్యత, ప్రజలది, జనబాహుళ్య మాధ్యమాలది.

అసలు ఎన్నికల నేరగాళ్లు ఎవరు?

ఒక కత్తిపోటు పొడిచి జైలుకు వెళ్లే వాడికన్న ఘోరమైన నేరస్తుడు ఎన్నికల్లో డబ్బుపంచి లంచాలు ఇచ్చి ప్రలోభాలు పెట్టి ఓట్లు దండుకుని అధికార పీఠాన్ని అలంకరించాలనుకునేవాడు. పోలింగ్ రేపనగా సారా ఏరులైపారుతున్నదని, డబ్బు నీళ్లలా పంచుతున్నారని ఎప్పటికప్పుడు చెప్పడమే మీడియా కర్తవ్యం. కెమెరాల ద్వారా వారిని జనం ముందుకు తేవడమే బాధ్యత. అటువంటి నేరగాళ్ల మీద వెంటవెంట కేసులు పెట్టి విచారణ జరిపి అరెస్టు చేసి ఎన్నికలయ్యే దాకా వారిని కటకటాల వెనుక ఉంచడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత. ప్రజాప్రతినిధులతో కూడిన ప్రజాప్రభుత్వం ఒకటి నామమాత్రంగా ఉన్నప్పటికీ ఎన్నికలు జరిగినంత కాలం పూర్తి యంత్రాంగం ఎన్నికల కమిషన్‌కు సహకరించాలని, వారి ఆదేశాలనే పాటించాలని చాలా స్పష్టంగా వివరించింది రాజ్యాంగం.

> లంచం అంటే అభ్యర్థి లేదా అతని ఏజెంటు లేదా అనుమతితో ఏ వ్యక్తి అయినా ఓటరుకు వోటు వేసేందుకు లేదా వోటు వేయకుండా ఉండేందుకు (ఎన్నికల్లో నిలబడడానికి నిలబడకుండా ఉండడానికి కూడా) ప్రత్యక్షంగాగానీ పరోక్షంగాగానీ ప్రలోభపెట్టాలన్న ఉద్దేశ్యంతో ఏ బహుమానమైనా, ప్రతిఫలమైనా లేదా వాగ్దానమైనా లంచం అవుతుంది.
>
> * * *
>
> పోలింగ్‌కు ముందురోజు డబ్బు సారా పంచితేనే నేరం. అంతకుముందు పంచితే కాకపోవచ్చు అని కొందరు అనుకుంటూ ఉంటారు. కాని అది సరికాదు. ఒక వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేస్తానని అధికారికంగా ప్రకటించిన నాటినుంచి అతను అభ్యర్థి అవుతాడు. ఆనాటి నుంచి అతని ఖర్చులు వ్యవహారాలు అంటే లావాదేవీలు ఎన్నికల చట్టాల పరిధిలోకి వస్తాయి.

విజయవాడ పెజ్జోనిపేటలో లోక్‌సభ అభ్యర్థి పైన, అతని అనుచరుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేశారు. డబ్బు పంచుతున్న దృశ్యాలను ఈ టివి ప్రసారం చేసింది. ఓటర్లకు డబ్బు పంచే విషయంలో తలెత్తే లావాదేవీలను స్పష్టంగా ఈ టివి కెమెరా కన్ను జనవాహినికి చూపించింది. తరవాత 'ఈనాడు'లో ఆ దృశ్యాలను ప్రచురించింది. ఇది ప్రాథమిక సాక్ష్యంగా పరిగణించి అక్కడి ఎన్నికల అధికారి అయిన జాయింట్ కలెక్టర్ ఫిర్యాదు చేసిన తరవాత పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రజాప్రాతినిధ్య చట్టం 1951ను 1956లో సవరించిన తరువాత ఏడు రకాల ఎన్నికల నేరాలను ఏడురకాలుగా వర్గీకరించారు. వీటిలో మొదటిది లంచాలు ఇవ్వడం, ఓటర్లకు డబ్బు పంపడం ప్రత్యక్షంగా వారికి లంచాలు ఇవ్వడమే అన్నమాట. సెక్షన్ 123 ఈ విధంగా చెప్తున్నది.

లంచం అంటే అభ్యర్థి లేదా అతని ఏజెంటు లేదా అనుమతితో ఏ వ్యక్తి అయినా ఓటరుకు వోటు వేసేందుకు లేదా వోటు వేయకుండా

(మిగతా 45వ పేజీలో)

ప్రజాస్వామ్య పరిణతకు 2004 ఎన్నికలు ఒక ప్రమాణం

- దిగుమర్తి నరసింహారావు

పద్నాల్గవ లోక్‌సభ, 12వ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలు ఒక విధంగా చెప్పాలంటే దేశ రాజకీయాలలో చాలా మౌలికమైన రాజకీయ మార్పులకు అంకురార్పణ చేశాయి. అందుకే ఆ ఎన్నికల ఫలితాలు, ప్రజలను, రాజకీయ నాయకులను, విశ్లేషకులను, ఎన్నికల ఫలితాలు అంచనాలు వేయడంలో 'సెఫాలజిస్టులు' అని పిలువబడే నిపుణులను, విభ్రాంతి పాలు చేయడమే కాకుండా, దేశంలో ఒక సంచలనాన్నే సృష్టించాయంటే అతిశయోక్తి కాదు. భారతదేశ ప్రజాస్వామిక అభ్యుదయ విప్లవంలో ఒక ముఖ్య ఘట్టమని చెప్పవచ్చు. 1952 ఎన్నికలతో ప్రారంభమైన ఈ ప్రజాస్వామిక విప్లవం, గత 52 ఏండ్లలోను వివిధ మలుపులు తిరిగింది. ఒక విధంగా ఒక ఎన్నికలలో రెండుడగులు ముందుకు వేస్తే, తదుపరి ఎన్నికలలో ఒక అడుగు వెనుకకు వెళ్ళడం జరిగింది. 1987లో కేరళ రాష్ట్రంలో ప్రజాస్వామిక వయోజన రహస్య ఓటింగ్‌తో కమ్యూనిస్టు ప్రభుత్వం అక్కడ ఇ.ఎమ్.ఎస్.నంబూద్రిపాద్ నాయకత్వాన ఏర్పడడంతో, దేశంలో సాయుధ విప్లవం అవసరం లేకుండానే సామ్యవాద సమాజం, ప్రభుత్వం ఏర్పడవచ్చునన్న విశ్వాసం ప్రజలలో కలిగింది. తరువాత కాంగ్రెస్ పార్టీ, ప్రజాసోషలిస్టులు నాయర్ సంఘం నాయకులు పద్మనాభన్, కేథలిక్ విద్యాసంస్థల నాయకుడు ఫాదర్ వడక్కన్ నాయకత్వంలో విప్లవ ప్రతిఘాత శక్తులు ఆ ప్రభుత్వాన్ని పడగొట్టి ధానుపిళ్ళై నాయకత్వంలో ధనిక వర్గాల ప్రభుత్వం ఏర్పాటు చేయడం అందరకు తెలిసిందే. అదే విధంగా 1967లో ఇందిరాగాంధీ నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరాగాంధీని నాయకత్వం మార్చాలని 1969లో సంజీవరెడ్డి, కామరాజ్ నాదర్, అతుల్యఘోష్, నిజలింగప్ప మున్నగు 'సిండికేట్' నాయకులు ఒక కూటమిగా ఏర్పడి, రాష్ట్రపతి ఎన్నికలలో స్వతంత్ర పార్టీ, జనసంఘ్‌లతో కలిసి చేసిన ప్రయత్నాలను, కాంగ్రెస్ ఇందిరాగాంధీ నాయకత్వంలోని గ్రూపు, కమ్యూనిస్టులు ఇంకా ఇతర ప్రజాస్వామిక వాదులతో చేతులు కలిపి సిండికేటు నాయకుల ఎత్తులను వమ్ము చేయడం మరో ప్రధాన ఘట్టం. తరువాత 1972, 1974 సంవత్సరాల్లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బాంగ్లా కాంగ్రెస్, వామపక్ష సంఘటనల ప్రభుత్వం ఎన్నికలలో గెలిచినా, ప్రభుత్వం ఏర్పరచకుండా, రాష్ట్రపతిపాలన విధించడం, మరో మలుపు. ఆ తరువాత పశ్చిమ బెంగాల్‌లో 1977 నుండి నేటి వరకు అవిచ్ఛిన్నంగా వామపక్ష సంఘటన ఎన్నికలలో అజేయంగా నిలబడి, మార్క్సిస్టు, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నేటివరకూ ప్రభుత్వం సాగించడం, ప్రజాస్వామిక అభ్యుదయ విప్లవ శక్తులు సాధించిన మరో విజయం. త్రిపుర రాష్ట్రంలో వామపక్ష సంఘటన ప్రభుత్వం ఏర్పడటం మరొకటి.

అయితే 1975లో అభివృద్ధి నిరోధక శక్తులు అన్ని కలిసి ఇందిరాగాంధీ నాయకత్వం పడగొట్టాలని చేసిన ప్రయత్నంగా అలహాబాద్ హైకోర్టు తీర్పు రావడం, ఇందిరాగాంధీ అత్యయిక పరిస్థితి ప్రకటించడం, సంస్థాగత కాంగ్రెస్, స్వతంత్ర పార్టీ, జనసంఘ్‌లు కలిసి జనతా పార్టీగా ఏర్పడడం, లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ నాయకత్వంలో దేశంలోని ఇందిరాగాంధీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అలజడి సృష్టించడం, తత్ఫలితంగా 1978 ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) ఓడిపోవడం, మొరార్జీ నాయకత్వంలో జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడడం, విప్లవ ప్రతీఘాతక శక్తులు సాధించిన మరో విజయం. 1988లో ఇందిరాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ (ఐ) తిరిగి అధికారంలోకి రావడం, 1984లో ఇందిరాగాంధీని ఆమె రక్షణ కోసం ఏర్పాటు చేసిన భద్రతా సిబ్బందే ఆమెను కాల్చిచంపడం, తదుపరి రాజీవ్‌గాంధీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడి, 1989 ఎన్నికలలో దిగ్విజయం సాధించడం, 1991లో రాజీవ్‌గాంధీని ఎల్.టి.టి.ఇ.కి చెందిన టెర్రరిస్టులు హత్య చేయడం, ఆయన స్థానంలో పి.వి.నరసింహారావు నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం మరో చెప్పుకోదగ్గ ఘట్టం. ఈ మలుపుతో "ఆర్థిక సంస్కరణలు" పేరుతో, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రోత్సాహంతో, స్ఫూర్తితో ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, స్వేచ్ఛా వ్యాపారం, సరళీకృత ఉదార ఆర్థిక విధానాలకు శంకుస్థాపన జరిగింది. అంతవరకూ నెహ్రూ, ఇందిరాగాంధీల విధానంగా పబ్లిక్ రంగం ఆర్థిక శిఖరాలను అధిష్టించడం, వినిమయ వస్తువులను ఉత్పత్తి చేసే పరిశ్రమలు ప్రైవేటు రంగానికి అప్పచెప్పడం, భూసంస్కరణలు, వ్యవసాయ సంస్కరణలు, రేషనింగ్ విధానం, విస్తరణ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), పంచవర్ష ప్రణాళికల ద్వారా, దేశ ఆర్థిక సమాజ, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి సాధించడం అనే లక్ష్యాలతో కొనసాగిన కాంగ్రెస్ విధానాలకు, నీళ్ళు వదలడం జరిగింది. దీనితో దేశంలోని పెట్టుబడిదారీ, ధనిక వర్గాల పలుకుబడి ప్రభుత్వంలో పెరగడమే కాకుండా, అవినీతి, ప్రభుత్వంలోనూ, పరిపాలనలోనూ, విపరీతంగా పెరిగి, కాంగ్రెస్ పార్టీ అభాసు పాలైంది. ఈ పరిణామాలకు ఇంచుమించు సమానాంతరంగా, మొరార్జీ ప్రభుత్వ పతనంతో జనతా పార్టీ విచ్ఛిన్నం కావడం దానిలో భాగమైన బి.జె.పి., సంఘ్‌పరివార్‌కు చెందిన జనసంఘ్, భారతీయ జనతా పార్టీగా (బి.జె.పి.) అవతరించి దేశంలోని అభివృద్ధి నిరోధక హిందుమతతత్వ, మూఢ శక్తులకు నాయకత్వం వహించడంతో, దేశంలోని పెట్టుబడిదారి, ధనికవర్గ శక్తులు దానిని ఆశ్రయించడం జరిగింది.

1996 నుంచి కింద పడుతూ లేస్తూ ఉత్తరప్రదేశ్ మొట్టమొదటిసారిగా ఇతర పార్టీల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం, తరువాత రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోనూ కూడా రాష్ట్ర ప్రభుత్వాలను సాధించడం ఇటీవల చరిత్ర.

ఈ విధంగా భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో త్యామ్నాయంగా రూపుదిద్దుకుంది. కాంగ్రెస్ పార్టీ బలహీన పడడంతో విధ రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు అధికారం సాధించాయి. ఈ ాంతీయ పార్టీలతో. బి.జె.పి. పొత్తు పెట్టుకొని, క్రమంగా ఇంతవరకు త్తర హిందూస్థాన్ రాష్ట్రాలకే పరిమితమైన దక్షిణ తూర్పు (ఒరిస్సా), శ్చిమ గుజరాత్, మహారాష్ట్రలలో కూడా కొంత రాజకీయ స్థానం ల్పించుకొంది. అలాగే అస్సాం మున్నగు ఉత్తర ఈశాన్య రాష్ట్రాలలో ూడా అక్కడ ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకొని కొంత రాజకీయ లుకుబడి సంపాదించుకొంది. తత్ఫలితంగా 1996-99 మధ్యన ఏర్పడిన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు ప్రజలలో పలుకుబడి, రాజకీయ మద్దతు ధించలేకపోవడంతో, వామపక్ష పార్టీలు, కొన్ని సందర్భాలలో కాంగ్రెస్ ు నుండి ఇచ్చిన మద్దతు కూడా నిలదొక్కుకోలేకపోయాయి. దానితో జె.పి. రాజకీయ ప్రాబల్యం. పరిపాలనలో జాతీయ, అంతర్జాతీయ ర్పొరేట్ సంస్థలతోపాటు ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి లుకుబడి పెరిగింది. వీటి ప్రభావమే 1999లో లోక్‌సభకు జరిగిన న్నికలలో బి.జె.పి. ఇతర పార్టీల కన్నా ఎక్కువ స్థానాలు పెంచుకోవడంతో, ి ఇతర చిన్న, చిన్న ప్రాంతీయ పార్టీల మద్దతుతో మొత్తం 19 పార్టీలతో సి బి.జె.పి. నాయకత్వంలో, నేషనల్ డెమొక్రటిక్ ఎలయన్స్ అన్న ఘటన పేరుతో అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వం ప్రభుత్వాన్ని ్పాటు చేసి, అయిదు సంవత్సరాలు కేంద్రంలో పరిపాలన ిగించగలిగింది.

2004 ఏప్రిల్-మే నెలలో లోక్‌సభకు ఈ నేపథ్యంలో ఎన్నికలు గాయి. 1999 వాజ్‌పేయి నాయకత్వంలో ఎన్.డి.ఎ ప్రభుత్వం ఏర్పడిన వాత, దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులు, ముఖ్యంగా హిందు మతతత్వ లు పుంజుకుని వాటికి ప్రతీకగా నిలిచిన హిందూ విశ్వపరిషత్, రంగ్‌దళ్ కార్యకర్తల ఆగడాలు ప్రారంభం అయ్యాయి. ముందుగా ్యప్రదేశ్‌లో జాబుహా జిల్లాలో క్రిష్టియన్ నన్సు(మహిళా మత ారకులు)పై అత్యాచారం. క్రిష్టియన్ సంస్థలు నడిపే విద్యాలయాలు, ులపై దాడులు, దేశపత్రికల్లో ప్రముఖ స్థానం ఏర్పరచుకున్నాయి. వాత ఒరిస్సాలో మోహన్‌పురంలో ఆస్ట్రేలియన్ మతప్రచారకుడు, ున ఇద్దరు కుమారుల సజీవ దహనం జరిగింది. ఈ సంఘటనలపై, దించవలసిన రీతిలో ఎన్.డి.ఎ. ప్రభుత్వం స్పందించకపోవడంతో, ఉదంతాలు మిగతా రాష్ట్రాలకు క్రమంగా వ్యాపించాయి. 2002లో పి అధికారంలో ఉన్న గుజరాత్‌లో ఈ హింసాత్మక సంఘటనలు స్థాయికి అందుకున్నాయి. అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన వారిమీద, ఖ్యంగా మహమ్మదీయుల మీద మారణహోమం జరగడం, స్త్రీలపై ్యచారాలు జరపడం, ఆస్తులు ధ్వంసం చేయడం, ప్రపంచంలోనే ఒక ఘాతుకంగా పేర్కొనబడింది. ఈ ఘాతుకాలు జరిపిన సంస్థలకు కార్యకర్తలకు, గుజరాత్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నరేంద్రమోడి, పరోక్ష మద్దతు ఉందని, ఈ సంఘటనపై జరిపిన హ్యూమన్ రైట్స్ కమిషన్, యితర సంస్థలు జరిపిన విచారణలో తేలింది. అయినప్పటికీ కేంద్రంలోని వాజ్‌పేయి ప్రభుత్వం తమకేమి పట్టనట్లు వ్యవహరించింది.

దానికి తోడు ఈ అయిదేండ్ల పరిపాలనలో, భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఇంచుమించుగా అధోగతిపాలైంది. ప్రభుత్వ విధానాల ఫలితంగా, పెట్టుబడిదారీ సంస్థలు, ధనిక వర్గం వందల కోట్ల రూపాయలకు పడగలెత్తి, దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు బాగా పెరిగి, 'ధనిక భారతం', 'దరిద్ర భారతం' అని రెండు దిశలుగా ఎవరికివారే యమునా తీరే అన్నట్లు విడిపోతున్నా వాజ్‌పేయి ప్రభుత్వం నిర్లిప్తంగా ఉండిపోయింది. అవినీతి పెచ్చుపెరిగి పోయింది. విద్యా, సాంస్కృతిక రంగాల్లో యిదే అదను అనుకొని, మానవ వనరులశాఖామాత్యులు మురళీ మనోహర్ జోషి, హిందుత్వ మతతత్వ సిద్ధాంత అవగాహనను ఎన్.సి.ఆర్.టి.లోని అభ్యుదయవాదాల్ని తొలగించి, పాఠశాల గ్రంథాలలో, పాఠ్యాంశాలలో, సాంస్కృతిక సంస్థలలో బాహాటంగా చొప్పించడం జరుగుతుంది.

ఈ విధంగా రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో అనాదిగా వస్తున్న అభ్యుదయ, లౌకిక సాంప్రదాయాలను, తుదముట్టించి చరిత్రను తిరగరాయడం, భారతదేశంలో అత్యధికులైన హిందువుల యిష్టాయిష్టాలకు లోబడి, అల్పసంఖ్యాకవర్గాలు మసలుకోవాలన్న రీతిలో ప్రవర్తించాలన్న భావన బిజెపి, సంఘ్‌పరివార్ కార్యకర్తలు దేశంలో వ్యాపింపచేయడం ప్రారంభించారు. వారిని ఏవిధంగాను ఎన్‌డిఎ ప్రభుత్వ నాయకులు, ముఖ్యంగా ప్రధాని వాజ్‌పేయి నివారించడానికి చర్యలు తీసుకోలేదు. లాభాలు సంపాదిస్తున్న పబ్లిక్‌రంగ సంస్థలను కావాలని ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం సాగిపోయింది. నిత్యావసర వస్తువులైన వంటగ్యాసు, కిరోసిన్ మున్నగు వినిమయ వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. మధ్య తరగతిలో క్రిందస్థాయి ప్రజలు, బీదలు వారు పొదుపు చేసుకునే నేషనల్ సేవింగ్స్, సర్టిఫికెట్ల మీద వడ్డీరేట్ల, జాతీయ బ్యాంకుల్లో సేవింగ్స్ డిపాజిట్స్ మీద వడ్డీరేట్లు తగ్గించడం, ఫించన్లు, ప్రావిడెంట్ ఫండ్ వడ్డీరేట్లు తగ్గించి వీలైనంత వరకు ప్రజల్లో వారి పొదుపు మొత్తాలను, కార్పొరేట్ సంస్థల పరిశ్రమలలో వాటాల రూపంలో పెట్టుబడి పెట్టాలన్న తాపత్రయం, ఒక ప్రభుత్వ ఆర్థిక విధానంగా మారింది. దీనివలన అనేకవేల మంది నష్టపోయారు. ఇవి వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం సాధించిన "విజయాలు". ధనిక, పెట్టుబడిదారీ, కార్పొరేట్ వర్గాలకు సహాయపడాలన్న లక్ష్యంతో విధానాలను రూపొందించడం జరిగింది. అందులో కృతకృత్యులయ్యారు.

ఇంక రాజకీయంగా, బిజెపి, సంఘ్‌పరివార్ నాయకులు, కార్యకర్తలు, ప్రధాన, ఉపప్రధానమంత్రితో సహా ఈ ఎన్నికల్లో, విధాన, కార్యక్రమ విషయాలు పట్టించుకోకుండా, కేవలం కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధి, ఇటలీలో జన్మించడం వలన, భారత రాజ్యాంగం పౌరహక్కు కలిగినా, ప్రధాని పదవికి అనర్హురాలన్న ఏకైక లక్ష్యంతో ఎన్నికల ప్రచారం

సాగించారు. ఇలాంటి వ్యక్తిగత ప్రచారంతో సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా. దేశ ప్రజల్లో ఆమె ఎడల ఒక వ్యతిరేక భావం సృష్టించాలన్న ప్రయత్నంగానే ఎన్నికల పోరాటం జరిగింది. అంతేకాని ప్రజాసమస్యలు కాని, గుజరాత్ వ్యవహారాలు కాని, బిజెపి, ఎన్‌డిఎ నాయకత్వం మాటవరసకైనా తడమలేదు. దాంతో ప్రజలకు ఆసేతు హిమాలయాల వరకు, బిజెపి సంఘ్‌పరివార్, అసలురూపు బహిర్గతమైంది. అవి హిందువులు విశ్వసించే మతసాంప్రదాయాలకే అవమానకరమన్న భావం ప్రజల్లో పెరిగింది. తత్ఫలితమే, లోక్‌సభ ఎన్నికలలో అన్ని రాష్ట్రాల్లోనూ, బిజెపి, ఒక్క మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలను మినహాయిస్తే, ఘోరమైన అపజయం చవిచూడవలసి వచ్చింది. 1999 లోక్‌సభలో 181 స్థానాలు సాధించిన బిజెపి, 2004 ఎన్నికలలో ఇంచుమించు 50 స్థానాలు పోగొట్టుకుంది. అదే స్థాయిలో దాని మిత్రపక్షాలు ఓటమి చవిచూశాయి. ఎన్నికల ముందుగానే డిఎమ్‌కె, పిఎమ్‌కె మున్నగు పార్టీలు బిజెపి కూటమి నుండి విడిపోయాయి.

అన్నిటికన్నా ప్రధానమైన విషయం, దేశంలో బిజెపి, సంఘ్‌పరివార్ ఆధ్వర్యంలో పెరుగుతున్న హిందుత్వ మతతత్వ సిద్ధాంతాన్ని తిప్పికొట్టాలంటే, కాంగ్రెస్ పార్టీ ఒక్కటి ఎదుర్కొలేదని, అందుచేత అది దేశంలోని ఇతర లౌకిక, ప్రజాస్వామిక శక్తులతో పొత్తుపెట్టుకొని, ఎన్నికలలో బిజెపి, ఎన్‌డిఎ పార్టీలను ఓడించే ఏకైక లక్ష్యంగా పెట్టుకోవాలన్న నిర్ణయానికి రావడం, ఎప్పుడైతే కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుందో, ఆ నిర్ణయం అమలుపరిచేందుకు వామపక్షాలు, ముఖ్యంగా సిపిఎం, సిపిఐ పార్టీలు, తమిళనాడులో కరుణానిధి నాయకత్వంలోని డిఎంకె, బీహారులో లాలూప్రసాద్ యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్, జనశక్తి పార్టీలు తమ వత్తాసు పలికాయి. ఇవి ఒక కూటమిగా ఏర్పడకపోయినా, స్థానాల విషయంలో ఒక అంగీకారానికి వచ్చి, చాలాచోట్ల బిజెపి, ఎన్‌డిఎ అభ్యర్థులతో ప్రత్యక్ష పోటీలో పాల్గొన్నాయి. దీని ఫలితమే, కాంగ్రెస్ దాని మిత్రపక్షాలకు 219, బిజెపి కూటమికి 189, వామపక్షాలకు 61, ఇతరులకు 71 సీట్లు గెలుచుకోవడం.

ఓటర్లను చైతన్యపరచింది ఈ ఎన్నికల్లో రెండే రెండు విషయాలు. మొదటిది, హిందుత్వ మతతత్వ సిద్ధాంతానికి వ్యతిరేకపరిచే అవకాశం ఈ ఎన్నికలు కలిగించాయి. రెండవది, యింతవరకు ఆర్థిక సంస్కరణల పేరుతో ఆచరణలో ఉన్న ఆర్థిక విధానాలు, సాధారణ ప్రజల జీవితాలను మరింత దుర్భరం చేయడంతో, ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రోద్బలంతో అమలుచేస్తున్న ఆర్థిక విధానాల యెడల వివిధ వర్గాల వైఖరి ముఖ్యంగా ఆర్థిక దోపిడీకి గురైన వర్గాల ఏహ్యభావం, వ్యతిరేకత.

జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వంలోని మిశ్రమ ప్రభుత్వం ఉమ్మడి కార్యక్రమాన్ని విధేయతతో అమలుపరచి తిరిగి కొంతవరకైన నెహ్రూ, ఇందిరాగాంధీ విధానాలను పునరుద్ధరించి, పబ్లిక్‌రంగం విస్తరణ చేసి, ప్రపంచ బ్యాంక్ అంతర్జాతీయ ద్రవ్యనిధి యాజమాన్యాలకు, భారతదేశ స్వాతంత్ర్య ప్రతిపత్తికి ఎటువంటి లోటు రానీయమని ధీమాగా చెప్పగలిగితే, తిరిగి హిందూత్వ మతతత్వం ఫాసిస్టు శక్తులు పుంజుకోవడం కష్టం. ప్రజాస్వామిక అభ్యుదయ శక్తులు పురోగమనం మరో మజిలీ ముందుకు సాగిపోతుంది. ○

(42వ పేజీ తరువాయి)

ఎన్నికల సంస్కరణలు ఎంతో అవసరం

ఉండేందుకు (ఎన్నికల్లో నిలబడడానికి నిలబడకుండా ఉండడానికి కూడా) ప్రత్యక్షంగాగానీ పరోక్షంగాగానీ ప్రలోభపెట్టాలన్న ఉద్దేశ్యంతో ఏ బహుమానమైనా, ప్రతిపాదనైనా లేదా వాగ్దానమైనా లంచం అవుతుంది. ఓటు వేయడానికి లేదా ఓటు వేయకుండా ఉండడానికి (ఎన్నికల్లో నిలబడడానికి నిలబడకుండా ఉండడానికి కూడా) ఈ బహుమానాన్ని తీసుకున్న వారు లేదా అందుకు ఒప్పుకోవడం కూడా లంచగొండితనం నేరమే అవుతుంది. ఈ సెక్షన్‌లో ఒక వివరణ కూడా ఉంది. లంచం అంటే ధనంగానీ, ధనంతో విలువకట్టగల కానుకలు మొదలైన వాటికి పరిమితం కాదు. ప్రతిఫలం రూపంలో ఉన్న అన్ని రకాల వినోదాలు, అన్ని రకాల పద్ధతులు కూడా లంచాల పరిధిలోకే వస్తాయి. ఎన్నికల సందర్భంగా న్యాయంగా చేసిన, ఎన్నికల అకౌంట్‌లో చూపిన ఖర్చులను తీసుకోవడం మాత్రం లంచం కిందికి రాదని ఈ వివరణలో ఉంది.

వీటికి ఉదాహరణలుగా మన మీడియాలో వచ్చిన అనేక ఉదంతాలనే తీసుకోవచ్చు. విజయవాడలో ఒక అభ్యర్థి డబ్బు పంచడం నేరుగా లంచగొండితనమే అవుతుందని వేరే చెప్పనవసరం లేదు. అయితే ఇందులో డబ్బును అభ్యర్థి నేరుగా పంచకపోయినా, అతని అనుమతితో పంచినట్లయితే అభ్యర్థి కూడా నేరస్తుడవుతాడు. అందుకే అభ్యర్థి పైన అతని అనుచరులపైనా కేసులు పెట్టారు. పెట్టాలి. పోలింగ్‌కు ముందురోజు డబ్బు సారా పంచితేనే నేరం. అంతకుముందు పంచితే కాకపోవచ్చు అని కొందరు అనుకుంటూ ఉంటారు. కాని అది సరికాదు. ఒక వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేస్తానని అధికారికంగా ప్రకటించిన నాటినుంచి అతను అభ్యర్థి అవుతాడు. ఆనాటి నుంచి అతని ఖర్చులు వ్యవహారాలు అంటే లావాదేవీలు ఎన్నికల చట్టాల పరిధిలోకి వస్తాయి. 1970లో ఇందిరాగాంధీ 29 డిసెంబర్‌నాడు ఒక విలేకరుల సమావేశంలో రాయబరేలినుంచి తానే కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించారు.

ఆమెనే ఆనాడు పార్టీ అధ్యక్షురాలు కూడా. అప్పటికి ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాకపోయినా (జనవరి 27న నోటిఫికేషన్ అధికారికంగా జారీ అయింది) ఆమెను అభ్యర్థిగా పరిగణించాలని ఆమె వ్యవహారాలను ఆనాటి నుంచి చట్టాల పరిధిలో ఉన్నాయా లేవా అని పరిశీలించాలని అలహాబాద్ హైకోర్టు ఆ చారిత్రాత్మకమైన కేసులో తీర్పు చెప్పింది. ○

(మిగతా సంచికలో)

With Best Compliments from:

SRI VENKATASAIRAM AUTOMOTIVES (P) LTD.

AUTHORISED SERVICE CENTRE



bajaj auto ltd

AKURDI, PUNE - 411 035

Y. Shyam Kumar
MANAGING DIRECTOR
Mobile: 31001050



- *TWO WHEELER sales on easy instalments. Servicing by **Bajaj** Trained Mechanics.*
- *REE SERVICING (coupons) will be accepted wherever you buy vehicle*
- *SPARE PARTS under warranty will be replaced free of cost.*
- *EXCHANGE (Any make) your old two wheeler with **Bajaj** two wheeler*

42-22, Susilpa Hills, S.P. Nagar, Moula-ali, Hyderabad - 500 040
Ph: 27123701, 27141149

Owned, Printed and Published by V.Hanumantha Rao at D.No. 8-3-898/22, Road No. 3, Nagarjuna Nagar, Hyderabad-500 073. Ph: 23748672
DTP at: AVM Graphics, Vidyanagar; Printed at: Nutan Art Printers, Lakdi-ka-pool, Hyderabad. Editor : V.Hanumantha Rao

NI Regn. No. APTEL/2003/11482

Postal Regn. No. LII/NP/H-HD1029/2004-06



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజలు దీవించిన ప్రభుత్వం
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

ప్రభుత్వ ప్రాధాన్యతలు

- రైతులకు ఉచిత విద్యుత్
- పావలా వడ్డీకే డ్వాక్రా మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు రుణాలు
- రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ
- సంవత్సరానికి 8 లక్షల ఇండ్లు నిర్మించి మహిళల పేరిట కేటాయింపు
- పెండింగ్‌లో ఉన్న సేద్యపు నీటి ప్రాజెక్టులు 5 సంవత్సరాలలో పూర్తి
- అప్పుల ఊబిలో చిక్కుకున్న కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ – తక్షణ సహాయం
- రుణాలు చెల్లింపులో రైతుకు వెసులుబాటు

జారీ చేయువారు : సమాచార పౌరసంబంధాల శాఖ